RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 08.04.2024 | సంపుటి : 10 సంచిక : 269 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కంప్యూటరీకరణ, ఐటీ ఉద్యోగాలతో

ఉనికిని కోల్పోయిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లు

ఒకప్పుడు నిరుద్యోగ యువత ఊతమిచ్చిన కేంద్రాలు మూగబోయాయి. వృత్తివిద్యా కోర్సులు చదివినవారికి దిక్సూచి కరువైంది. పోటీ ప్రపంచంలో ఇలాంటి కేంద్రాలు మరిన్ని విస్తరిం చాల్సిందిపోయి, ప్రభుత్వాలు విస్మరిం చడంతో ఉపాధి మార్గాలు పూర్తిగా సన్నగిల్లాయి. దీంతో మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూసే అభ్యర్థులు సినియారిటీ కోల్పోవడం తో పాటు వివిధ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి నైపుణ్యాభివృద్ధి కూడా లేకుండాపోయింది. దీనివల్ల నిరుద్యోగ యువత ఏ మార్గాన్ని అనుసరించాలో తెలియక తమ భవితవ్యంపై అయోమయంలో ఉంటున్నారు.

నిరుద్యోగ దిక్సూచీ కేంద్రాల అడ్రస్సే గల్లంతు

చిరుఉద్యోగాలపై యువత నిరాసక్తత

- అయితే గ్రూప్స్ లేదా ఐటీ ఉద్యోగాలపైనే మక్కువ
- కోర్సుల తర్వాత ఎటువెళ్లాలో తెలియక గందరగోళం

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి): ఏపీ, అసోం, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ సెంటర్ల విషయంలో ప్రభుత్వాలు శ్రద్ధ కనబరుస్తున్నాయి. నిరుద్యోగుల కోసం వెబ్ పోర్టర్లు అందుబాటులోకి తీసుకొచ్చి వారికి దిశానిర్దేశం చేసేందుకు కృషి చేస్తున్నాయి. కానీ తెలంగాణలో ఆ దిశగా ప్రభుత్వ కార్యాచరణ కనిపించడం లేదు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నమోదులో గతంలో సినియారిటీ బట్టి ఉద్యోగాల భర్తీ జరిగేది. సాంకేతిక పరిస్థితులు మారడం, పోటీ పెరగడంతో ఎక్స్ఛేంజ్‌లు క్రమంగా అలంకార ప్రాయంగా మారాయి. ఉద్యోగం కోసం వివిధ రకాల సమాచారాన్ని అన్వేషించే పరిస్థితులు యువతకు దూరమయ్యాయి. ఈ నేపథ్యంలో వృత్తివిద్యాకోర్సులు,పది,ఇంటర్,డిగ్రీ చదివిన విద్యార్థులు ఉపాధి కోసం ఎక్కడ సంప్రదించాలో తెలియని పరిస్థితి. గత కొన్నే ళ్లుగా దీనిపై సరైన అవగాహనా కార్యక్రమా లు కూడా లేకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్న ఉదాహరణాలెన్నో..! నాలుగో తరగతి ఉద్యోగాల అర్హులైనవారికి ప్రభుత్వ కొలువులు రాక, ప్రైవేటు మార్గాలు తెలియక చివరకు కూలీలుగా మారిపో తు న్నట్టు విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'ఎంప్లాయ్‌మెంట్' అడ్రస్సెక్కడ..?

పదో తరగతి, ఇంటర్, డిగ్రీతో పాటు వివిధ టెక్నికల్ కోర్సులు, డిప్లొమా కోర్సులు చేసిన వారు ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ కార్యాలయాల్లో నమోదు చేసుకునేవారు. తద్వారా పూర్తి సమాచారాన్ని బట్టి ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు వెంటనే తెలుసుకునేందుకు వీలుండేది. ఎంప్లాయ్‌మెంట్ కార్డు కూడా ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకు నే వారికి ఉద్యోగ దరఖాస్తుల్లో ప్రాధాన్యత దక్కేది. సీనియారిటీని పెంచుకునేందుకు జాగ్రత్తగా వాటిని వినియోగించేవారు. మారిన పరిస్థితుల్లో వాటి జాడే కనిపించడం లేదు. సాంకేతిక, డిజిటల్ రంగం పెరిగిన తరుణంలో యువత, నిరుద్యోగులు మిగతా 2లో..

కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

బలహీన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండి : సీఎం రేవంత్

- వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమికి అధికారం అందించాలి
- సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గ నేతలతో ముఖ్యమంత్రి సమావేశం
- హాజరైన మంత్రి కొండా సురేఖ, వేంనరేందర్ రెడ్డి, కావ్య,ఎమ్మెల్యేలు

హైదరాబాద్(జనంసాక్షి): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెట్టింది. శనివారం తుక్కుగూడలో జరిగిన జన జాతర సభ విజయవంతం కావడంతో కార్యకర్తలు, కేడర్‌లో నూతనోత్సాహం నెలకొంది. ఈ క్రమంలో తెలంగాణలో మొత్తం 17 సీట్లకుగానూ 14 గెలిచితీరుతామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ మాత్రం రాష్ట్రంలో 14 స్థానాలు గెలిచి మిగతా 2లో..

ఉప్పొంగిన స్పందన

'జనజాతర'కు జనం జై.. కొట్టారు సభకు వచ్చిన స్పందన అద్భుతం

పార్టీ కార్యకర్తలు పోటెత్తే కెరటాలు, పోరాడే సైనికులు: సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): తుక్కుగూడలో శనివారం నిర్వహించిన జనజాతర సభకు వచ్చిన స్పందనపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. "కాంగ్రెస్ ఓ మహా సముద్రం..అందులో మా కార్యకర్తలు నీటి బిందువులు కాదు.. పేదల మిగతా 2లో..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి నివేదిత?

భారాస ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు!

హైదరాబాద్(జనంసాక్షి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ స్థానం ఉప ఎన్నికకు భారాస అభ్యర్థిగా నివేదిత పేరు దాదాపు ఖరారైంది. కంటోన్మెంట్ భారాస నేతలతో అధినేత కేసీఆర్ ఇవాళ సమావేశమయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నివేదిత, క్రిశాంక్, గజ్జెల నగేష్ సహా ఇతర నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఉప ఎన్నికకు మిగతా 2లో..



ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్‌కు మరో షాక్

- కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల గడువు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుగులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు మిగతా 9లో..

ఇదేం నీతి!

మా ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటారు?

కాంగ్రెస్ పార్టీది ద్వంద్వనీతి • పార్టీ ఫిరాయింపులపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదు

'న్యాయ్' పేరిట నయా నాటకానికి తెర తీశారు: భారాస నేత కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీది ద్వంద్వనీతి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆక్షేపించారు. భారాస ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు మరో పార్టీలోకి వెళితే వెంటనే అనర్హులు అయ్యేలా చట్టసవరణ చేస్తామని లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్.. ఇవాళ సిగ్గు లేకుండా భారాస ఎమ్మెల్యేను చేర్చుకుందని విమర్శించారు. 'పార్టీ ఫిర్యాయింపులపై నిన్న రాహుల్ గాంధీ ఎన్నో మాట్లాడారు. గెలిచే వరకు ఒక మాట, గెలిచాక ఇంకో మాట అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది' అని ఆక్షేపించారు. ఆ పార్టీ రీతి..నీతి ఇదేనా?అని ప్రశ్నించారు. భాజపాకు, కాంగ్రెస్‌కు తేడా ఏమిటని నిలదీశారు.

'న్యాయ్' పేరిట నయా నాటకానికి తెర తీశారా?: కాంగ్రెస్ శనివారం చేపట్టింది జనజాతర సభ కాదు.. హామీల పాతర, అబద్ధాల జాతర సభ అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల పేరిట గారడీ చేశారని చెప్పారు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల ముందు న్యాయ్ పేరిట నయా నాటకానికి తెరతీశారా..? అని ప్రశ్నించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేసి ఇప్పుడొచ్చి న్యాయ్ అంటే నమ్మేదెవరని అన్నారు."నమ్మి ఓటేసిన 4 కోట్ల తెలంగాణ మిగతా 2లో..

భాజపాలో చేరకపోతే

జైలుకేనట!

పార్టీలో చేరకపోతే చర్యలు తప్పవని దర్యాప్తు సంస్థలు బెదిరిస్తున్నాయ్

ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి మమత బెనర్జీ

పురులియా(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర దర్యాప్తు సంస్థల తీరుపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. తమ పార్టీ నేతల్ని ఆ సంస్థలు భాజపాలో చేరాలని అడుగుతున్నాయని.. లేదంటే చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాయంటూ ఆరోపించారు. ఆదివారం పురులియా జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో దీదీ మాట్లాడారు. సీబీఐ, ఈడీ, మిగతా 2లో..

తెలంగాణలో భాజపాకు

మొదటి లేదా రెండో స్థానం

ప్రశాంత్ కిశోర్

వార్త 2లో

పాతబస్తీలో కలకలం

కానిస్టేబుల్ మృతి

మిస్‌ఫైరా.. ఆత్మహత్యా?

వార్త 2లో

కాంగ్రెస్ వెంటే హిమాచల్ ప్రజలు

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ

సిమ్లా(జనంసాక్షి): హిమాచల్ ప్రజలు లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తి మద్దతిస్తారని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ(ఖతీతిఎజీనిఎజీ ఉజీనిటప్పతి) విశ్వాసం వ్యక్తం చేశారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. ఒకవైపు అధికారం కోసం భాజపా డబ్బు, ఏజెన్సీలను ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తోందని, మరోవైపు సత్యం, ధైర్యం, ఓర్పుతో కాంగ్రెస్ ముందుకెళ్తోందని అన్నారు. ప్రజల అభివృద్ధే మిగతా 2లో..

విద్యుత్ అక్రమాలపై విచారణ ప్రారంభించాం

100 రోజుల్లో నివేదిక అందిస్తాం : జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): థర్మల్ ప్లాంట్ నిర్మాణ పనుల్లో అక్రమాలు, ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు చేసుకున్న పీపీఏలపై విచారణ ప్రారంభించామని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విచారణ చేపడతామని, వంద రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు. గతంలో నిర్మించిన థర్మల్ ప్లాంట్‌లు, ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న పీపీఏలపై విచారణ మిగతా 2లో..

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

'ఇండియా'కు విజయం అందిస్తే..

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్

పుదుచ్చేరి(జనంసాక్షి): విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా ఇస్తామని డీఎంకే అధ్యక్షుడయిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అన్నారు. కూటమి తరపున లోక్‌సభ బరిలో ఉన్న కాంగ్రెస్ సిటింగ్ ఎంపీ వై.వైతిలింగంకు మద్దతుగా నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా ఇచ్చేందుకు కాంగ్రెస్, డీఎంకే మిగతా 2లో..

నిప్పులకొలిమిలా తెలంగాణ

తారెత్తిస్తున్న ఎండలు..

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు • అత్యధికంగా సూర్యాపేటలో 44.5 డిగ్రీలు

పగటిపూట బయటకు రావాలంటేనే జంకుతున్న ప్రజలు • జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న ఆరోగ్యనిపుణులు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తారెత్తిస్తున్నాయి. అడుగు బయటపెట్టాలం టే జనం జంకుతున్నారు. తీవ్రంగా వీస్తున్న వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇవాళ 28 జిల్లాల్లో 42 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా సూర్యాపేట జిల్లా శాంతినగర్ లో 44.5 డిగ్రీలు నమోదు కాగా, మిగతా ప్రాంతాలతో పోలిస్తే, తక్కువగా ఆదిలాబాద్ జిల్లా సాత్నాలలో 40.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. నాలుగు జిల్లాలలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సూర్యాపేట 44. 5, నల్గొండ 44.5, ఖమ్మం 44.4, గద్వాల 44.1 సెల్సియస్ డిగ్రీల గరిష్ఠ రికార్డులకు చేరుకున్నాయి. నాలుగు జిల్లాలలో 44 డిగ్రీల

ఉష్ణోగ్రత నమోదు ఏప్రిల్ ప్రథమార్థంలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే, ఈ మాసం చివరితో పాటు మే నెలలో పరిస్థితి ఏవిధంగా ఉంటుందోనని ప్రజలు జంకుతున్నారు. మే నెలలో ఉష్ణోగ్రతలు 48 నుంచి 49 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండలకు తోడు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. గత రెండు రోజులుగా రాష్ట్రంలో తీవ్రమైన వడగాల్పులు వీచాయి. వృద్ధులు, చిన్న పిల్లలపై ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సి వస్తే, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2015, 16 సంవత్సరాల్లో కూడా ఎండలు దంచికొట్టాయి. ఆ రెండు సంవత్సరాల్లో ఎండల తీవ్రతకు అనేక మంది మృత్యువాతపడ్డారు. అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా మిగతా 2లో..

ఇదేం నీతి!

ప్రజలను నాలుగు నెలలుగా కాంగ్రెస్ నయవంచన చేస్తోంది. అసత్యాలతో అధికారంలోకి వచ్చి అన్నదాతల ఆత్మహత్యలకు కారణమైంది. గ్యారంటీలకు పాతరేసి అసత్యాలతో జాతర చేస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. అధికారంలోకి వచ్చాక నరకం చూపిస్తున్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో సాగునీరు లేక అన్నదాతలు పంట నష్టపోతున్నారు. రుణమాఫీ లేక అప్పుల పాలవుతున్నారు. తాగునీటికి ప్రజలు తండ్లాడుతున్నారు. మీ మోసాలపై మహిళలు మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ.. మీకు మా అన్నదాతల ఆర్తనాదాలు వినిపించడం లేదా? లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా స్పందించరా? 200 మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా ఆదుకోరా? చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయినా కనికరించరా? డిసెంబర్ 9న చేస్తానన్న రుణమాఫీపై సర్కారును నిలదీయరా? 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఇంకా వెనుకబడి ఉన్నారంటే కారణం కాంగ్రెస్. కులగణన పేరిట మీ కొత్త పల్లవికి ఓట్లు రాలవు. చేతి గుర్తుకు ఓటేస్తే చేతులెత్తేయడం ఖాయమని తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది. సకల రంగాలను సంక్షోభంలోకి నెట్టిన భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుంటే నిండా మునగడం ఖాయమని తేలిపోయింది. వంద రోజుల్లోనే హామీలను బొందపెట్టిన కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం ఖాయం" అని కేటీఆర్ అన్నారు.

నీతా అంబానీ ఔదార్యం

18 వేల మంది చిన్నారులతో ముంబయి మ్యాచ్ తిలకించిన జట్టు యజమానురాలు

ముంబయి(జనంసాక్షి): ఐపీఎల్ 17వ సీజన్‌లో భాగంగా ఆదివారం దిల్లీపై ముంబయి జట్టు ఘన విజయం సాధించింది. ముంబయి నగరంలోని పలు ఎన్జీవోలకు చెందిన 18 వేల మంది చిన్నారుల సమక్షంలో గెలుపొందడం ఆ జట్టుకు మరింత ఆనందాన్ని మిగిల్చింది. జట్టు యజమానురాలు నీతా అంబానీ ఈ సందర్భంగా పిల్లలతో కలిసి వాంఖడే స్టేడియంలో సందడి చేశారు. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముంబయి జట్టు నిర్వహించిన 'ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫర్ ఆల్ డే లో భాగంగా ఆటను వీక్షించిన ఆ చిన్నారులతో ముచ్చటించారు."ఈ పిల్లలంతా స్టేడియంలో ఆనందాన్ని నింపారు. మా జట్టు సభ్యులూ వారి ఉత్సాహభరిత ప్రోత్సాహాన్ని ఆస్వాదించారు. క్రీడలు అనేవి ఎవరి విషయంలోనూ వివక్ష చూపవని, ప్రతిభ అనేది ఎక్కడినుంచైనా వెలుగులోకి రావచ్చని విశ్వసిస్తాను. బహుశా ఈ చిన్నారుల్లో ఒకరు భవిష్యత్తులో క్రీడల్లో అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చు. చిన్నారులకు విద్యావకాశాలు, క్రీడానుభవాలను అందుబాటులోకి తీసుకొచ్చేం దుకుగానూ 14 ఏళ్ల క్రితం 'ఈఎస్ఏ' ప్రోగ్రామ్‌ను ప్రారంభించాం. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 22 మిలియన్ల మంది పిల్లలను ఇందులో భాగం చేశాం. క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి అనేక విషయాలను క్రీడలు బోధిస్తాయి. గెలుపోటములను ఎలా తీసుకోవాలో నేర్పుతాయి. ఈ పిల్లలంతా ఇక్కడి నుంచి అనేక మరపురాని జ్ఞాపకాలను, తమ స్వప్నాలను సాకారం చేసుకోవాలన్న ఆకాంక్షలను మూటగట్టుకుని వెళ్తారని ఆశిస్తున్నా" అని నీతా అంబానీ తెలిపారు. మొదటిసారి స్టేడియంను సందర్శించినప్పటి జ్ఞాపకాలను లెజెండరీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. జీవితాన్ని మార్చే అనుభవాలను చిన్నారులకు అందిస్తోన్న నీతా అంబానీ ప్రయత్నాన్ని ప్రశంసించారు. 'నా దృష్టిలో.. పిల్లలే భవిష్యత్తు. వారికోసం సరైన నిర్ణయాలు తీసుకోవడం అవసరం. నీతా అంబానీ మార్గదర్శకత్వంలో రిలయన్స్ ఫౌండేషన్.. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది పిల్లలకు మంచి అవకాశాలను కల్పించింది. విద్యతోపాటు క్రీడారంగంలోనూ ఈ సేవలు కొనసాగాలి" అని ఆకాంక్షించారు.

ప్రతీకారం తప్పదు

ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలే లక్ష్యంగా దాడులు చేస్తాం:ఇరాన్ హెచ్చరిక!

టెహ్రాన్(జనంసాక్షి): సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడిలో రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన కీలక సభ్యులు మృతి చెందారు. దీంతో ఇజ్రాయెల్ పై భగ్గుమన్న టెహ్రాన్.. ప్రతీకారం తప్పదని ఇప్పటికే ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఒక్క రాయబార కార్యాలయం కూడా ప్రస్తుతం సురక్షిత పరిస్థితుల్లో లేదని ఇరాన్ సైనిక సలహాదారు జనరల్ రహీం సఫావీ తాజాగా పేర్కొన్నారు. దౌత్య కార్యాలయంపై దాడికి ప్రతిగా అదే విధమైన దాడులకు పాల్పడతామని పరోక్షంగా హెచ్చరించినట్లు సమాచారం. మరోవైపు.. ఎలాంటి ప్రతిస్పందనకైనా సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. "ఎవరైనా మాకు హాని చేసినా.. లేదా, దాని కోసం కుట్ర పన్నినా.. మేం వారి పనిపడతాం" అని స్పష్టం చేశారు. అంతకుముందు.. ఇజ్రాయెల్‌పై తాము దాడి చేయడం ఖాయమని, మధ్యలో అమెరికా తలదూర్చకూడదని టెహ్రాన్ కోరిన విషయం తెలిసిందే. ఇదే జరిగితే.. ఇజ్రాయెల్- హమాస్‌ల వరకు పరిమితమైన ప్రస్తుత యుద్ధం.. మొత్తం పశ్చిమాసియాకు విస్తరించే అవకాశం ఉందని అగ్రరాజ్యం ఆందోళన చెందుతోంది.

విజయం అంచున ఉన్నాం

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు

జెరుసలేం(జనంసాక్షి): గాజాలో కొనసాగుతున్న పోరులో తాము విజయం సాధించడానికి అడుగు దూరంలో ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. బందీలందర్నీ విడిచిపెట్టే వరకూ సంధి ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. యుద్ధం మొదలై ఆరు నెలలు పూర్తైన సందర్భంగా ఏర్పాటు చేసిన కేబినెట్ సమావేశంలో ప్రధాని నెతన్యాహు ఈ విధంగా స్పందించినట్లు సమాచారం. 'విజయానికి అడుగు దూరంలోనే ఉన్నాం. ఇప్పటివరకు మనం చెల్లించిన మూల్యం ఎంతో బాధాకరమైంది, విచారకరం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఒప్పందానికి సంబంధించిన చర్చలు అంతర్జాతీయ మధ్యవర్తుల సహకారంతో కైరోలో తిరిగి మొదలవుతాయని భావిస్తోన్న తరుణంలో బెంజమిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ఒప్పందానికి సిద్ధమే, లొంగిపోవడానికి కాదు. అంతర్జాతీయంగా వస్తోన్న ఈ ఒత్తిడి ఇజ్రాయెల్‌పై చేసే బదులు.. దీనిని హమాస్ వైపు మళ్లించాలి. తద్వారా బందీలు త్వరగా విడుదలయ్యే అవకాశం ఉంటుంది' అని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. తమపై ఎవరు దాడి చేసినా, చేయాలని ప్రయత్నించినా.. వారిపై ప్రతిదాడులు తప్పవన్నారు. ప్రస్తుతం ఇదే కొనసాగుతోందని.. అన్ని వేళలా ఇదే సూత్రాన్ని ఆచరణలో పెడతామని అన్నారు. ఇదిలాఉంటే, హమాస్ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్.. ఆరు నెలలుగా వాటిని కొనసాగిస్తోంది. గాజాలో అనేక ఉగ్రవాద స్థావరాలను కూల్చివేసింది. ఈ క్రమంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులతోపాటు సాధారణ పాలస్తీనీయన్లు కూడా ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్ వరకు పరిమితమైన ఈ యుద్ధం.. ఇరాన్ జోక్యంతో మొత్తం పశ్చిమాసియాకు విస్తరించే ప్రమాదం ఉందని అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

గందరగోళం కాకుండా చూడాల్సిన కేంద్రాలు నిరుపయోగంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వెబ్‌పోర్టల్‌ను ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించిన సమాచారాలను తెలుసుకునే విధంగా తీర్చిదిద్దడం నిరుద్యోగులకు ఉపయుక్తంగా మారింది.

గ్రూప్స్ లేదా ఐటీవైపే..

ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానం లేక అభ్యర్థులు కూడా చిరు ఉద్యోగాలపై నిరాసక్తత కనబరుస్తున్నారు. గతంలో డిగ్రీ, పీజీలు చదువుకున్నవారు సైతం ఎంప్లాయ్‌మెంట్ కార్డులను కచ్చితంగా పొందేవారు. ఇప్పుడు మాత్రం అవి ఉన్నా యా లేవా అనే సంగతి కూడా వారు గుర్తెరగడం లేదు. డిజిటల్ రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో అత్యధికులు ఐటీవైపే మొగ్గుచూపుతున్నారు. డిగ్రీ, పీజీ పట్టాలు పొందినవారు ప్రధానంగా ఐటీవైపు ఆసక్తి చూపుతున్నారు. కరోనా లాక్‌డౌన్ నుంచి ఇంటినుంచే వర్క్‌ఫ్రం హోం వంటి సదుపాయాలు కూడా రావడంతో టెక్నికల్ కోర్సులు చేసిన యువత ఐటీవైపే మొగ్గుచూపుతున్నట్టు పలు సర్వేల్లో కూడా వెల్లడైంది. తెలంగాణలో గ్రూప్స్ 1, 2, 3, 4వైపు అభ్యర్థులు దృష్టిసారిస్తున్నారు. గత నోటిఫికేషన్‌లు వెలువడ్డప్పుడు

కంప్యూటరీకరణ,ఐటీ ఉద్యోగాలతో ఉనికిని కోల్పోయిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లు

ఒక్కో పోస్టుకు వందకుపైగా అభ్యర్థులు పోటీపడి పరీక్షలు రాయడం గమనార్హం.

'ఎంప్లాయ్‌మెంట్'ను అనుసంధానించాలి

రాష్ట్ర యువతకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లను తీర్చిదిద్దాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వం, ప్రైవేటుతో పాటు జాతీయ సర్వీసు సంస్థలకు 'ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్'లను అనుసంధానించేలా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి, 7 జోన్లలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లను, ప్రతి జిల్లాలో డెవలప్‌మెంట్ సెంటర్లను నెలకొల్పుతామని కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించింది. ఈ హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు రాష్ట్ర యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని విద్యావంతులు ఆశిస్తున్నారు.

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

కట్టుబడి ఉన్నాయని తెలిపారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి కేంద్ర ప్రభుత్వ చేతిలో కీలుబొమ్మ అని స్టాలిన్ విమర్శించారు. తమిళనాడు వంటి పెద్ద రాష్ట్రాలే కాకుండా పుదుచ్చేరి లాంటి చిన్న కేంద్రపాలిత ప్రాంతాల హక్కులను సైతం రక్షించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భాజపా పదేళ్ల పాలనలో పుదుచ్చేరికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు సహా బలహీన వర్గాల అభ్యున్నతికి ఏం చేశారో ప్రధానమంత్రి మోదీ ఎక్కడా చెప్పడం లేదన్నారు. కేవలం మతం, కులం ఆధారంగానే ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శ్రీలంక నేవీ అరెస్టులతో కారైకాల్ మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్టాలిన్ అన్నారు. దీని పరిష్కారం కోసం మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. పుదుచ్చేరిని అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలను కేంద్ర విస్మరించిందన్నారు. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు రోజురోజుకీ ఆందోళనకరంగా మారుతున్నాయన్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన తొమ్మిదేళ్ల బాలిక హత్యాచారమే అందుకు నిదర్శనమన్నారు. పుదుచ్చేరిలోని ఏకైక లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.

కాంగ్రెస్ వెంటే హిమాచల్ ప్రజలు

లక్ష్యంగా పని చేయాలనే సంకల్పంతో పార్టీ పని చేస్తోందని తెలిపారు."నేను హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ కలిశాను. వారి ఐక్యత, కృషి, ప్రజల పట్ల అంకితభావం చూసి గర్విస్తున్నాను." అని ప్రియాంక ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. హిమాచల్‌లో ప్రజల ఆశయాలను కాపాడటంలో ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషించారని మునుపు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, సీనియర్ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని వివరించారు. హిమాచల్ ప్రదేశ్‌లో జూన్ 1న లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసిన నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహిస్తున్నారు.

జమ్మూలో.. ఇన్నేళ్లు రాజ్యాంగం ఎక్కడ?

ఎందుకు అమలు చేయలేకపోయారు: మోదీ

నవాడ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని, బుజ్జగింపు రాజకీయాల కోసమే దాన్ని రూపొందించినట్లుగా కనిపించిందన్నారు. బిహార్‌లోని నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ.. ఆర్టికల్ 370 రద్దుపై కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. "కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు చిన్న పదవిలో లేరు. ఆర్టికల్ 370కి రాజస్థాన్‌కు ఏం సంబంధమని ఆయన అన్నారు. ఇదీ 'తుక్‌డే-తుక్‌డే' గ్యాంగ్ మనస్తత్వం. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన బిహార్, రాజస్థాన్‌లకు చెందిన భద్రతా సిబ్బందిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షాలు రాజ్యాంగం గురించి మాట్లాడేందుకు ఈమధ్య చాలా ఉత్సాహం చూపుతున్నాయి. మరి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని జమ్మూ కశ్మీర్‌లో ఎందుకు అమలు చేయలేదు? అది మోదీ హయాంలోనే సాధ్యమైంది" అని ప్రధాని పేర్కొన్నారు. అంతేకాకుండా త్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. న్యాయపత్ర పేరుతో కాంగ్రెస్ ఇటీవల విడుదల చేసిన ఎన్నికల హామీలు ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగా ఉందని ప్రధాని మోదీ విమర్శించారు. అందులో బుజ్జగింపు రాజకీయాలే కనిపించాయన్నారు. ఇక అత్యంత ప్రజాదరణ కార్యక్రమాలపై కాంగ్రెస్‌కు ఎందుకంత కోపమో తెలియదన్న మోదీ.. ప్రజల విరాళాలతో నిర్మించిన అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికీ హాజరుకా లేదన్నారు. రామనవమి సమీపిస్తోందని.. వారి పాపాలను మరచిపోవద్దంటూ బిహార్ ఓటర్లకు ప్రధాని మోదీ గుర్తుచేశారు.

ఉప్పొంగిన స్పందన

బంధువులు. మా కార్యకర్తలు పోటెత్తే కెరటాలు, పోరాడే సైనికులు. వాళ్లు త్యాగశీలురు, తెగించి కొట్లాడే వీరులు. జెండా మోసే బోయీలు మాత్రమే కాదు.. అజెండాలు నిర్ణయించే నాయకులు. నిన్నటి తుక్కుగూడ గడ్డపై పోటెత్తిన కాంగ్రెస్ మహా సముద్రపు కెరటాలు చెప్పిన నిజమిది.. చేసిన శబ్దమిది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి నివేదిత?

సంబంధించిన అంశాలపై నేతలతో చర్చించిన కేసీఆర్.. వారికి దిశానిర్దేశం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. లోక్‌సభ ఎన్నికలతో పాటే కంటోన్మెంట్ ఉప ఎన్నిక కూడా జరగనుంది. లాస్య నందిత సోదరి, దివంగత సాయన్న కుమార్తె నివేదితను పార్టీ అభ్యర్థిగా బరిలో నిలపాలని భారాస అధినేత కేసీఆర్ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ఈ మేరకు నేతల సమావేశంలో నివేదిత పేరు చెప్పినట్టు సమాచారం. ఉగాది తర్వాత అధికారికంగా ప్రకటించే అవకాశముంది.

పాతబస్తీలో కలకలం

కానిస్టేబుల్ మృతి.. మిస్‌ఫైరా.. ఆత్మహత్యా..?

హైదరాబాద్(జనంసాక్షి): పాతబస్తీ హుస్సేనీఆలం పరిధి కబూతర్‌ఖానా వద్ద ఓ కానిస్టేబుల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో అతడు మృతి చెందినట్లు పోలీసులు చెబుతున్నారు. రెండు రౌండ్లు ఫైర్ జరిగినట్లు వెల్లడించారు. మృతుడిని 1995 బ్యాచ్‌కు చెందిన బాలేశ్వర్‌గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గన్ మిస్‌ఫైర్ అయ్యిందా లేదా ఆత్మహత్యా..? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

విద్యుత్ అక్రమాలపై విచారణ ప్రారంభించాం

జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ కమిషన్‌కు జస్టిస్ నరసింహారెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆదివారం బీఆర్‌కే భవన్‌లో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, ఇతర అధికారులతో ఆయన రెండుగంటల పాటు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఒప్పందం చేసుకున్న సమయంలో నిర్ణయాలు తీసుకున్న కొంతమంది అధికారుల అభిప్రాయాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు. ఆ సమయంలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు అందరికీ లేఖలు రాస్తామన్నారు. ఈ విషయంలో ప్రజా అభిప్రాయ సేకరణ ఉంటుందని, సమాచారం అవసరం అనుకున్న వారికి నోటీసులు కూడా అందజేస్తామని స్పష్టం చేశారు.

హీత్రూ ఎయిర్‌పోర్టులో ప్రమాదం

రెండు విమానాలు ఢీ

లండన్(జనంసాక్షి): ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఒకటైన లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో రెండు విమానాలు ఢీకొన్నాయి. వర్జిన్ అట్లాంటిక్‌కు చెందిన బోయింగ్ 787-9 రకం విమానం ప్రయాణం ముగించుకొన్నాక.. దానిని మరో ప్రదేశానికి లాక్కెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకొంది. అది టెర్మినల్ వద్ద బ్రిటీష్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఎయిక్రాఫ్ట్‌ను తాకింది. ఈ ఘటనలో రెండూ స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఇరు సంస్థలు ఈ విషయాన్ని ఓ ప్రకటనలో ధ్రువీకరించాయి. "మా ఎయిర్‌క్రాఫ్ట్ ఎంత మేరకు దెబ్బతిన్నదో ఇంజినీర్లు అంచనావేస్తున్నారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం" అని బ్రిటీష్ ఎయిర్‌వేస్ పేర్కొంది. యూకేలో కేథలిన్ తుపాను దెబ్బకు ఈ ఎయిర్ పోర్టులో విమానాలు ల్యాండ్ కావడానికి అవస్థలు పడుతున్నాయి. బ్రిటీష్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఓ విమానం ల్యాండింగ్ వరకు వచ్చి.. బ్యాలెన్స్ సాధ్యం కాకపోవడంతో తిరిగి గాల్లోకి ఎగరాల్సి వచ్చింది. దాదాపు 70 మైళ్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. యూకేలో 140 విమాన సర్వీసులు రద్దు చేశారు. వేల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మరోవైపు స్కాట్లాండ్‌లోని రైలు నెట్‌వర్క్‌పై కూడా దీని ప్రభావం పడింది. యార్క్ సిటీలో వరదలు వచ్చాయి. థేమ్స్ నదిపై ప్రయాణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి.

నిప్పులకొలిమిలా తెలంగాణ

జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం సైతం ప్రజలను హెచ్చరిస్తోంది. ఎండల నుంచి బయటపడటానికి దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని ఆరోగ్య శాఖ పేర్కొంది. బయటకు వెళ్లేప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలని, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ను వినియోగించాలని సూచించింది. నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలు తీసుకోవాలని తెలిపింది. కళ్ళు తిరగడం, వికారంగా, తలనొప్పిగా ఉండడం, విపరీతమైన దాహం వేయడం, మూత్ర విసర్జన తగ్గడం, మూత్రం రంగు మారడం, గుండె దడ వంటి లక్షణాలు వడదెబ్బ యొక్క సాధారణమైన లక్షణాలుగా ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే అత్యవసర పరిస్థితిలో 108కి కానీ 102కు కానీ కాల్ చేసి సదరు వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని పేర్కొంది. ఎండలు మండుతాయని ఈ నేపథ్యంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ఎండ తాకిడి నుంటి తమకుతాము రక్షించుకుంటే మేలని నిపుణులు చెబుతున్నారు.

కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించుకుని వరుసపెట్టి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థులు, ఇంఛార్జిలు, నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముందుగా వరంగల్ నియోజకవర్గ ముఖ్య నేతలతో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వీరికి సీఎం రేవంత్ రెడ్డి గెలుపు వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టే విధంగా చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజురోజుకూ మారుతోన్న రాజకీయ పరిణామాలు - చేరికల తలుపులు తెరిచిన కాంగ్రెస్సికింద్రాబాద్ నేతలతో సీఎం సమావేశం : ఆ తర్వాత సికింద్రాబాద్ నియోజక వర్గ ముఖ్య నేతలతో కూడా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో నేతలు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

తెలంగాణలో భాజపాకు మొదటి లేదా రెండో స్థానం

ప్రశాంత్ కిశోర్

దిల్లీ(జనంసాక్షి): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీల గెలుపోటములపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికార భాజపాకు 300కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేశారు. తూర్పు, దక్షిణ భారతంలోనూ ఆ పార్టీ సీట్లు, ఓట్లశాతం పరంగా గణనీయమైన పురోగతి కనబరుస్తుందని తెలిపారు. వార్తాసంస్థ పీటీఐ ఎడిటర్లకు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రస్తుతం దేశంలో భాజపాకు తిరుగులేని ఆధిపత్యం ఉందని కిశోర్ తెలిపారు. అయినప్పటికీ.. ఆ పార్టీ, ప్రధానమంత్రి మోదీని అధిగమించడం అసాధ్యమేమీ కాదని చెప్పారు. భాజపాను అడ్డుకునేందుకు ప్రతిపక్షానికి అవకాశాలు ఉండేవని.. కానీ, బద్ధకం, తప్పుడు వ్యూహాలతో వాటిని కాలదన్నుకుందని విశ్లేషించారు. ఈసారి ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, మొదటి లేదా రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందన్నారు. ఆ పార్టీకి ఇది చాలా పెద్ద విషయమని చెప్పారు. ఒడిశాలో తప్పకుండా భాజపాదే హవా ఉంటుందని, అక్కడ తొలిస్థానంలో నిలుస్తుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లోనూ మొదటిస్థానంలో ఉంటుందన దంలో ఎలాంటి ఆశ్చర్యం లేదన్నారు. తమిళనాడులో రెండంకెల ఓట్ల శాతం సాధిస్తుందని ధీమాగా చెప్పారు. తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, కేరళలో కలిపి 204 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వీటిలో భాజపా 2014లో 29, 2019లో 47 స్థానాలు గెలుచుకుంది. దేశవ్యాప్తంగా ఆ పార్టీ ఆశిస్తున్నట్లుగా ఈసారి 370 సీట్లు గెలిచే అవకాశాలు మాత్రం లేవన్నారు. ఉత్తర, పశ్చిమ భారత్‌లో భాజపా తనపట్టును నిలబెట్టుకుంటుందని ప్రశాంత్ కిశోర్ తెలిపారు.

ఇప్పుడు రైతులు గుర్తొచ్చారా?

- కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజల్లో సంతృప్తి
- బండీ.. దేవాలయాల అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చావ్?
- మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనం సాక్షి) : సడెన్‌గా బీఆర్ఎస్ నాయకులకు రైతులు గుర్తొచ్చారని, నష్టపరిహారం ఇస్తామని ఎగ్గొట్టిన కేసీఆర్ పంటల పరిశీలనకు బయలుదేరడం విడ్డూరంగా ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డితో కలిసి ఆదివారం డిసిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో దాదాపు 20వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10వేలు సహాయం చేస్తామని దీనికోసం తక్షణమే రూ.228కోట్లు విడుదల చేస్తామని, కౌలు రైతులకు సైతం పరిహారం ఇస్తామని, 10రోజుల్లోనే సహాయం అందజేస్తామని కేసీఆర్ ప్రకటించిన కేసీఆర్ రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. అధికారం పోయేటప్పటికి బీఆర్ఎస్ నేతలకు హఠాత్తుగా రైతులు గుర్తుకు వచ్చారని పంట పొలాలు కూడా గుర్తుకు వస్తున్నాయని 2017లో రైతులకు బేడీలు వేసి, ఇప్పుడు రైతు దీక్షల పేరుతో మొసలి కన్నీరు కారిస్తే రైతులు నమ్ముతారా? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో గడిచిన 3 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయల ఎల్.ఓ.సి పొందిన రోగుల వివరాలను, ఓవర్సీస్ స్కాలర్ షిప్ పొందిన విద్యార్థుల వివరాలు ఇస్తామని, ఈ విషయంలో తమ ప్రభుత్వంపై కేసిఆర్ చేసిన ఆరోపణలపట్ల పత్రికా ముఖంగా క్షమాపనలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం చేశామని బిజెపి నేతలు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి నేత బండి సంజయ్ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. కరీంనగర్ ప్రజలకు ఏం చేసినరో బండి సంజయ్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజేపి పాలనలో దేశంలో జరిగిన కుంభకోణాలను కప్పిపుచ్చి అవినీతి పరులను కాపాడుతున్న బిజేపి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఏనాడైనా తెలంగాణ విభజన అంశంపై మోడీతో చర్చించినావా అని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిజెపి, బిఆర్ఎస్ నేతలు రోడ్డున పడ్డారు. గతంలో కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ఓటు వేసిన ప్రజలు ఈ ఎన్నికల్లో ఆ పొరపాటు చేయకూడదని నిర్ణయించుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మానకొండూరు నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్ కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్రసత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, నాయకులు పంజాల స్వామి గౌడ్ ,మొరంపల్లి రమణారెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పురుమల్ల మనోహర్, సొల్లు బాబు, కంది తిరుపతిరెడ్డి, సుధాకర్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఐదు లక్షల మెజార్టీతో గెలిపించాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తుంగతుర్తి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : అసెంబ్లీ ఎన్నికల్లో మందుల సామ్యేల్‌ను గెలిపించిన విధంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఐదుల లక్షల భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం అర్వపల్లి మండలం పరిధిలోని అడవివేములలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మందుల సామ్యేల్, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మన అయిదు గ్యారెంటీల గురించి వివరించాలని కోరారు. ఈ 30 రోజులు కష్టపడాలని, హస్తం గుర్తుపై ఓటేయాలని ప్రచారం చేయాలని సూచించారు. 30 రోజులు మీరు కష్టపడాలని, 48 నెలలుగా అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ లాగా దోచుకు తినే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అంటే ఆదుకునే పార్టీ పేద ప్రజలను ఆదుకోవాలని సోనియా గాంధీ గారు ఆనాడు ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పేద ప్రజలకు కడుపునింపారని గుర్తు చేశారు. ఈ 30 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను నాయకులను ప్రజలను కోరారు.

భారీగా నగదు పట్టివేత

- 4 లక్షల 84 వేల 500 నగదు

దేవరకొండ, ఏప్రిల్ 7 (జనం సాక్షి) : దేవరకొండ పట్టణంలో పోలీస్ శాఖ ఆదివారం వాహనాలు తనిఖీ చేయుచుండగా కొంత మంది వ్యక్తులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకొని వెళ్లుతుండగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న వారిలోఇప్పలపల్లి గ్రామం నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన రాగి హనుమంతు వద్ద 120,500/-,పానగల్ గ్రామం వనపర్తి జిల్లాకు చెందిన ఎర్గవారం కురుమయ్య వద్ద 1,12,000/-, నల్గొండ కు చెందిన బెజ్జికంటి శంకరయ్య వద్ద 1,02000/-, పోలేపల్లి గ్రామం చందంపేట మండలానికి చెందిన మూడవత్ బాలు వద్ద 50,000/- ,మురుదండ గ్రామం చందంపేట మండలానికి చెందిన దామెర శ్రీనయ్య వద్ద 50,000/- ఇనోల్ గ్రామం అచంపేట మండలానికి చెందిన కోట్ల స్వామి వద్ద 50,000/-పట్టుకున్నారు. లోకసభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సందర్భంలో ఎన్నికల కొడ్ కు విరుద్ధంగా అనుమతులకు మించి డబ్బు తరలిస్తుండగా పోలీసులు పంచనామా నిర్వహించి డబ్బులు స్వాధీనం చేసుకొని సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగిందని దేవరకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరసింహులు తెలిపారు.

మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- కలిసికట్టుగా తుక్కుగూడ సభను సక్సెస్ చేశారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎంను కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : తుక్కుగూడలో జరిగిన జనజాతర సభ సక్సెస్ లో కలిసికట్టుగా ముందుకు కదిలి మెదక్ పార్లమెంటు తరపున జన సమీకరణ చేసి విజయవంతం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇదే స్ఫూర్తితో మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఆదివారం మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖను సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ విజయవంతానికి కలిసి పనిచేసిన నీలం మధు ను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. సభను విజయవంతం చేసిన స్ఫూర్తితో ప్రజలలోకి వెళ్లాలని సూచించారు. అందరి నాయకులతో ఐక్యంగా కలిసి ముందుకు వెళ్లి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పక్కా ప్రణాళికలతో ఎన్నికలకు వెళ్లాలని నీలం మధు ముదిరాజ్‌కు సూచించారు.

కరీంనగర్ సీటు ఎవరికి?

- ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థి
- ప్రచారంలోకి దూసుకెళ్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి) : కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంకా ఖరారు కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ నుండి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, తీన్మార్ మల్లన్నలు అధిష్టానం వద్ద తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కరీంనగర్ పార్లమెంటు స్థానం కీలకం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తూ అభ్యర్థి ప్రకటనలో జాప్యం చేస్తుంది.ఇప్పటికే బీజేపీ పార్టీ నుండి బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ నుండి బోయిన్పల్లి వినోద్ కుమార్ లోక్ సభ పరిధిలో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురు గెలుపొందారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో సరైన అభ్యర్థి లేకపోవడం వల్ల కొంతమేర జాప్యం జరుగుతుందని,మంత్రి పొన్నం ప్రభాకర్ వెలమ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని, సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. గతంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ఒకసారి ఎంపీగా గెలవగా, ప్రస్తుతం ఉన్న ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి పోటీ చేస్తున్న క్రమంలో కరీంనగర్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ఇంకా తేలాల్సి ఉంది.

ప్రజారోగ్యమే మానవ అభివృద్ధి సూచిక

- కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- రెనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ ప్రొ. డా.బంగారి స్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనం సాక్షి) : దేశ ప్రజారోగ్యమే సుస్థిరాభివృద్ధికి గీటురాయి అని ఆరోగ్యం మానవ హక్కు అని నగర మేయర్ వై సునిల్ రావు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు రెనే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, ఫ్లాష్ మాబ్‌లను ప్రారంభంతో మాట్లాడుతూ... ఉచిత వైద్యం, విద్య ప్రభుత్వాల కనీస భాద్యత అని తెలుపుతూ ఆరోగ్యంగా ఉన్నపుడు దాని ప్రాధాన్యం తెలియదని హెచ్చరించారు. వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ మనందరి జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. కరీంనగర్‌లో అంతర్జాతీయ స్థాయి ఆధునిక వైద్య సదుపాయాలు కలిపించిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొ.డా. బంగారి స్వామి వృత్తి నిబద్ధతను ప్రశంసించారు. హృదయాకార బెలూన్స్‌ను గాల్లోకి విడుదల చేస్తూ వైద్య శిబిరాన్ని నగర మేయర్ ప్రారంభించగా, ఫ్లాష్ మాబ్‌ను కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. బంగారి స్వామి మాట్లాడుతూ... నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినం నిర్వహించుకోవడం సముచితంగా ఉన్నదని తెలిపారు. ఉచిత ప్రజారోగ్యం ప్రభుత్వాల నినాదం కావాలని, ఆరోగ్య సంరక్షణలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగిరత్తలు తీసుకోవాలని తెలిపారు. సమన్వయకర్త లయన్ కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... వాతావరణ ప్రతికూల మార్పులు, కాలుష్య సంక్షోభాలు, అవగాహన లోపాలతో ప్రజారోగ్యం గాల్లో దీపమైందని అంటూ క్రమశిక్షణ కలిగిన జీవన విధానం, ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామం, నిద్ర, సానుకూల ఆలోచనలు మన వ్యక్తిగత ఆరోగ్యానికి ఊతం ఇస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్‌కు నిర్వహించిన ఉచిత బిపీ, మధుమేహ పరీక్షలను 300ల మందికి పైగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.నిఖిల్ లక్ష్మణ్ నేతృత్వంలో నిర్వహించిన ఫ్లాష్ మాబ్‌లో రెనే హాస్పిటల్ సిబ్బంది పాల్గొని చూపరుల ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, క్రిటికల్ కేర్ డాక్టర్ డా.యోగేందర్, జనరల్ మేనేజర్ మేకల అరవింద్ రావు, ఓలంపిక్ అసోసియేషన్ భాద్యులు జి. జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ ఎం. మేదర్, లయన్ డా. లక్ష్మారెడ్డి, లయన్ సురెందర్, అంబేడ్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు రమణా రెడ్డి, రవీందర్ రెడ్డి, వొళ్ళాల శ్రీనివాస్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, రెనే హాస్పిటల్ సిబ్బంది, మార్నింగ్ వాకర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీనే



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐలోకి భారీ చేరికలు

సుజాతనగర్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : పేదల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన కాపాడుకుంటామన్నారు. ఆదివారం సుజాతనగర్ మండలంలోని కోమటిపల్లి సీతంపేట బంజర జండాల సెంటర్ నుండి సిపిఐలోకి భారీ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి ఎర్ర కండవాలు కప్పి పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. ముందుగా సాంబశివరావు రాకతో గ్రామాలలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలకు మాయమాటలు చెప్పడం తప్ప పని చేసిందేమీ లేదన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు ఏ ప్రభుత్వం చేసిన సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం తో పాటు ప్రజలకు అందే విధంగా చూడాలని, రాష్ట్రంలో కొత్తగూడెం నియోజకవర్గం ప్రత్యేకం నియోజకవర్గ అభివృద్ధికి శతవిధాల కృషి చేస్తున్న ప్రజలందరి సహకారం వారి ఆశీస్సులు ఎప్పుడూ నాకు కావాలి, ఈ కార్యక్రమంలో సిపిఐ లో చేరిన వారిలో సీతంపేట సర్పంచ్ లావుడియా మంగమ్మ గోపి ప్రసాద్ చౌహాన్ రాజీవ్ హీరలాల్ లక్ష్మ మంగ్యా ఉపేందర్ జెండాల సెంటర్ నుండి బొడ్డు కేశవరావు నవీన్ గడ్డం రాములు మల్లాచారి నరసింహ చారి దండు సురేష్ గడ్డం రాములు కోమటపల్లి నుండి ఎంపీటీసీ మూడు గణేష్ రామచంద్ర గణేష్ రామచంద్ర ప్రశాంత్ రాంబాబు రమేష్ రాజా భూక్య రాజేష్ హరి మోహన్ నాగేష్ నరేష్ శంకర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్ సలిగంటి శ్రీనివాస్ సిపిఐ మండల కార్యదర్శి భూక్యాదస్రు సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు కొత్తగూడెం వార్డు కౌన్సిలర్లు జమలయ్య భూక్య శ్రీనివాస్ ఎంపీటీసీ భూక్య పద్మావతి జక్కుల రాములు భాగం శేషభూషణం తాళ్ల వెంకటేశ్వర్లు ముక్కెర మురళి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల బాధ్యులు సిపిఐ పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు

ముఠా కష్టాల కడలిలో హైతీ

ఇటీవలి వారాల్లో తీవ్రస్థాయికి చేరుకున్నాయి. భారీ సాయుధ ప్రత్యర్థులు పోలీసు స్టేషన్లు అంతర్జాతీయ విమానాశ్రయాలపై దాడులు చేయడంతో సహా తాజా దాడులను మొదలుపెట్టారు. ఈ పరిస్థితుల్లో ప్రధాని ఏరియల్ హెన్రీ మార్చి 11న తన రాజీనామాను ప్రకటించారు. 25 సెప్టెంబర్ 2023 నుండి 29 ఫిబ్రవరి 2024 వరకు హైతీలో నెలకొన్న పరిస్థితులను ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ మిషన్ నివేదికను వెల్లడించింది. అవినీతి, శిక్షార్హత, పేలవమైన పాలన, పెరుగుతున్న ముఠా హింస స్థాయిలతో కలిపి కరేబియన్ దేశంలో చట్ట పాలనను నాశనం చేశాయి. ప్రభుత్వ సంస్థలను పతనానికి చేరువ చేసింది. 2023లో ముఠా హింసాకాండలో మరణించిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది, 4,451 మంది మరణించారు.

1,668 మంది గాయపడ్డారు. యుయన్ ప్రకారం జనవరి నుండి మార్చి 2024 మధ్య నేర సమూహాలు హింసలో పాల్గొనని దాదాపు 1,500 మందిని చంపాయి. 800 మంది గాయపడ్డారు. సురక్షిత ప్రాంతాల మీద తీవ్రదాడుల కారణంగా సుమారు 50,000 మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. ప్రజలను క్రూరంగా, శిక్షించడానికి నియంత్రించడానికి ముఠాలు మహిళలపై లైంగిక హింసను కొనసాగిస్తున్నాయి. మహిళలు కళ్లముందే తమ భర్తలను చంపి అత్యాచారాలకు గురయ్యారు. ముఠాలు పిల్లలను వారి పనులలో రిక్రూట్ చేయడం, దుర్వినియోగం చేయడం కొనసాగిస్తున్నాయి. ప్రతీకార భయంతో ముఠాలను విడిచిపెట్టలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో యువగ్యాంగ్ సభ్యులు తప్పించుకోవడానికి ప్రయత్నించినందుకు చంపబడ్డారు. వస్తువులు,సేవల రాకపోకలపై ముఠాలు విధించే ఆంక్షల వల్ల ప్రజల రోజువారీ జీవితం కూడా అస్తవ్యస్తమైంది. ముఠా హింస తీవ్రతరం కావడంతో జాతీయ పోలీసులు దానిని ఎదుర్కోలేక పోవడంతో "ఆత్మ రక్షణ బ్రిగేడ్‌లు" అని పిలవబడేవి పుట్టుకొస్తూనే ఉన్నాయి. ముఠాలు న్యాయాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. ఆయుధాల రవాణాపై నిషేధం ఉన్నప్పటికీ పోరస్ సరిహద్దుల గుండా వచ్చే ముఠాల కోసం ఆయుధాలు, మందుగుండు సామాగ్రి సరఫరా అవుతునే ఉన్నాయి. దీని ఫలితంగా పోలీసులు ముఠాలను ఎదుర్కోలేకపోతున్న పరిస్థితులు తార్కాణమవుతున్నాయి. హైతీలోకి ఆయుధాలు మందుగుండు సామాగ్రి అక్రమ రవాణాను అరికట్టడానికి కఠినమైన జాతీయ, అంతర్జాతీయ నియంత్రణవసరమని నివేదిక నొక్కిచెప్పింది. పోలీసు బలగాలను బలం చేయడానికి బహుళజాతి భద్రతా మద్దతు మిషన్‌ను (యం యస్ యస్) అత్యవసరంగా అమలు చేయవలసిన అవసరాన్ని పునరుద్ఘాటించింది. యం యస్ యస్ అంటే 2018 నుండి అధ్వాన్నంగా మారుతున్న పౌర కలహాలు ముఠా హింసల మధ్య శాంతిభద్రతలను పునరుద్ధరించడంలో హైతీ ప్రభుత్వానికి సహాయం చేయడానికి 2 అక్టోబర్ 2023న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన అంతర్జాతీయ పోలీసు దళం. ఈ మిషన్‌కు కెన్యా నాయకత్వం వహిస్తుంది. హైతీ జాతీయ పోలీసులతో సమన్వయం చేయబడుతుంది.

ఈ వారంలో హైతీలోని అతి పిన్న వయస్కులైన పౌరుల పోషకాహార సంక్షోభాన్ని సాయుధ హింస తీవ్రతరం చేస్తోందని హెచ్చరించింది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ విశ్లేషణ నుండి ఇటీవలి పరిశోధనలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల సంఖ్యలో 19 శాతం పెరుగుదలను వెల్లడించాయి. 1.64 మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార అభద్రత యొక్క అత్యవసర స్థాయిలను ఎదుర్కొంటున్నారు.ఇది పిల్లల వృద్ధా, పోషకాహారలోపానికి సంబంధించిన ప్రమాదాన్ని పెంచుతుంది. సోమవారం రాజధాని పోర్ట్-ఓ-ప్రిన్స్‌లోని పాఠశాలపై సాయుధ గ్రూపులు జరిపిన కాల్పుల దాడిని యునిసెఫ్ తీవ్రంగా ఖండించింది. దాదాపు 1,000 మంది చిన్నారులకు విద్యా హక్కు లేకుండా చేసి పాఠశాలను తగులబెట్టారు. హింస మరియు అభద్రత కారణంగా మూతపడే పాఠశాలల సంఖ్య ఇటీవలి నెలల్లో పెరిగింది. జనవరి చివరి నాటికి, మొత్తం 900 పాఠశాలలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి.దాదాపు 200,000 మంది పిల్లలపై ప్రభావం చూపింది. ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల కార్యాలయం గత నెలలో స్థానభ్రంశం చెందిన ప్రజలకు రెండు మిలియన్ లీటర్ల కంటే ఎక్కువ నీరు పంపిణీ చేయబడిందని, ఫిబ్రవరి చివరి నుండి 263,000 కంటే ఎక్కువ వేడి భోజనం అందించబడిందని నివేదించింది. యుయన్ లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య సంస్థ మొబైల్ క్లినిక్‌ల ద్వారా సమీకృత సేవలను అందిస్తోంది. అల్ట్రా సౌండ్ స్కానర్లు, ఎలక్ట్రోసర్జికల్ యూనిట్లు, అనస్థీషియా యంత్రాలు, డెలివరీ టేబుల్‌లతో సహా 14 ఆరోగ్య కేంద్రాలకు త్వరలో అందించనుంది.

హ్యూమన్ రైట్స్ సిఫార్సులు: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యులు హైతీ ప్రజలకు తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి. అవసరమైన అన్ని మానవ హక్కుల రక్షణలతో అధీకృత భద్రతా మద్దతు మిషన్‌ను అత్యవసరంగా ఏర్పాటు చేయాలి. అవినీతి, నేర సమూహాలకు మద్దతు, మానవ హక్కుల ఉల్లంఘనలు లేదా ఇతర తీవ్రమైన నేరాలకు సంబంధించి విశ్వసనీయమైన ఆరోపణలతో కళంకం చెందని ప్రముఖ హైతీ ప్రజలతో కూడిన పరివర్తన ప్రభుత్వాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయాలి. అవసరంలో ఉన్న హైతియన్లకు తక్షణం సురక్షితమైన మానవతా సహాయాన్ని అందించడానికి అవసరమైన వనరులను తక్షణమే అందించాలి. తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు జవాబుదారీతనానికి ప్రాధాన్యతనిస్తూ హక్కులను గౌరవించే విధంగా తన న్యాయ వ్యవస్థను పునర్నిర్మించడంలో హైతీకి సహాయం చేయాలి. హైతీలోకి ఆయుధాలు మందుగుండు సామగ్రి ప్రవాహాన్ని ఆపడానికి ప్రయత్నాలను పెంచాలి.

ఏదేమైనా భద్రతను పెంచడం మాత్రమే దీర్ఘకాలిక పరిష్కారాలను తీసుకురాదు. చట్టం యొక్క పాలనను పునరుద్ధరించడానికి హింసను నిరోధించడానికి ఉద్దేశించిన విధానాలు అవసరం. విస్తృతమైన అవినీతి, న్యాయవ్యవస్థ క్రియాశీలంగా లేకపోవడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు విస్తృతమైన శిక్షార్హతకు దోహదపడుతుంది. వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. న్యాయ పాలన ప్రభుత్వ సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి జవాబుదారీతనం చాలా ముఖ్యమైనది. హైతీ ప్రాంతీయ అంతర్జాతీయ నాయకులు పరిస్థితి మరింత నియంత్రణలో ఉండకుండా నిరోధించడానికి ప్రజాస్వామ్య పాలన, ప్రాథమిక భద్రత, చట్టబద్ధమైన పాలన ప్రాథమిక అవసరాలకు ప్రాప్యత వైపు ముందుకు వెళ్లే మార్గంలో హైతియన్లకు నిజంగా మద్దతు ఇవ్వడం చాలా కీలకం. తద్వారా వారు తమ మానవ హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు మరియు ఆనందించవచ్చు. ప్రజలు తమ మానవ హక్కులు మరియు ప్రాథమిక స్వేచ్ఛలను స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజాస్వామ్య పాలన తిరిగి రావడానికి అనుమతించే ప్రాథమిక భద్రతను పునరుద్ధరించడానికి తక్షణ చర్య అవసరం.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

రాహుల్ ఒక ఆశాకిరణం!

భారతదేశం కు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒక ఆశాకిరణం లా కనిపిస్తున్నాడు.డౌన్ టు ఎర్త్ నేతగా, అతి సామాన్య మనిషిగా ఆయన లుక్ అద్భుతం!ఇండియా కూటమి కి గెలుపు గ్యారంటీ రాహులే అంటే అతిషయోక్తి కాదు. తెలంగాణ లోని తుక్కుగూడా సభలో జనం ఇసుక వేస్తే రాలనంతగా అన్నట్టు హాజరై రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను ఆశీర్వదించినట్లు కనిపించింది. రాహుల్ గాంధీ సభలో మాట్లాడిన తీరు తెలంగాణను ఆయన మీద ఫిదా అయ్యే విధంగా చేసింది అంటే అతిషయోక్తి కాదు. తెలంగాణ లో చిన్న పిల్లవాడు పిలిచినా తాను వచ్చేస్తానని, జీవితం అంతా ప్రజల వెంట ఉంటానని, ప్రజలకు, ఈ దేశానికీ తన జీవితం అంకితమని రాహుల్ పేర్కొన్నారు.

తమ మ్యానిఫాస్టో పార్టీ తయారు చేసింది కాదని, ప్రజల అభిప్రాయం మేరకు,రూపొందించబడిందని రాహుల్ పేర్కొన్నారు. నిరుద్యోగం ఇప్పుడు దేశంలో అత్యంత కీలకము అయిన సమస్య, బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ విస్మరించిన ప్రధాన సమస్యగా పేర్కొనవచ్చు. అధిక ధరలు, నిరుద్యోగం, రైతుల ఎమ్మెస్పి, ఋణ మాఫీ లాంటివి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పరిష్కార మార్గాలు చూపుతూ,అందుకు తీసుకునే చర్యలను వివరించారు.మహిళల కు సంబంధించి, ఆరోగ్యం, విద్య, వైద్యం లాంటి విషయాలు కూడ అందులో ఉన్నాయి. కాంగ్రెస్ మ్యానుఫ్యాస్టో ఇప్పుడు, బీజేపీ కి ఈ ఎన్నికల్లో సవాల్ గా మారాయి. పీఎం మోడీ జుమ్లాలు జనం వినే పరిస్థితి, అస్సలు కనిపించడం లేదు. అటు కాంగ్రెస్ నేత సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ల తోపాటు సీఎం రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీ కి ఎస్సెట్ అయ్యారు.

అందరితో పెరిగిన రాహుల్ యాక్సెస్!

రాహుల్ గాంధీ తో కార్యకర్తలు, నేతల యాక్సెస్ పెరిగింది. రాహుల్ సింపుల్ డ్రెస్, అందరిలో తాను ఒక్కడి ని అనే విధంగా ఎక్కడ అయినా అందరితో కలిసిపోయి మాట్లాడడం రాహుల్ ప్రత్యేకత అయిపోయింది. భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రల అనంతరం రాహుల్ కు ఎవ్వరి తోనైనా కలిసి పోయి మాట్లాడుతున్న తీరు, ఇందులో ప్రధానంగా యువత కు విపరీతంగా నచ్చుతున్నది. కొంత క్రికెట్ పిచ్చి తగ్గి దేశం కోసం, తమ భవిష్యత్తు కోసం యువత ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తున్నది. భారతదేశం లో ఇది ఒక మంచి పరిణామం గా పేర్కొనక తప్పదు!ఈ పరిస్థితులను గమనిస్తున్న బీజేపీ కి ఈ జనం లో, ముఖ్యంగా యువతలో మార్పు జీర్ణించుకునే పరిస్థితిల్లో లేదు! కాంగ్రెస్ మ్యానిఫ్యాస్టో ప్రతీ ఒక్కరికి నచ్చుతున్నది. భరోసా కల్పిస్తున్నది. అదే ఇప్పుడు ఇండియా కూటమి గెలుపుకు కారణం కానున్నది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. కాంగ్రెస్ అనుకూల పరిస్థితులు ఇటు తెలంగాణ లు, అటు దేశం మొత్తంలో చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

నిరుద్యోగుల్లో అపార నమ్మకం!

కాంగ్రెస్ మ్యానుఫాస్టో లోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ ద్వారా ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని చేసిన ప్రకటన, హామీ అద్భుతంగా నచ్చింది. దేశంలో నిరుద్యోగం ప్రధానమైన సమస్యగా ఎన్నడూ బీజేపీ పీఎం నరేంద్ర మోడీ భావించలేదు. ఎట్టికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి, పది ఏండ్లలో ఆయన హామీ ప్రకారం 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, ఈ పది ఏండ్లలో కేంద్రం కనీసం పది లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. అందుకే పీఎం మోడీ సభల్లో ఉపాధి మీద అస్సలు నిర్దిష్టంగా మాట్లాడడం లేదు! వారి ఇప్పటి హామీల్లోను, మోడీ గ్యారంటీలలోనూ ఉపాధి కనిపిస్తలేదు! నల్ల ధనం కంట్రోల్ కూడ గాయబ్ అయిపోయింది! ఈ పరిణామాలలో ఇప్పుడు ఇండియా కూటమి, రాహుల్ గాంధీ మాత్రమే తమ కష్టాలు తీర్చే వారిగా, ఆత్మ బంధువు లా కనిపిస్తున్నారు!దేశంలో ఏ ఒక్కరు కనీస సంపాదన లేకుండా ఉండరాదనే రాహుల్ ఫార్ములా ముందు ఎవరీ థింగ్ బలాదూర్ అనక తప్పదు!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

రమజాన్ అయిపోయిన రెండో రోజు?

రంజాన్ మాసం ముగిసిన మరుసటి రోజు నుండి పొద్దుటే సహరీ, నమాజులకు నిద్ర లేపిన గడియారపు అలారాలు మూగబోతుంటాయి, జనాలతో కళకళలాడిన మసీదులు మళ్లా వెల వెల బోతుంటాయి. చెడు తలంపులను, చెడు మాటలను నియంత్రించుకుంటూ.. అబద్ధమాడకుండా నోటిని, చెడు చూడకుండా కంటిని కాపాడుకుంటూ నైతికంగా, శాంతియుతంగా నెలంతా గడిపి రమజానైపోయిన రెండవ రోజు నుండి ఆ పవిత్ర వాతావరణం నుండి చాలా మంది బయటకు వచ్చి జైలు నుండి బయటకు వచ్చిన వ్యక్తిలా మరలా రోటిన్ లైఫ్ మొదలెడుతుంటారు.

రమజాన్ నెలంటే కేవలం పుణ్యాలు సంపాదించుకునే నెల మాత్రమే కాదు%ా% ఖురాన్ కోరుకునే ఉత్తమోత్తమ వ్యక్తిత్వ నిర్మాణం పెంపొందించటమే రమజాన్ నెల ఉపవాసాల లక్ష్యం. సృష్టికర్త అయిన దేవుడు మనిషి చేసే ప్రతీ మంచీ-చెడు పనులపై గట్టి నిఘా పెట్టి ఉన్నాడన్న విషయాన్ని మేల్కొల్పటమే ఉపవాసాల ఉద్దేశం. నెలంతా ఉపవాసాలున్నప్పటికీ ఒకవేళ ఈ స్పృహ గనుక జాగృతం అవ్వకపోతే అలాంటి ఉపవాసాలు దేవుని దృష్టిలో కేవలం లంఖణాలతో సమానం. అలా ఆకలిదప్పులతో ఉండటం అల్లాహ్ కు కూడా అనవసరం. కాబట్టి రమజాన్ రెండవరోజు నుండి వచ్చే సంవత్సరం రమజాన్ వరకు ఈ స్పృహతో నడుచుకున్నప్పుడే నెలంతా ఉపవాసాలు పాటించినదానికి సార్థకత లభిస్తుంది. తగిన పుణ్యం కూడా వస్తుంది. ఉపవాసాల నెల రమజాన్ పండుగతో ముగిసినప్పటికీ.. ఉపవాసాల నెలలో అందరూ పాటించిన ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ విలువల్ని కొనసాగించటం అన్న ప్రక్రియ మటుకు ప్రారంభమయ్యేది రమజానైపోయిన రెండవరోజు నుండే! కాబట్టి రమజానైపోయిన రెండవరోజు నుండి మళ్లా రమజాన్ వరకు ఉపవాసాలు ఉండకపోయినప్పటికీ.. ఆ ముప్పై రోజులు పొందిన తర్ఫీదును కంటిన్యూ చెయ్యాల్సిందే. ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం కొరకు పాటుపడుతూ, ఉపవాసాల లక్ష్యాన్ని నెరవేర్చాల్సిందే.

ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్..
అధ్యక్షుడు మజ్లిస్ తహపుజ్ ఖత్మె నబువ్వత్
రిలీజియస్ ట్రస్ట్.. ప్రిన్సిపాల్ మదర్సా
అరబియా హిఫ్జుల్ ఖురాన్..హిర ఫౌండేషన్
మేనేజింగ్ ట్రస్టీ కరీంనగర్

శ్రీ క్రోధి కావాలి మహా బోధి

కాలం కానివేళ కాలం మరోసారి పురుడుపోసుకుంది!
ఆగని ఋతు క్రమంలో చైత్రం పునరావిర్భవిస్తుంది!!
కాల గర్భానికి తొమ్మిది కాదు పన్నెండు నెలలు..
ఇప్పుడు ఈ నవజాత..."శ్రీ క్రోధి"
ప్రసవం నీది- ప్రసవ వేదన మాది
కాలం కాని వేళ కాలం కేదారాల్లో సైకతాల్ని వెదజల్లుతుంది.
మానవత్వం ఎండిన చెలిమ. తోడుతుంటే పాతాళం.. లోలోన తాకుతుంది..
రాజకీయం బహురూపి ..
కోయిల ఆలాపన.. మాని కాకై ప్రేలాపన..
కాలం వేసిన చిక్కుముళ్ళని విప్పడంలోనే మనిషి జీవితం నిమగ్నం
రాజ్యం విసిరిన గాలంలో ఉచితం సముచితాల మధ్య దేశప్రజ సమస్తం.
గంజాయి వనంలో యువత విహరిస్తోంది.
నీరందక తులసి వనం హరిస్తోంది.
చెడే మంచిగా చెలామణీ లోసగటు మనిషి కి తరగని అప్పు..?
కృత్రిమ మేధో తరంగాలు తిరగబడి ఉప్పెనై జాతిపై విరుచుకు పడకముందే...
వాయిస్ క్లోనింగ్ తో నీ గొంతే నీకు గోతులు తీయకముందే...
డీప్ ఫేకింగ్ లో నీ రూపమే నీకు శత్రువై నీతో యుద్ధం చేయకముందే...
శాస్త్రీయత ఆధునికతల పెనుగాలిలో నైతికత ఎగిరిపోయే ముప్పు!
కాలం కాని కాలం....సంధికాలంలో
శ్రీ క్రోధి!
మహా జనానికి కావాలి నువ్వో మహా బోధి!

- డాక్టర్ గిరిసింహారావ్
వైద్యుడు, రచయిత, సామాజికవేత్త
ఖమ్మం

ఉగాది పండగ ప్రాధాన్యత, విశిష్టత

యుగానికి ఆది ఉగాది. ప్రకృతిలో మార్పు కారణంగా వచ్చే తొలి పండుగ. తెలుగు వారంతా గొప్పగా జరుపుకునే పండుగ. మనస్సు అన్ని కర్మలకు మూలమని గ్రహించిన తెలుగువారు ఆ మనసుకు అధిపతి అయిన చాంద్రమానాన్ని ప్రమాణంగా స్వీకరించి దాని ఆధారంగా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితి. ఈ సారి క్రోధినామ సంవత్సరం.తెల్లవారక ముందే ఇల్లు మొత్తం శుభ్రం చేసుకుని. గడపకు పసుపు కుంకుమ, గుమ్మానికి మామిడి తోరణాలు, పూజా మందిరాన్ని రంగవల్లికలతో అలంకరించుకోవాలి. ఉగాది రోజున తెల్లవారు ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల లోపు పూజ చేయడం మంచిది. ఉగాది మనకు సంవత్సరాది.ఈ రోజున బ్రహ్మ ముహూర్తాన మేల్కొని, అభ్యంగన స్నానం చేసి. కొత్త బట్టలు కట్టుకుని దేవాలయానకి వెళ్లి దర్శనం చేసుకోవాలి. ఉగాది గొప్పతనం అంతా ఉగాది పచ్చడిలోనే ఉంటుంది.షడ్రుచుల సమ్మేళనం ఉగాది అన్నది ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఉగాదినాడు షడ్రుచుల సమ్మేళనంతో తయారుచేసే శ్రేష్టమైన పదార్థమే ఉగాది పచ్చడి. ఆధ్యాత్మిక పరంగా ఈ పచ్చడికి ఎంత ప్రాముఖ్యత ఉందో%ా% ఆహార, ఆరోగ్యం పరంగాను అంతే ఉన్నత స్థానాన్ని కలిగి ఉంది. ఈ పచ్చడి సేవించడం ద్వారా దివ్యమైన ఆరోగ్యం కలుగుతుందని వైద్యనిపుణులు కూడా చెపుతున్న మాట యధార్థము. వేపపూవు పచ్చడి తినడం ఈ పండుగ విశిష్టత. ఋతు సంబంధ పండుగ ఉగాది కావడం వల్ల తప్పనిసరిగా వేపపూవు పచ్చడి తినాలి.ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ తెల్లవారి మామిడి పువ్వును తినాలని, ఉగాది నాడు వేపపూవు తినాలని చెప్పడం వల్ల ఆరోజున ఉగాది పచ్చడి షడ్రుచులతో తయారు చేసి తినడం ఆనవాయితీ.కొత్తసహస్రాబ్ధికి ప్రారంభ శుభ సూచకంగా భావించే ఈ రోజు నుంచి సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను, ఆనందవిషాదాలను సంయమనంతో, సానుకూలంగా స్వీకరించాలన్న సందేశమే ఉగాది పచ్చడిలోని ఆంతర్యం. తీపి సుఖసంతోషాలను, తీపి బాధలను, ఒగరు బంధాలను ఇలా ప్రతి ఒక్క పదార్థం శరీరానికి ప్రకృతికి మధ్య బంధాన్ని తెలియజేస్తుంది.పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం వల్ల ఏడాదంతా శుభాలు కలుగుతాయి.ఈ ఉగాదికి తప్పని సరిగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం వినాలి. దీని ద్వారా మంచి చెడులను తెలుసుకునే వీలుంటుంది. ఉగాది పండుగ రోజున ఆలయాల్లో వసంతనవరాత్రి ఉత్సవాలు జరిపించడం ద్వారా అష్టైశ్వర్యాలు చేకూరుతాయంట. తాహతును బట్టి ఉత్సవాలు జరిపించడం పూజలు చేయించుకోవడం శుభాలను కల్గిస్తుంది.ఈ రోజున పూజ చేసేటప్పుడు పంచహారతి ఇవ్వాలని శాస్త్రం చెపుతోంది. ఈ ఉగాది పండుగ నాడు శ్రీరాముడిని స్మరిస్తే శుభఫలితాలుంటాయి. ఉదయం పూజ సమయంలో శ్రీరామ నామం పఠిచడం మంచి ఫలితాలనిస్తుంది. వీలైతే శ్రీరామ నామాన్ని 108 సార్లు జపిస్తే సత్ఫలితాలు చేకూరుతాయి. శ్రీ క్రొదినామ సంవత్సర ఉగాది ఈ సారి.ఉగాది రోజు కుటుంబ సభ్యుల తో ఆనందం గా గడుపుతాం.ఉగాది పచ్చడని స్వీకరించి,బక్షాలు తిని,కవి సమ్మేళనాలు,పంచాంగం శ్రవణాలు టి.వి లలో విని మానసిక ఆనందం పొంది ఈ పండగ ప్రాధాన్యత ని నలుగురి కి తెలుపుదాం.

(ఏప్రిల్ 9 న శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా..)
కామిడి సతీశ్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
9848445134.

భూవిలాపం

మొన్న మోకాళ్ళ దాక
నిన్న నడుముల్దాటి
నేడు భుజాలపైకి
ఎదుగుతూనే
తల్లిపాలు చీకి బిడ్డలు
ఎదుగుతున్నట్టుగానే
భూమితల్లి బిడ్డలు
చెరుకుగడలు
తల్లిగుండె ఎంత తీయనో
బిడ్డలైన చెరుకుగడలు కూడా
బెల్లం తయారీకో
చక్కర ఫ్యాక్టరీకో
నరికిజి
మోపులై వీపులై
చెరుకు లారీలో సరుకైట్క
విలాపాల చెరలో విలాసాలు
లుప్తం
విషాదాల మరలో వికాసాలు
భుక్తం
క్షతగాత్ర శతపుత్ర హనన
గాంధారిణి
సుచరిత్ర శతపత్ర మరణ
మీ'దారుణి

కోటం చంద్రశేఖర్
9492043348

నరుడా...! ఓ నరుడా..!

వాస్తవం ఎరగరా వానరుడా..!
నీ ప్రాణ మిత్రులైనా...
నీ బద్ధ శత్రువులైనా...
విభేదాలు చెలరేగి
వివాదాలు ముదిరి
నీవు తిట్టిన తిట్లు
పెట్టిన శాపనార్థాలు...
మరుక్షణమే మరిచి పోవచ్చు...
అందుకే నరుడా ఓ నరుడా..!
వాస్తవం ఎరగరా వానరుడా..!
నీ ప్రాణ మిత్రులకైనా...
నీ బద్ధ శత్రువులకైనా...
ఆకలి గొంటే అన్నం పెట్టినా...
దప్పిక కొంటే దాహం తీర్చినా...
చలికి వణికితే దుస్తులిచ్చినా...
ఆపదంటే ఆసుపత్రిలోఉంటే
ఆర్థికంగా అన్నలా ఆదుకొన్న
నీవు అవసరాల్ని తీర్చిన నీవు...
అప్పటికి ఆపద్భాంధవుడవే..!
కాళ్ళకు మ్రొక్కేటి కనిపించేటి
కరుణించేటి ప్రత్యక్ష దైవానివే..!
అట్టి నీ గట్టి మేలును వారు
మరుక్షణమే మరిచిపోవచ్చు
ఆపై నీవిక భయంకర భూతానివే..!
అందుకే నరుడా ఓ నరుడా..!
వాస్తవం ఎరగరా వానరుడా..!
నీ ప్రాణ మిత్రులకైనా...
నీ బద్ధ శత్రువులకైనా...
ఏ విధి లిఖితమో ఏమో
ఏదైనా ఓ విషఘడియలో
నీవు "నోటమాట" జారితే...
వారి మనసులు గాయపడితే...
వారు మానసికంగా
శిలువ శిక్షకు గురైతే...
గుండెల్లో మేకులు దిగితే...
కన్నీటి చుక్కలు నేలరాలితే...
కలిగే...
ఆ బాధను...
ఆ వ్యధను...
ఆ వేదనను...
ఆ మానసిక క్షోభను.....వారు
మరణించే వరకు మరిచిపోరు
అందుకే నరుడా ఓ నరుడా..!
వాస్తవం ఎరగరా వానరుడా..!

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

జిల్లాలో రూ.12,62,41,220/- నగదు సీజ్

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, ఏప్రిల్ 07 (జనం సాక్షి):

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ.12,62,41,220/- నగదుతో పాటు ఒక కోటి 73 లక్షల 60 వేల 502 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 19,380.87 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. 141 మందిపై కేసులు నమోదు చేసి 136 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 280 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 185 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2409 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్డ్ రోస్ తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 13,13,950/- నగదు,34,159/- రూపాయలు విలువైన వస్తువులనుపట్టుకుని సీజ్ చేసినట్లుతెలిపారు. ఎక్స్ సైజ్ శాఖ ద్వారా 22.44 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని,ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 11 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని,నలుగురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. 38 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,76,58,400/, పోలీస్ శాఖ ద్వారా రూ.9,70,03,130/-, ఎస్ఎస్టి బృందాల ద్వారా రూ.15,79,690/- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

అదృశ్యమైన మహిళను హత్య చేసి పొలంలో పూడ్చి పెట్టిన కిరాతకుడు

శంషాబాద్, ఏప్రిల్ 7 (జనం సాక్షి)

తప్పిపోయిన మహిళ దారుణ హత్యకు గురైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన గూడెపు యాదమ్మ (40) 27న పాలమాకుల నుంచి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ తన కూతురు ఇంటికి వెళ్ళుతానన్నది. అదేరోజు సాయంత్రం సంఘీ గూడా గ్రామానికి చెందిన దేశపాగ శంకరయ్య 54 వృత్తి వ్యవసాయం వాళ్ళిద్దరి మధ్య ఉన్న అక్రమ సంబంధంతో ఆర్థికపరమైన గొడవలు ఉండడంతో నిందితుడు శంకరయ్య, గూడుపు యాదమ్మను పెద్ద షాపూర్ నుంచి తన బైక్‌పై ఎక్కించుకొని నేరుగా సంఘీ గూడా గ్రామ శివారులోని తన ఆధీనంలో ఉన్న పొలం దగ్గరికి తీసుకుపోయాడు. అక్కడ యాదమ్మను పారతో కొట్టి చంపి ఆమె మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు తీసుకొని ఆమె శవాన్ని కనిపించకుండా చేసి తప్పించుకోవాలనే ఉద్దేశంతో తన పొలంలో పైప్ లైన్ కోసం తీసిన గుంతలో యాదమ్మ శవాన్ని పూడ్చి పెట్టాడు. ఫోన్ కాల్ డేటా ఆధారంగా పోలీసులు చేపట్టిన దర్యాప్తులో నిందితున్ని గుర్తించ కేసును చేదించారు. నిందితుని అరెస్టు చేసి విచారణ చేస్తె గూడెపు యాదమ్మ ను హత్య చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. శవాన్ని తన పొలంలో పాతిపెట్టినట్లు పోలీసులకు తెలిపాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మండల ఎమ్మార్వో పర్యవేక్షణలో మృతురాలి శవాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించారు. శవ పరీక్ష నిర్వహించిన అనంతరం ఆమె శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అరెస్ట్ చేసిన నిందితుడు శంకరయ్యను పోలీసులు రిమాండ్ కు తరలించారు.

కాంగ్రెస్ గూటికి కో అప్షన్ సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి

మేడిపల్లి ఏప్రిల్ 07 (జనం సాక్షి)

పీర్జాదిగూడ కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితునై పార్టీలో చేరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు

ప్రారంభించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)

వేసవి దృష్ట్యా... పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. ఇందులో భాగంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. బసవతారకం, మెహెదీపట్నం రైతు బజార్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతోన్న ఎండల వల్ల నగరంలోని పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చాలని జలమండలి నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే నగరంలోని పలు ఆసుపత్రులు, బస్టాండ్, జన సంచారం ఎక్కువగా ఉండే ఇతర ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ రోజు రెండు కేంద్రాలను ప్రారంభించినట్టు పేర్కొన్నారు. మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విడతల వారీగా మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే కాలంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు మంచి ఆదరణ వస్తే.. వాటిని ఏడాది పొడుగునా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఏవైనా స్వచ్ఛద సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే.. వారికి ట్యాంకర్ ద్వారా ఉచితంగా నీరు సరఫరా చేస్తామని వివరించారు. దీని కోసం ఆయా డివిజన్ల అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. రంజాన్ నేపథ్యంలో మసీదులు ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరా, ముగునీటి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు. అవసరం మేరకు మసీదులకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సీవరేజి ఓవర్ ఫ్లో లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, సీజీఎం వినోద్ భార్గవ, జీఎంలు హరి శంకర్, మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాలకు నీరు పోస్తున్న చిన్నారులు

మొయినాబాద్, ఏప్రిల్ 07,(జనం సాక్షి):

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో బయట వేడిమికి తట్టుకోలేక మనుషులతోపాటు మూగజీవాలు గిలగిల కొట్టుకుంటున్నాయి. మనుషులైతే దాహం తీర్చుకునేందుకు పానీయాలు చల్లటి నీళ్ళు తీసుకుంటున్నారు. కానీ నోరులేని మూగజీవాలు ఏ విధంగా అడుగుతాయో అర్థం చేసుకోండి మానవత్వంతో అందరూ తమకు తోచిన రీతిలో పశు పక్షులకు, మూగజీవాలకు నీళ్లు అందించండి. ఆదివారం సెలవు దినం కావడంతో మొయినాబాద్ మండలం అమ్దాపూర్ గ్రామంలో చిన్నారులు తమ ఇంటి పైన పక్షులపై నీళ్లు పోస్తున్నారు.

గ్యాస్ లీకేజీ ఘటనలో చికిత్స పొందుతూ..బాలుడి మృతి

జ్యోతిరావుకాలనీలో విషాద ఛాయలు

జవహర్ నగర్, ఏప్రిల్ 7, (జనం సాక్షి):

గ్యాస్ లీకేజీ ఘటనలో చికిత్స పొందుతున్న బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కార్పొరేషన్లోని జ్యోతిరావుకాలనీలో మల్లేష్, భార్య కవిత, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. ఈ నెల 2న తల్లిదండ్రులు పనులకు వెళ్ళగా.. కుమారులు పాఠశాలకు వెళ్ళారు. ఇంట్లో గ్యాస్ లీకైనా విషయం కుటుంబసభ్యులకు తెలియదు. పాఠశాల నుంచి ఇంటికి ఇచ్చిన కుమారుల్లో చిన్న కుమారుడైన బన్ని(7) ఇంటి గడియ తీసి ఇంట్లోకి వెళ్ళి లైట్ వేశాడు. అప్పటికే ఇంట్లో గ్యాస్ లీకైఉండటంతో ఒక్కసారిగా సిలిండర్ పేలి రేకులు ఎగిరిపడి బాలుడికి మంటలు అంటుకున్నాయి. తీవ్ర గాయాలపాలైన బన్నిని గాంధీ దవాఖానాకు తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాలుడు ఆదివారం మృతి చెందడంతో జ్యోతిరావుకాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు కష్టపడితే బంగారు భవిష్యత్తు

చైతన్య డిమ్ టూబీ విశ్వవిద్యాలయం చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికారెడ్డి

మొయినాబాద్,ఏప్రిల్ 07,(జనం సాక్షి):

విద్యార్థులు ఉన్నత విద్యలో కష్టపడి చదివితే మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారని చైతన్య డిమ్ టూబీ విశ్వవిద్యాలయం చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఫలితాలను అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని అభినందించారు. ఆమె మాట్లాడుతూ హిమాయత్నగర్లో చైతన్య డిమ్డ్ టూబీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తైందని ఇది మొదటి ఫలితాలు అని అన్నారు. ఈ కళాశాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాలతో పాటు కెనడా, బెల్జియం, నైజీరియా ఆయా దేశాలకు చెందిన విద్యార్థులు ఈ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తు వారికి అన్ని ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని సూచించారు. విద్యార్థులలో క్రమ శిక్షణ అలవర్చుకున్నప్పుడే విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించగలుగుతారని సూచించారు. ఏదేశమైనా విద్యార్థి చదువుకోవడానికి క్రమ శిక్షణ ఎంతో అవసరమన్నారు. చైతన్య డిమ్డ్ టూబీ విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ, బ్యాచులర్ ఆఫ్ ఫిజియోథెరపీ, బీఎస్సీఈ అగ్రికల్చర్ ఆయా కోర్సులలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల తరపున అభినందిస్తు కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య జగదీశ్వర్, అడ్మినిస్ట్రేట్ డీన్ రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ నియోజక వర్గ మైనార్టీ ఎన్నికల పరిశీలకులుగా మహ్మద్ గౌస్ బాబా నియామకం

శామీర్ పేట ఏప్రిల్ 07 (జనం సాక్షి) :

మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఎన్నికల అబ్జర్వర్‌గా గౌస్ బాబా నియమితులయ్యారు. తూంకుంట మున్సిపాలిటీకి చెందిన మహ్మద్ గౌస్ బాబాను నియమిస్తు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ ఛైర్మన్ ఫరాన్ అజ్మీ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఉమ్మడి శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ కమిటీలను ఏకం చేస్తు పార్టీని బలోపేతం చేస్తున్నందున ఆయన సేవలను గుర్తించి మేడ్చల్ నియోజక ఎన్నికల పరిశీల కులుగా నియామించారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తు పార్టీ అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర నాయకుడు వి. ఎస్ బోస్, సీపీఐ

కాప్రా, ఏప్రిల్ 7 (జనం సాక్షి)

కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ అన్నారు. చర్లపల్లి, ఈసీ నగర్ లో ఉండే కామ్రేడ్ దుర్గ ప్రసాద్ నిన్న అనారోగ్యంతో మరణించారని, వారి భౌతిక కాయానికి సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను పార్థివ దేహానిపై కప్పారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ మాట్లాడుతూ.. దుర్గాప్రసాద్ ఏఐటీయూసీ కార్మిక విభాగంలో ఎనలేని సేవ చేశారని, నిత్యం కార్మికుల సమస్యల పరిష్కార సాధన కోసం నిర్విరామంగా కృషి చేశారని గుర్తు చేశారు. అటువంటి నిస్వార్థ వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. దుర్గాప్రసాద్ ఈసీఐఎల్ కంపెనీలో ఏఐటీయూసీ కార్మిక విభాగానికి యూనిట్ సెక్రెటరీగా, ఇసీఐఎల్ పిఎఫ్ ట్రస్టీగా, ఇసీ నగర్ సొసైటీ డైరెక్టర్ గా సుదీర్ఘ కాలం పనిచేశారని అన్నారు. దుర్గా ప్రసాద్ మృదుస్వభావి అని, చాలా సహాయకారిగా ఉండే స్వభావం మరియు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారన్నారు. దుర్గాప్రసాద్ సేవలకు అనేక ప్రశంసలు అందుకున్నారన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యల పరిష్కార పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా, శ్రీ నారాయణ, సుధాకర్, ఏఐటీయూసీ నేతలు రాం ప్రభు, మోహన్, సూర్య ప్రకాష్, కృష్ణ రెడ్డి, పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ఆనందాన్ని తెస్తాయి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పండుగలు ఆనందాన్ని తెస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండలం, కొత్త పేట గ్రామంలోని మక్కామజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉండాలని, కులమతాలకు అతీతంగా సోదరభావంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మసూద్, సయ్యద్ మునీర్, అఫ్జల్, జమీర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య, హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్, నాయకులు సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి నరసింహ్మ అలయం గుడి మేట్ల నిర్మాణానికి పది లక్షలు విరాళం..

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్07(జనం సాక్షి):

యాచారం మండల వరిధిలోని మొండి గౌరెల్లి గ్రామ సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మి నరసింహ్మ ఆలయం నిర్యాణంలో బాగంగా పొరెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థం అమే చిన్న కూతురు సరితా మహేందర్ రెడ్డి వెంకటాపూర్ గ్రామం మొయినా బాద్ మండలం చేందిన వారు పదిలక్షల నూటపదహారు రూపాయలను గుడి మేట్ల నిర్మాణంకు అందజేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ అలయ నిర్మాణంకు తమ వంతు సహయంగా కృషి చేస్తామని అన్నారు. గుడి మేట్ల నిర్మాణంకు మమ్ముల సంప్రదించి నందుకు అలయకమిటి సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ తెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సుమిరన్ కొమ్మరాజు , గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి స్నిగ్ధ రెడ్డిలు కోరారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక కాళికాంబ ఫంక్షన్ హాల్లో మహబూబ్నగర్ పార్లమెంటు కన్వీనర్ పతంగే విశాల్ అధ్యక్షతన జరిగిన మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి సోషల్ మీడియా సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమిరన్ సోషల్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపుకు సోషల్ మీడియా మద్యమాల్లో విరివిరిగా ప్రచారం చేసి ఆమె గెలుపు కు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్ కు దిశా నిర్దేశం చేశారు. అనంతరం డీకే స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ గెలుపులో సోషల్ మీడియా కీలక పాత్ర వహించాలని , ప్రతి ఒక్కరికి సోషల్ మీడియా ద్వారా సమాచారం అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధినీ ప్రజలందరికీ తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డేటా సెల్ జెయింట్ కన్వీనర్ బుట్ట అశ్విన్ జాంద్ర, స్టేట్ బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ క్రాంతి, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్, మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్లు, కోకన్వీనర్లు, మండల కన్వీనర్లు, సోషల్ మీడియా వాలంటీర్లు హాజరయ్యారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ

టేక్మాల్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)

టేక్మాల్ మండల కేంద్రంలో షాహిద్ అల్లా దర్గాలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ మజర్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేక్మల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్‌కు అతీతంగా ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తాం

- సురవరం ప్రతాప్ రెడ్డి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తాం
- జర్నలిజాన్ని కాపాడి మీడియాను రక్షించుకుందాం
- మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ పై జెండా ఎగరవేస్తాం
- టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

యూనియన్‌లకు అతీతంగా ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని , ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన సంపాదకుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డిసిసిబి కార్యాలయం ఆడిటోరియంలో ఆదివారం ఏర్పాటుచేసిన టీయూడబ్ల్యూజే జిల్లా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ మంచి రోజులు వచ్చాయని , గత ప్రభుత్వంలో వివక్ష , పక్షపాత ధోరణితో వ్యవహరించి కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే లబ్ది చేకూర్చేలా ప్రయత్నాలు జరిగాయన్నారు. కానీ ఇక మీదట అలా జరగదని, అలాంటి నీచ సంస్కృతికి తాము పాల్పడబోమని స్పష్టం చేశారు. తమ యూనియన్ జర్నలిస్టుల జండా అజెండా అభివృద్ధి సంక్షేమమే అన్నారు. గతంలో కరోనా సమయంలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తోటి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేశామని గుర్తు చేశారు. కోవిడ్ అంశాల మధ్య బషీర్బాగ్ వద్ద ఉపవాస దీక్ష చేసిన సమయంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చి జర్నలిస్టులకు మద్దతు తెలిపి 2 లక్షలు ఆర్థిక సాయం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విరహత్ అలీ గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని త్వరలోనే మరో తీపి కబురు అందజేస్తామన్నారు. జర్నలిజాన్ని కాపాడాలని మీడియాను పరిరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు .

ఇల్లు లేని జర్నలిస్టులకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ జర్నలిస్టులు అంటే సమాజంలో గౌరవం ఉందని, నిజాలను నిర్భయంగా రాసే వాళ్లే అసలైన జర్నలిస్టులని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డిసిసిబి ఆడిటోరియంలో జరిగిన టియుడబ్ల్యూజె (ఐజెయూ) జిల్లా సర్వసభ్య సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జర్నలిస్టుల ఇళ్ల పట్టాల విషయంలో జరిగిన అవకతవకల గురించి యూనియన్ సభ్యులు తమ దృష్టికి తెచ్చారని, ఇల్లు లేని జర్నలిస్టులకు న్యాయం చేస్తామని , ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రడ్డి సహకారంతో జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందిస్తామని, ఇల్లు లేని జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయించడంలో తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు.

ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన వర్కింగ్ జర్నలిస్ట్‌లు

తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే (ఐజెయు) మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డిసిసిబి ఆడిటోరియంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని శాలువ, బొకే, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలి, రాష్ట్ర కార్యదర్శి పేపర్ శ్రీనన్న, జిల్లా అధ్యక్షులు డి.దత్తేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జెమిని శేఖర్ గౌడ్, యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (జనం సాక్షి)

ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ వైష్ణవ వైఖానస బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు బ్రాహ్మణులు చేస్తున్న యాగాలు, యజ్ఞాలు, సత్కార్యాలు లోకకళ్యాణం కోసమేనని, సమాజ హితం కోరి చేసే ఎలాంటి పుణ్య కార్యమైనా మనకు, సమాజానికి మేలు చేస్తాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఏర్పాటుకు సహకరిస్తానని, స్థలం కూడా కేటాయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను బ్రాహ్మణ పరిషత్ సభ్యులు ఘనంగా సన్మానించి, వేద పండితుల చేత వేద ఆశీర్వాదము అందించారు. ఈ కార్యక్రమంలో భాగ్య నగర అర్చక సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచార్యులు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఆచార్య, రమణమూర్తి, మణి ఆనంద్ కుమార్, ముఖ్య సలహాదారులు నర్సింహా చార్యులు, అర్చక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి బ్రాహ్మణులకు సాంప్రదాయ ఉత్తరీయాలు అందజేశారు.

జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- రెండు గంటల పాటు అన్ని వార్డుల పరిశీలన
- రక్త పరీక్షలకు బయట ల్యాబ్ కు పంపడంపై ఆగ్రహం
- రోగులతో దురుసుగా వ్యవహరించవద్దని ఆదేశం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.దాదాపు రెండు గంటల పాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును పరిశీలించి వర్షం వస్తే వార్డు లోపలికి వర్షపు నీరు వస్తుందా ? లేదా అని సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మెటర్నటి వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జీ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు.ఆర్థోపెడిక్ వార్డులో ఉన్న ఐదు మంది పేషెంట్లలో ముగ్గురు పేషంట్ల రక్త పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్ కు పంపించి చేయించినట్లు ఆ పేషంట్ల కే – సీట్లను చూసి గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించకుండా ప్రైవేట్ ల్యాబ్ కు ఎందుకు పంపించారని అక్కడ ఉన్న నర్సులను ప్రశ్నించారు. ప్రైవేట్ ల్యాబ్ లో రక్త పరీక్షలకు ఎంత మేర ఖర్చు అయ్యానని పేషంట్లను అడిగి తెలుసుకున్నారు.ఆర్థోపెడిక్ విభాగాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారని? ప్రైవేట్ ల్యాబ్‌కు రక్త పరీక్షల కోసం ఎందుకు రెఫర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోసారి ఇది పునరావృతం కారాదని అక్కడి నర్సులను హెచ్చరించారు. ఇక సర్జికల్ వార్డులో నర్సుకు చెందిన ఓ తల్లి తన కొడుకును అపరేషన్ కోసం తీసుకురావడంపై కలెక్టర్ ఆరా తీశారు. వనపర్తి ఆసుపత్రి దగ్గరగానే ఉన్నా ఇక్కడికి ఎలా వచ్చారని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల కే – షీట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రోగుల వద్ద దురుసుగా మాట్లాడవద్దని నర్సులకు సూచించారు. ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పంపిణీ చేస్తున్నారా ? లేదా అని నేరుగా వార్డులలో చిక్సిత పొందుతున్న రోగులనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డైట్ రూం కి వెళ్లి అక్కడున్న మెనూ ను పరిశీలించి మెనూ ప్రకారం అరటిపండు ఎందుకు ఇవ్వలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం ఇవ్వకపోతే నిర్వాహకులకు ఇచ్చే అమౌంట్ లో కట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత ఆసుపత్రి అవరణలో మరుగుదొడ్లు, స్నానపు గదులు వినియోగంలో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పావని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిస్తాం..వాన నీటిని సంరక్షిస్తాం

భూ సుపోసన కోసం కృషి చేస్తాం రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 07(జనం సాక్షి)

న్ని పరిరక్షిస్తామని, వాన నీటిని సంరక్షిస్తామని, భూ సుపోసన కోసం కృషి చేస్తామని రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ అన్నారు. వనపర్తి జిల్లా గ్రామ భారతి, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ హాల్ లో హరిత ఘర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామభారతి వనపర్తి జిల్లా అధ్యక్షులు బాలస్వామి మల్యాల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షులు సూర్య కళ, సహాయ వ్యవసాయ సంచాలకులు హుస్సేన్ బాబు, పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ ప్రముఖ్ శ్రీనివాస్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి, అనూష అకాడమీ వ్యవస్థాపకురాలు అరుణ లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి, పెరటి తోటల పెంపకానికి, భూ సుపోసన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తప్పనిసరిగా ఆచరించాలని కోరారు. హుస్సేన్ బాబు మాట్లాడుతూ వాననీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. అలాగేసోలార్ పవర్ను వినియోగించుకునే విధానం గురించి, నీటిని నిలువ చేసుకునే పద్ధతుల గురించి, పొదుపుగా నీటిని వాడడం గురించి, ఇంట్లో వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకునే విషయం గురించి కూలంకషంగా వివరించారు. పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో, పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలో సోదాహరణంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ ప్రముఖ్ శ్రీనివాస్,రవి సాగర్, భాస్కర్ లు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సైకిల్‌పై పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినికి, ఇంట్లో ప్లాస్టిక్ నిషేధానికి, కృషి చేస్తున్న ప్రశాంతి, ఎలక్ట్రిక్ స్కూటర్ వాడుతున్న రవి సాగర్, పచ్చదనం ఆవశ్యకతను వివరిస్తూ పాట పాడిన గంధం నాగరాజు, మిద్దె తోట ఏర్పాటు చేసుకున్న విజయ్‌లకు పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త బట్టతో తయారుచేసిన సంచులను బహుకరించారు. అందరూ కలిసి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వాన నీటిని సంరక్షిస్తామని, భూ సుపోసన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలను అసహ్యించుకుంటున్న ప్రజలు

- పదవీకి రాజీనామా చేసి పార్టీ మారాలి
- బిజెపి నాయకులు డి.నారాయణ, మున్నూరు రవీందర్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 07 (జనం సాక్షి)

వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలను పట్టణ ప్రజల అసహ్యించుకుంటున్నారని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర నేత మున్నూరు రవీందర్‌లు విమర్శించారు. ఆదివారం వనపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకై టిఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు ,రోడ్ల విస్తరణ పై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో జుగుప్సాకరమైన రీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయాలను పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, బిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ హయాంలో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నిక చేయడంలో అంతర్యం ఏమిటని బీఆర్ఎస్ చేసిన అక్రమాలలో కాంగ్రెస్ పార్టీకీ కూడా భాగస్వామ్యం ఉందని దానిలో భాగంగానే ఇరు పార్టీలు కుమ్మకు రాజకీయాలు టిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యల ఏర్పాటు చేశారని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వనపర్తి పట్టణాన్ని అభివృద్ధిలో పరిగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మెగారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ మూలన పడేశారని పట్టణ అభివృద్ధిని పక్కకు నెట్టేసి అధికారం కోసం ఎమ్మెల్యే వర్గం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి వర్గం ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లను, సర్పంచ్లను ఎంపీటీసీలను చేర్చుకోవడం పైన ధ్యాస పెట్టారని, కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు పార్టీ మారే చేరే స్వేచ్ఛ ఉంటుందని కానీ పార్టీ మారిన సమయంలోనే పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాలని కానీ వనపర్తి మున్సిపాలిటీలో అధికారం కోసం అనైతిక చర్యలకు పాల్పడ్డ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించి పాలక వర్గాన్ని రద్దు పరచాలని అదేవిధంగా ఇప్పటికైనా వనపర్తి రోడ్ల విస్తరణ పై దృష్టి సారించి వెంటనే పనులు ప్రారంభించాలని రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నామని పేర్కొన్నారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాక కాంగ్రెస్‌ను వెంటాడుతాం

బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మక్తల్, ఏప్రిల్ 7 (జనం సాక్షి)

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేవరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని వెంటాడుతూనే ఉంటామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డికె అరుణమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం మక్తల్ పట్టణంలోని వట్టం రవి క కన్వెన్షన్ హాల్లో మక్తల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అధ్యక్షత నిర్వహించిన మక్తల్ పట్టణ, మక్తల్ మండల బూత్ స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి డీకే అరుణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లడిగే హక్కే లేదన్నారు . పార్టీ కార్యకర్తలంతా కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిగా తన గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు చేపట్టాల్సిన ప్రచార వ్యూహాలపై ఆమె దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో అరు గ్యారెంటీలతో మోసం చేశారు. ఇప్పుడు మళ్ళీ దేశం కోసం అయిదు గ్యారంటీలు అంటూ మోసం చేయడానికి వచ్చారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలకే దిక్కు లేదు.. ఇక మరో ఐదు గ్యారంటీలా అని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టో పేరుతో మోసపురిత హామీలతో మల్లి ప్రజల వద్దకు వస్తున్నారూ ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మక్తల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ గ్రామాల ప్రజలకు నష్ట పరిహారం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాట్లాడితే పాలమూరుకు జాతీయ హోదా అని అంటున్నారు.. కదా పాలమూరుకు సర్వే జీఓ తెచ్చి పురుడు పోసిందే అరుణమ్మ అని తెలీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీవు పాలమూరు ప్రజల సంక్షేమమే కోరుకుంటే పాలమూరు పాత డిపిఆర్ కు అనుమతులు ఇప్పించు జాతీయ హోదాపై నేనే కేంద్రంతో మాట్లాడుతా.. దమ్ముందా..? సమాధానం చెప్పాలని డికె. అరుణ డిమాండ్ చేశారు. ఓడినా, గెలిచినా నేను పాలమూరు ప్రజలతోనే ఉన్నాను కానీ ఇప్పుడొస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎప్పుడైనా మీ దగ్గరకు వచ్చాడా అని ఆమె ప్రశ్నించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కోలేమని తెలిసి , గద్వాల, అలంపూర్ నీ మహబూబ్ నగర్ లోంచి విడగొట్టి నాగర్ కర్నూల్‌లో పార్లమెంటులో కలిపారన్నారు. అది ఓ కాంగ్రెస్ పెద్ద మనిషి చేసిన పనితనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, నియోజకవర్గం కన్వీనర్ కర్ని స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎం. భాస్కర్, కే. సోమశేఖర్ గౌడ్ ,బాల్చేడ్ మల్లికార్జున్, జి. బలరాం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి. రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్,ప్తసన్న బలరాం రెడ్డి, ఈసరి కౌసల్య నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కొమిరెడ్డిపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ల ప్రారంభించిన గండీడ్ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి

గండీడ్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)

క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవచ్చని క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహ దారుణ్యానికి ఎంతో ఉపయోగపడతాయని గండీడ్ మండల జడ్పిటిసి మాసారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొమిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యాన్నికి పాటుపడాలన్నారు. యువత బాల్యం నుండే విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన కోరారు. అనంతరం కొమిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జె. భీమయ్య , టోర్నమెంట్ నిర్వాహకులు మేనేజ్మెంట్స్ మోహన్, బి. అంజి, ఆంజనేయులు, స్థానికులు ఎ. రాములు, విజయ్, రాము, రవీందర్, రాజు, వెంకట్ రాములు, కృష్ణయ్య, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సహకారంతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి తీరుతాం

బాలానగర్, రాజాపూర్ మండలాల నుంచి పదివేల మెజార్టీ రావాలి

బాలానగర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)

ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తన గెలుపును కార్యకర్తలందరూ బాధ్యతగా తీసుకొని బాలానగర్, రాజాపూర్ మండలాల నుంచి పదివేల మెజారిటీ తీసుకుని వచ్చే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు . ఆదివారం రాజాపూర్ మండలంలోని షాక్ గార్డెన్ బాలానగర్ రాజాపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నాకోసం కష్టపడి నన్ను గెలిపించేందుకు కృషి చేసిన కార్యకర్తల రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు . బాల నగర్, రాజాపూర్ మండలాల నుండి ఎంపీ ఎన్నికల్లో తనకు పదివేల మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నానన్నారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు బాగుంటేనే నేను బాగుంటానని, జడ్చర్ల నియోజకవర్గం నుండి 30 వేల మెజారిటీ తెస్తే మంచి ప్రమోషన్ ఇప్పిస్తానన్నారు. బాలనగర్ మండల పరిధిలోని నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజు 975 ఇళ్లకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను , ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారని అందుకుగాను రాజును ఎమ్మెల్యే అభినందించారు . కార్యకర్తల సమక్షంలో రాజును ఎమ్మెల్యే సన్మానించారు. ప్రతి కార్యకర్త ఇలా కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్, బాలానగర్ మండలాల అధ్యక్షులు కృష్ణయ్య, శంకర్ నాయక్, సమన్వయ కర్త, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేనా రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

మహిళా స్వరాజ్య
తెలంగాణ
సోమవారం
8 ఏప్రిల్ 2024
జనంసాక్షి
www.janamsakshi.org

గడప కవతల

ఇంటికి పంపారు. వసంత్‌ని పిలిపించి, మృదువుగా మంద లించి నన్ను నొచ్చుకోకుండా చూసుకోమని చెప్పి పంపారు. అప్పటికి కొంత మారినట్లు ఉన్నా వాళ్ళ అమ్మ వచ్చినపుడు పదేపదే అలాంటి సంఘటనలు జరుగుతూ నా సహనాన్ని పరీక్షిస్తుంటే చాలా కృంగిపోయేదాన్ని. ప్రపంచాన్ని మార్చాలి అనుకొని వచ్చి, నా ఇంటినే నేను కలలు గన్నట్టు మార్చుకోలేక పోయానే అన్న బాధ మెలిపెడుతూ నలిపేసేది. రోజులు- నెలలు- సంవత్సరాలు- దొర్లుతున్నా ఆవిడ ఏమీ మారలేదు. ఎన్నోసార్లు వసంత్ కి చెప్పినా "ఆవిడకి ఇష్టం లేదని తెలిసీ ఇంత పెద్ద నిర్ణయం తీసుకొని పెళ్లి చేసుకున్నప్పుడు ఇలాంటి అంతర్గత మైన ఘర్షణలు ఉండవా- నువ్వు భూతద్దంలో నుంచి చూడకు" అని విసుక్కునేవాడు. ఎప్పటికప్పుడు అసలేం జరగనట్టే ప్రవర్తించే వసంత్ తో అలా గొడవల మద్యే ఏడు సంవత్సరాలు దొర్లిపోయాయి.

ఆ మాటలు పదే పదే చెవుల్లో ప్రతిధ్వనిస్తోంటే "గుండెల్లో ఏదో మంట" సమాజంలో ఏ వివక్షకి విసిగిపోయి ఇంత పెద్ద నిర్ణ యం తీసుకుని వసంత్‌ని పెళ్ళాడానో ఆ లక్ష్యమే ఓడిపోయినట్లు బాధతో కడుపులో తిప్పేసింది. ఆ బాధ నుంచి కోలుకోలేక పోయాను. ఆ మౌనంలో అతను చెప్పని క్షమాపణలెన్నో ఊహించుకుని సాంత్వన పొందాను. బైటికి వచ్చేద్దాం అనుకుంటుండగా స్వీటీ కడుపున పడింది. తర్వాత తరచు వాళ్ళ అమ్మ రావడం రెండు మూడు రోజులుండడంతో పాటు ఆమె ఉన్నంత వరకు తనని వంటగది, దేవుడు గదుల గడప తొక్కనిచ్చేది కాదు. మూడేళ్ళగా వసంత్ రెండు ముఖాలు చూస్తోంది. వాళ్ళ అమ్మ ముందొకలా తన ముందొకలా. అతని హేతువాదం, నాస్తికత్వం, గతితర్కం ఎటు పోయాయో! లేగదూ డలా వాళ్ళ అమ్మ మాట వింటూ హారతి కళ్ళకద్దుకుంటూ, హాల్లోనే ఉ0డమని తనని హెచ్చరిస్తూ, కంటికి కనిపించని దూరం మా మధ్య. ఈలోగా పాప పుట్టింది. దీని ఆలనాపాలనా చూస్తూ, ఆ ఆనందపు వెల్లువలో అందరినీ క్షమించేశాను. దానికి పేరు కోసం తెగ గాలించాం. పాప తప్పటడుగులేస్తూ ముద్దు ముద్దు మాటలతో అమృతం చిలుకుతోందని "చినుకు" అని పేరు పెట్టుకున్నాం.

ఆ రోజు మా అత్తగారు పూజగదిలో ఉండగా స్వీట్ నానమ్మా అంటూ తూనీగలా దేవుడి గది లోకి దూసుకెళ్లి పోయిందని పెద్ద రాద్ధాంతం చేశారు. "నా పూజ అయ్యే దాకా ఈ పిల్లముండని ఇటు రాకుండా ఉంచలేదా నీ భార్య. దీని ధర్మాన ఈ రోజు నా దేవుడికీ నాకూ ఉపవాసమే. ఇంకా మహా నైవేద్యం చెయ్యనేలేదు అంటూ ధుమధుమ లాడుతూ బైట కొచ్చారు. వసంత్ ఆ కోపమంతా నా మీద చూపించాడు. "ఏం రాచకార్యం చేస్తున్నా వు నువ్వు. వంటంతా ఆమే చేస్తోందిగా నువ్వూ, నీ కూతురూ "ఈ గడపకివతలే ఉండలేరా" కావాలని కాకపోతే దాన్నెందుకు పంపావ్ లోపలికి అంటూ చెయ్యి ఎత్తి మీదకొస్తున్న వసంత్‌ని చెయ్యి పట్టుకుని ఆపాను. "మనిద్దరి మధ్య ఈ గడప అడ్డుందని చెప్పలేదేం. కలిసి బతకడం అంటే ఇదా? నన్నూ నా కూతుర్నీ ఒక గడపకవతల ఉండమంటున్నావు. స్వీటీ నీ కూతురు కాదా? నీ కూతుర్ని నువ్వే అవమానిస్తున్నావు దాని అవమానం నీది కాదా. ఈ అవమానాల వివక్షల ఎడం, ముందు తరాలకీ తప్పదా! మనం కోరుకున్న అసమానతలు లేని సమాజం కోసం నీతోనూ యుద్ధం తప్పదా. నీ చేతిలోనూ అదే అవమానమైతే నాకీ జీవితం వొద్దు. చూడండి మీరు ఒక గడప అవతల ఉండమంటున్నారు. ఈ రోజునించి మీ ఇంట్లో అన్ని గడపలకి అవతలే ఉంటాం" అంటూ లోపలికి వెళ్ళి తలుపు వేసేసుకున్నా ను. సూట్‌కేసులో నావి, స్వీటీవి బట్టలు, దాని పాలడబ్బాలు నా సర్టిఫికేట్ల ఫైలు మాత్రమే తీసుకుని బైటకొచ్చి ఏడుస్తున్న స్వీటీని చంకనేసుకుని హాలు గడపదాటుతోంటే వసంత్ నిర్లిప్తంగా చూశాడే తప్ప ఆపే ప్రయత్నం కూడా చెయ్యలేదు. అలా బైటకొచ్చాక నిజమైన లైఫ్ గడపల కవతలే ఉందని తెలిసింది. గడపలకవతల ఉన్న

విశాల ప్రపంచం నన్ను స్వాగతించింది. అయినా ఒంటరితనం భయపెట్టేది. మనుషులతత్వాలతో యుద్ధం చెయ్యాల్సిన అవసరం తెలిసొచ్చింది. మంచి మిత్రుల మాట సాయం ఎంతున్నా ఒంటరిగా నిలదొక్కుకోడానికి చాలా సమయం పట్టింది. నాకే ఎందుకిలా జరిగిందా అని కుమిలిపోయేదాన్ని మూడు ఇళ్ళు మారాల్సి వచ్చింది. ఈ లోగా ప్రైమరీ స్కూల్ టీచర్‌గా జాబ్ రావడంతో ఆర్థికంగా కాస్త కోలుకోగలిగాను.

కొద్ది కాలంలో మంచి టీచర్‌గా పేరు తెచ్చుకున్నాను. స్వీటీని 5వ క్లాస్ దాకా "నాతో పాటే స్కూలుకి తీసికెళ్ళేదాన్ని వర్జాంతర వివాహమని ఎకసెక్కాలు, డైవర్స్‌నని దెప్పి పొడుపులతో సహోద్యోగులలో కొందరు ఇబ్బంది పెట్టినా లెక్కచెయ్యక ఉత్తమ 'ఉపాధ్యాయినీగా సృజనాత్మ కతా, సామాజిక స్పహ కలిగిన వాళ్ళుగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నందుకు అభినందన లు పొందడం కొంత ఊరట నిచ్చింది.

మీటింగ్‌లో అనేక మంది పరిచయాలు కొత్త జ్ఞానాన్నిచ్చాయి. అనేక కారణాల వల్ల, ఘర్షణల వల్ల విడిపోయిన ఆడవాళ్ళు, ఒంటరిగా ధైర్యంగా బతుకుతూ కష్టాలనెదిరించి నిలిచిన వాళ్ళు ఎందరో తారసపడ్డారు. వారు ఒకళ్ళకొకళ్ళు స్ఫూర్తి అవుతూ, పరస్పర 'స్నేహ సహకారాలతో జమిలిగా సమాజాన్నెదిరించి నిలబడి మహిళా సంఘాలలో భాగం కావడం నాకు కొత్త స్ఫూర్తినిచ్చింది. జ్యోతక్క ప్రతి నెలా వాళ్ళ మాగజైన్ అందించేది. అది నాలో కొత్త ఆశలు నింపింది. నా అనుభవాలనీ ఆశయా లనీ కవితలుగా కథలుగా రాయమని జ్యోతి ప్రోత్సాహించడంతో చిన్న చిన్న కథలు రాసి జ్యోతికివ్వడం అవి వాళ్ళ మ్యాగజైన్‌లో రావడం నాలో కొత్త ఊపిరులూదింది.

గంభీరంగా ఉండే అమ్మ ఇంత బాధని భరించిందా అని ఆశ్చర్యపోతూ కొత్త మనిషిని చూస్తున్నట్లు చూస్తోంది స్వీటీ. శేషు దగ్గరకి జరిగి భుజం చుట్టు చెయ్యి మరింత బిగించి "వాహిని" పేరుతో రాసేది నువ్వేనా అంది. "ఔనాంటి పోయిన సండే ఈనాడు 'స్పెషల్‌లో అమ్మ కథ వచ్చింది" అంది స్వీట్. "ఎంత సహజంగా రాస్తున్నావు. "త్యాగాలదారి" కదూ! నిజంగా ఆ పోరాట జీవితాన్ని వారి నిబద్ధతని కళ్ళకి కట్టేలా రాశావు. ఆ మధ్య విద్యార్థుల సమస్యల మీద రాసిన కథ కూడా నాకు చాలా నచ్చింది. కష్టాల కడలిని ఈదడమే కాకుండా నువ్వు పొందిన చైతన్యాన్ని ఇలా పంచే స్థాయికి ఎదగడం చాలా గర్వంగా ఉంది విజ్జీ" అంది శేషు మనస్ఫూర్తిగా. "థాంక్స్ శేషు... నీకూ జ్యోతక్కని పరిచయం చేస్తాను నువ్వూ మా మహిళా సంఘంలో జేరు కార్యకర్తగా మారి కలిసి పని చేద్దాం శేషు" అన్న మాటలకి. "తప్పకుండా విజ్జి, పిల్లలతో తీరకే కానీ ఇప్పుడు వాళ్ళు పెద్ద వాళ్ళయ్యారు, నువ్వూ తోడు దొరికావు ఇంక అగేది లేదు అంటూ శేషు నాటకీయంగా శ్రీశ్రీ కవిత అందుకుంది "పదండి ముందుకు పదండి తోసుకు..." నేను శ్రుతి కలిపాను పోదాం పోదాం పైపైకి." మాతో పాటు స్వీటీ కూడా పిడికిలి బిగించి చెయ్యి పైకెత్తింది.

ఆదివారం తరువాయి

అంబేడ్కర్ ఉద్యమంలో మహిళలు



తొలగించడంలో వారికి గొప్ప బాధ్యత ఉంది. ఇది నా అనుభవం నుండి చెప్పగలను. అంటరాని సమాజం కోసం నేను కార్యాచరణ చేపట్టినప్పుడు, పురుషులతో పాటు స్త్రీలను కూడా ముందుకు నడిపించాలని నిర్ణయించు కున్నాను. అందుకే మన సదస్సులతో పాటు మహిళా సదస్సులు నిర్వహిస్తున్నాము. మన స్త్రీలు ఎంత అభివృద్ధి చెందారో చూసి దానిని బట్టి అంటరాని సమాజం సాధించిన ప్రగతిని అంచనా వేస్తాను. ఈ సదస్సులో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావడం చూసి, మనం నిశ్చయంగా పురోగతి సాధించాం అని నాకనిపిస్తోంది. అందుకు చాలా సంతోషంగా ఉంది" అన్నారు.

1942లో, దళిత స్త్రీల ఉద్యమం విపరీతమైన శక్తిని పొందింది. దళిత మహిళల స్వతంత్ర సమావేశాలు మహారాష్ట్ర అంతటా జరగడం ప్రారంభించాయి. 1942లో వర్మర్స్ అండ్ పెజెంట్స్ ఫెడరేషన్ (కార్మికుల, రైతుల సమాఖ్య) ఏర్పడిన తర్వాత, నాగపూర్‌లో సమాఖ్య సమావేశం జరిగింది. శాంతాబాయి దానీ పార్టీ నాసిక్ జిల్లా శాఖ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

దీని తరువాత, ప్రతి సంవత్సరం ఫెడరేషన్ మహాసభలు పెద్ద ఎత్తున జరిగాయి. దళిత సమాఖ్య మహాసభలు నిర్వహించేందుకు పేదలు పైసా పైసా నిధులు కూడగట్టారు. బాబాసాహెబ్ ప్రసంగాలు వినడానికి ప్రజలు తమ భక్రీలను (జొన్నరొట్టెలు) కట్టుకొని, మైళ్ల దూరం నడిచి మహాసభలకు హాజరయ్యేవారు.

1944లో కాన్పూర్‌లో దళిత సమాఖ్య రెండో మహాసభ జరిగింది. ఇక్కడ కూడా నాగపూర్‌లో మాదిరిగానే ప్రత్యేకంగా మహిళా మహాసభ నిర్వహించి తీర్మానాలు చేశారు.

అఖిల భారత అంటరాని మహిళల మూడవ మహాసభను 1945 మే 6న బొంబాయిలో నిర్వహించారు. ఈ మహాసభలో స్త్రీలలో పెరిగిన సైద్ధాంతిక అవగాహన ప్రతిఫలించింది.

అంబేడ్కర్ ఉద్యమంలో మహిళలు

మహాసభ చేసిన డిమాండ్లలో ముఖ్యమైనవి

అంటరాని బాలికల కోసం ప్రభుత్వ వసతి గృహాలు తెరవాలి. అనాథ అంటరాని స్త్రీలకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వ కర్మాగారాలను స్థాపించాలి. తహసీల్, జిల్లా, ప్రాంతీయ స్థాయిలలోని శాఖలలో దళిత ఫెడరేషన్ కార్యనిర్వాహక కమిటీలకు మహిళా సభ్యులను నామినేట్ చేయాలని కూడా ఒక తీర్మానం కోరింది. తాలూకా, జిల్లా స్థాయిలలో ఆ సమయంలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేదని ఇది సూచిస్తుంది. న్యాయశాఖా మంత్రిగా అంబేడ్కర్ కార్మికుల హక్కుల సమస్యను పరిష్కరించారు కాబట్టి నాగపూర్ మహాసభలో ఆమోదించిన మహిళా కార్మికులకు సంబంధించిన తీర్మానాలు బొంబాయిలో పునరావృతం కాలేదు.

రైతుల, కార్మికుల సమాఖ్య సమావేశాలలో మహిళలు రాజకీయాల్లో పాల్గొనాలని మాత్రమే కాకుండా, మహిళా సైనిక దళాన్ని కూడా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేయడం ప్రారంభించారు. ఈ మేరకు భండారా సమీపంలోని కుర్ది గ్రామంలో జరిగిన రైతు, కార్మిక మహిళా పరిషత్‌లో తీర్మానం చేశారు. అల్లర్ల కేసుల్లో

తప్పుడుగా, ప్రతీకారంతో ఇరికించిన అమాయక అంటరాని యువకులకు విముక్తి కల్పించాలని, మహిళలు వారికి అండగా నిలవాలని కూడా తీర్మానించారు. ఈ మహిళా సమాఖ్యకు బారుబాయి బంబుర్దే కార్యదర్శిగా ఉన్నారు.

1942లో రైతుల, కార్మికుల సమాఖ్య స్థాపన తర్వాత మహిళలు రాజకీయంగా విస్తృత స్థాయిలో చైతన్యం పొందారు. చదువుకోని మహిళల్లో చోటు చేసుకుంటున్న పరివర్తన విశేషమైనది. షెడ్యూల్డ్ కులాల సమాఖ్య మహిళలకు పూర్తి సహకారాన్ని అందించింది. ఫెడరేషన్ కార్యకలాపాలన్నిటికీ మహిళలు మద్దతు ఇచ్చారు. అనేక మహిళా మండళ్ళను, సంఘాలను కూడా ప్రారంభించారు.

లి1946 పూనా ఒప్పందానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం:లి

1932లో మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్‌ల మధ్య అంగీకారం కుదిరిన పూనా ఒప్పందం ప్రకారం, అంటరాని ప్రతినిధులను అంటరాని ఓటర్లు మాత్రమే ప్రత్యేకంగా ఎన్నుకోకూడదు. అంటరాని ప్రతినిధులను సవర్ణ హిందూ ఓటర్లు కూడా ఎన్నుకోవాలి. దీని ఫలితంగా, అంటరానివారి నిజమైన ప్రతినిధులు ఎన్నికకారు. ఎన్నికైనవారు సవర్ణ హిందువుల చేతిలో కీలుబొమ్మలు అవుతారు.

పూనా ఒప్పందం సమయంలో గాంధీజీ అంబేడ్కర్‌కు వాగ్దానం చేసినట్లు హిందూ సమాజ ప్రవర్తన లేదు. అందువల్ల పూనా ఒప్పందాన్ని తిరస్కరించి, అంటరాని వారికి ప్రత్యేక నియోజక వర్గాలను డిమాండ్ చేస్తూ అఖిల భారత శాసన మండలి ముందు రైతుల, కార్మికుల సమాఖ్య సత్యాగ్రహం చేయాలని నిర్ణయించింది.

దీని ప్రకారం, 1946లో, బొంబాయి ప్రసిడెన్సీలోని పూనాలో శాసన సభల ముందు, సెంట్రల్ ప్రావిన్సెస్‌లోని నాగపూర్లో (బేరార్), యునైటెడ్ ప్రావిన్సెస్‌లోని కాన్పూర్‌లో అనేక సత్యాగ్రహాలు జరిగాయి. వేలాది మంది పురుషులు, మహిళలు పాల్గొని, అరెస్టు అయ్యి జైలుకు వెళ్లారు.

మహిళలు తమ పిల్లలతోనూ, చంటి పిల్లలతోనూ జైలుకు వెళ్లారు. వారిలో బాబాసాహెబ్ స్నేహితుడు బల్వంతరావు వారాలే భార్య రాధాబాయి కూడా ఉన్నారు. సత్యాగ్రహులందరూ, చిన్న పిల్లలు కూడా పెద్దగా నినాదాలు చేశారు. థానే నుండి మనోరమాబాయి తులసీరామ్ ధోత్రే, కాశీబాయి జైతాప్మర్, తదితర మహిళలు సత్యాగ్రహానికి హాజరయ్యారు. తులసీరామ్ ధోత్రే భార్య, మనోరమాబాయి ధోత్రే నిబద్ధత కలిగిన అంబేడ్కర్ ఉద్యమకారిణి. ఆమె కొలాబా జిల్లాలోని ఖేడ్ బ్లాక్, నాటునగర్ గ్రామానికి చెందినవారు. ఆమె 15 రోజులు జైల్లో గడిపింది.

జైల్లో సత్యాగ్రాహుల పట్ల సరిగా వ్యవహరించలేదు. తిండి సరిపోయేది కాదు. పిల్లలు ఆకలితో ఏడ్చేవాళ్లు. మహిళలు తమ భోజనంలోనుండి తీసి పిల్లలకు పెట్టి తాము ఆకలితో అలమటించేవారని మనోరమాబాయి గుర్తు చేసుకున్నారు. పూనా సత్యాగ్రాహులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. వారాలే

భార్య తన చిన్న బిడ్డతో జైలులో ఉండడం చూసి న్యాయమూర్తి, "బాయి, చంటి బిడ్డతో ఉన్నావు. మీరందరూ జైలులో ఇబ్బంది పడతారు. కాబట్టి మీరు నేరాన్ని అంగీకరించి, క్షమించమని అడగండి. అప్పుడు ఇంటికి వెళ్లచ్చు", అన్నాడు. కానీ శ్రీమతి వారాలే, "మేము, ఇంటి నుండి బయలుదేరినప్పుడే అన్నీ ఆలోచించుకొని వచ్చాము. ఇప్పుడు వెనక్కి తగ్గేదేం లేదు. నేను దోషిని. నాకు శిక్ష వేయండి", అని జవాబు చెప్పింది. సత్యాగ్రహాన్ని గురించి వార్త రాయడానికి వచ్చిన జనతా వారపత్రిక విలేఖరి, శ్రీమతి వారాలేని కొన్ని ప్రశ్నలు అడిగారు. సత్యాగ్రహం చేస్తున్న మహిళల ప్రతినిధిగా ఆమె చాలాసూటిగా సమాధానాలు ఇచ్చింది: జైలుకు ఎందుకు వెళ్ళావు? అని ఆమెను విలేఖరి ప్రశ్నించగా "బాబాసాహెబ్ ఆజ్ఞను అనుసరించి మన రాజకీయ హక్కులను పొందాలనే లక్ష్యంతో ఈ సత్యాగ్రహం ప్రారంభం అయ్యింది. రైతుల, కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో జైలుకు వెళ్తున్నాం" అని జవాబిచ్చింది.

హక్కులు అంటే ఏంటి? అని అడిగితే "హిందువులు ప్రవేశించే దేవాలయాల్లోకి మనం ప్రవేశించాలి, వాళ్లు ఎక్కడ నుండి నీళ్ళు తోడుకుంటారో అక్కడ నుండి నీళ్లు తోడుకొనే స్వేచ్ఛ ఉండాలి, వీటిని మేము సామాజిక హక్కులు అంటాము. వైస్రాయ్‌తో భుజం భుజం కలిపి నిలబడి రాజకీయ వ్యవహారాల బండిని లాగడం మన రాజకీయ హక్కు" అని జవాబిచ్చింది. ఒక చదువురాని మహిళ నుండి "రాజకీయ హక్కులు" అనే పదానికి ఇంత సరళమైన, సూటి నిర్వచనాన్ని తాను వింటానని అనుకోలేదు అని ఆ విలేఖరి రాశారు.

లిమీకు చాలా కఠినమైన శిక్ష విధించి ఉంటే, మీరు భారీగా జరినామా చెల్లించాల్సి వస్తే, క్షమాపణ చెప్పి జైలు నుండి తిరిగివచ్చేవారా?లి అని ప్రశ్నిస్తే "మనం ఇంటి గురించీ, కుటుంబాన్ని గురించీ పట్టించుకోకుండా ఇక్కడికి వచ్చినప్పుడు జరిమానా గురించో లేక భయంతోనో వెనుదిరిగేది ఉంటుందా? మా డిమాండ్లు నెరవేరకపోయినా సరే, హిందుస్థాన్ జైళ్లన్నీ నిండిపోయే వరకు మేము మా సత్యాగ్రహాన్ని కొనసాగిస్తాం. ఏమన్నా కానీ మహిళలమే ముందుంటాం. బానిసగా, అవమానకరంగా జీవించడం కంటే చావడం మేలు. మా ప్రాణాలను త్యాగం చేస్తాం కానీ మా హక్కులను సాధిస్తాం." అని జవాబిచ్చింది.

రేపటి సంచికలో

భాగ్యనగరం నుండి భద్రాచలం సగర సంఘం మహా పాదయాత్ర

- జెండా ఊపి ప్రారంభించిన సగర ప్రముఖులు
- ఇకనుంచి ప్రతి యేటా పట్టువస్త్రాలు సమర్పణ
- రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పది రోజుల పాటు కొనసాగనున్న యాత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 7(జనంసాక్షి):
భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రాంభమైంది. తమ కుల గురువైన భగీరథుని వంశస్థుడైన శ్రీరాము డి కళ్యాణ వేడుకకు తమ జాతి నుండే ఇకపై ప్రతి యేటా ఆనవాయితీగా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ట్లు ఆ సంఘం నాయకులు తెలి పారు. ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న సీతారాముల కల్యా ణానికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను ఆదివారం నగరంలోని కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసుల్లో దిలీపుడు, అంశుమంతుడు, భగీరథుడి అనంతరం దశరథుడు, శ్రీరాముడు ఇలా సగర వారసత్వం ముందు కు సాగిందని అలాంటి ఇక్ష్వాకుల వంశాంకురమైన శ్రీరాముడి కళ్యాణానికి ప్రతి యేటా ఇకపై సగర సంఘం ఆధ్వర్యంలో పట్టు పీతాంబరాలతో పాటు ముత్యాల తలంబ్రాలు పంపించే ఆనవాయితీకి సగర సంఘం శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. పది రోజుల పాటు సాగే ఈ పాదయాత్రలో ఎక్కడికి అక్కడ సగరులు పాల్గొని విజయవంతం చేస్తారని వివరించారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర మాట్లాడుతూ గతంలో సగర సంఘం ఆధ్వర్యంలో తాము అయోధ్య వరకు పాదయాత్ర చేసిన చరిత్ర ఉన్నదని, ఇప్పుడు భద్రాచలం వరకు కూడా ఇదే తరహా పాదయాత్ర తో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ముఖ్య సలహాదారులు ఆర్. బి ఆంజనేయులు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, నాయకులు పాల్గొన్నారు.

టిడీవోస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఖమ్మం, జనం సాక్షి : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ ఆఫీస్ నందు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, వేలాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

100శాతం ఓటింగ్ కోసమే అధికారుల ప్రయత్నం

నల్లగండ్లలో ఓటర్ అవగాహన స్వీప్ కార్యక్రమం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 7(జనంసాక్షి) :
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల కూరగాయల మార్కెట్ లో ఆదివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదేశాలతో ఓటర్ అవగాహ న స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలెక్టోరల్ పార్టిసిపియేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని 100% ఓటింగ్ జరగాలని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నాగమల్లేశ్వరి, లైసెన్స్ ఆఫీసర్ గోపాల్ రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, సానిటేషన్ సిబ్బంది మార్కెట్లోని అసోసియే షన్స్ వివిధ వర్గాలకు సంబంధించిన వాళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ముఖ్యంగా లో

పర్సంటేజ్ ఉన్న పోలింగ్ బూతులు ఉన్న ప్రాంతాలలో కార్యక్రమా ల్ని నిర్వహిస్తూ ఉన్నారని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటినుండి కూడా వివిధ ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ యువకులను, ఐటి ఉద్యోగస్తులను,సీనియర్ సిటిజన్స్, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ అన్ని వర్గాలను కలుపుకొని ఈ ఓటింగ్ పర్సంటేజ్‌ను పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

ఇఫ్తార్ విందు సోదర భవాని పెంపొందిస్తాయి

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

తాండూరు ఏప్రిల్ 7(జనంసాక్షి) :
పవిత్ర రంజాన్ మాసం 30 రోజులపాటు ముస్లిం సోదరులు కటోర దీక్షతో ఉపాస దీక్ష చేస్తారని ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపోందిస్తాయని చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.రంజాన్ మాసం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాండూరు క్లాసిక్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ , జడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, కాసాని వీరేష్, పంజుగుల శ్రీశైల రెడ్డి, పట్టణ అధ్యక్షులు నయూం అప్పు, సాయిపుర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, నర్శిరెడ్డి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీని మరింత పటిష్ట స్థితికి చేరుస్తాం : కొత్త కిషోర్ గౌడ్

మేడిపల్లి (జనం సాక్షి) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ని మరింత పటిష్ట స్థితి కి తీసుకొని వస్తాం అని ఎంపీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం అని బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ అన్నారు..బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరిక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఎల్లారెడ్డిగూడలో.. మహిళ మెడలో చైన్ స్నాచింగ్

బైక్‌పై వచ్చిన దుండగులు, 5 తులాల బంగారు గొలుసు అపహరణ

జవహర్ నగర్, ఏప్రిల్ 7, (జనం సాక్షి) : బస్టాండ్ నుంచి కూతురు ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న మహిళా మెడలో గొలుసును పల్సర్ బైక్‌పై వచ్చిన దుండగులు చోరికి పాల్పడ్డారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా రాజపేట మండలం రాయారావుపేట గ్రామానికి చెందిన సాయమ్మ(80) ఉప్పల్‌లో నివసిస్తున్న పెద్దకూతురు వద్దకు వెళ్ళి ఆమెను చూసి... ఎల్లారెడ్డిగూడలోని చిన్న కూతురు మధవిని కూడా చూసిపోదామని ఆటోలో వచ్చి బస్టాండ్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ వచ్చిన దుండగులు ఒకరు నడుచుకుంటూ వెళ్ళి సాయమ్మ మెడలోని 5తులాల బంగారు గొలుసును లాక్కొని ఇద్దరు పారిపోయారు. ఆమె తెరుకుని చూసుకునేలోపే దుండగులు పరారయ్యారు. కూతురుని చూసిపోదామని అనుకుని వస్తుంటే గొలుసు దొంగలు చోరీ చేయడంతో బాధితురాలు లబోదిబోమంటూ బోరుమంది. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ప్రారంభం కానున్న రత్నదీప్‌లో అగ్నిప్రమాదం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :
గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ లో ఆదివారం ఉదయం ప్రమాదం జరిగింది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న సూపర్ మార్కెట్ కు

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
08 ఏప్రిల్ 2024
తెలంగాణ

తీరు మారని ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు కార్యాలయం

- పబ్లిక్ సర్వెంట్లా..? దిగొచ్చిన బ్రహ్మ పుత్రులా..?
- ఖమ్మంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్-1 అలసత్వం
- ధ్రువీకరణ పత్రాల జారీలో వల్లమాలిన జాప్యం

ఖమ్మంజిల్లా బ్యూరో, ఏప్రిల్7 (జనంసాక్షి):
ఆ సీటు మహిమో ఏమో.! గతంలో పని చేసిన ఒక రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుర్చీలో కూర్చుని సిగరెట్ అంటించేవాడు.. సర్టిఫికెట్ కోసం వచ్చిన అర్జీదారుల మొఖాలపైనే కాగితాలు విసిరేసేవాడు.. విధి ఎవరినీ వదిలిపెట్టదని అప్పట్లో ఆయనకు తెలియదు పాపం.! కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే విధి వంచితుడై, కాల గర్భంలో కలిసిపోయాడు.. జిల్లా కేంద్రంలోని ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు కార్యాలయంలో ఆర్ ఐ -1 సీటు మహిమ ఇదే కాబోలు.!! ఆ సీటులో ప్రస్తుతం కూర్చున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ కూడా అదే తీరున అర్జీదారులను సకల ఇబ్బందులు పెడుతున్నాడు. జిల్లా కేంద్రం కావడంతో అనేక రకాల అవసరాల కోసం సర్టిఫికెట్ లు అవసరమై అవసరార్థులు వస్తుంటారు. ఇలా వచ్చే వారికి సర్టిఫికెట్ లు జారీ చేయడంలో ఆర్ ఐ -1 కీలక పాత్ర పోషిస్తారు. ఇద్దరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లలో ఆర్ ఐ -1 కే ఎక్కువ బాధ్యతలు కట్టబెట్టారు. అయితే పనుల మీద వచ్చే వారికి సమయానికి సర్టిఫికెట్స్ జారీ చేసిన ఆర్ ఐలను ఇప్పటికీ జనం తలచుకుంటున్నారు. కానీ నానా ఇబ్బందులు పెట్టె వారు మాత్రం చరిత్రలో అపకీర్తిని మూటగట్టుకున్నారు. ఇది జిల్లా కేంద్రంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం చరిత్ర.వారి పిల్లలకూ ఈ సమస్య వస్తే తెలిసేది. ధ్రువీకరణ పత్రాల జారీలో రెవెన్యూ ఇన్స్పెక్టర్-1, సిబ్బంది వల్లమాలిన జాప్యం చేస్తున్నారు. ఇది అక్కడికి కాళ్ళు అరిగేలా తిరిగే జనం మాట. ఇలా తిరిగి, తిరిగి చాలా మంది "ఇదేం అధికారిరా బాబూ.." అంటూ ఆవేదనతో శపనార్థాలు పెట్టడం మినహా ఏమీ చేయలేకపోతున్నారు. సామాన్యుడు తహసీల్దారు కార్యాలయం మెట్లు ఎక్కాలంటేనే భయపడుతున్న దుస్థితి నెలకొంది. దరఖాస్తు దారులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు కోసం కార్యాలయం చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ధ్రువ పత్రాలు మంజూరు కావడంలేదని విసిగిపోతున్నారు. కులం సర్టిఫికెట్ అప్లై చేసి నెల అవుతున్న, అన్ని పత్రాలు సరిగా ఉన్న, ఎదో ఒకటి లేదు అని సాకు చెప్పి ఇవ్వకపోవడం రెవెన్యూ ఇన్స్పెక్టర్-1 తీరుగా మారింది. ఇది ఆర్ ఐ 1పై విమర్శల వర్షం కురిపిస్తోంది. కార్యాలయం లో ఇచ్చిన పత్రాలు సిబ్బంది నిర్లక్ష్యంతో పడేస్తున్న వైనం వారి లెక్కలేని తనానికి నిదర్శనంగా మారింది. సంబంధిత పత్రాలు పోగొట్టి మళ్ళి, మళ్ళి కాళ్ళు అరిగేలా తిప్పుకుంటున్నారు. ఇదేమని కార్యాలయ సిబ్బందిని దరఖాస్తు దారులు అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి ఇవ్వనట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్-1 తీరు విమర్శలు పాలవుతుంది. దరఖాస్తు ఇచ్చిన నెల గడిచినా కులం సర్టిఫికెట్ జారీ చెయ్యలేదని, అడగడానికి వెళ్లిన దరఖాస్తుదాల తాలూకా వారిని రెవెన్యూ ఇన్స్పెక్టర్-1 "నా ఆఫీస్ రూమ్ లో నుంచి బయటికి వెళ్లి మాట్లాడండి.." అని దరఖాస్తుదారులనితో మాట్లాడటం అతని నిర్లక్షపు తీరును తెలియజేస్తుంది. ఇలానే మరెన్నో కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్-1 నిర్లక్ష్యం వహిస్తునన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సర్టిఫికెట్లు ఇప్పించవలసిందిగా బాదిత దరఖాస్తుదారులు వేడుకుంటున్నారు.వీరి ప్రవర్తన,పనితీరుపై కొంతమంది ఎకంగా జిల్లా కలక్టర్ను కలిసి తమ గొడు వినిపించటానికి సిద్ధమౌతున్నట్లు సమాచారం.

కమ్యూనిస్టులకు అధ్యయనం ఆచరణ తప్పనిసరి..

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 07(జనంసాక్షి) :
కమ్యూనిస్టులు తమ జీవిత కాలాల్లో నిరంతరం అధ్యయనం చేస్తూనే ఆచరణ జోడించడం వల్ల ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని మాజీ టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. మనోహర్ రాజు పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ రాయల రవికుమార్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం లేని ఆచరణ, ఆచరణ లేని అధ్యయనం లక్ష్యం లేనిదని సమస్యలు పరిష్కరించుకునే దృష్టితో శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం కోసం గ్రంథాలను అధ్యయనం చేయడం మార్క్సిస్టు దృక్పథమన్నారు. విప్లవకారులకు గమ్యం పట్ల ఉండవలసిన పట్టుదల ఆ పట్టుదలకు పునాదిగా ఉండే రాజకీయ సైద్ధాంతిక అవగాహన పెంపొందించుకోవడం అవసరమన్నారు. సమాజ మార్పు కోరుకునే కమ్యూనిస్టులు బాధ్యతాయుతమైనటువంటి అధ్యయనం పట్ల దృష్టి సారించాలన్నారు. సమాజంలో జాతీయంగా, అంతర్జాతీయంగా రోజురోజుకు జరుగుతున్న పరిస్థితుల్ని చైతన్యవంతంగా, శాస్త్రీయంగా అధ్యయనం చేస్తూ భౌతిక వాస్తవాలతో ముందుకెళ్లాల్సిన అవసరాన్ని మార్క్సిస్టు మహోపాధ్యాయులు బోధించిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలన్నారు. కార్యకర్తలు, నాయకులు అధ్యయనం పట్ల వహిస్తున్న అశ్రద్ధలు తప్పుడు పద్ధతులను తెలుసుకొని క్రమ పద్ధతిలో చదవడం, అర్థం చేసుకోవడం మార్క్సిజం మౌలిక అంశాలతో, అవగాహనతో ముందుకెళ్లడం అలవర్చుకోవాలన్నారు. ఈ స్టడీ సర్కిల్ లో స్టడీ సర్కిల్ నిర్వహణ కమిటీ సభ్యులు టి .ఝాన్సీ,కొల్లేటి నాగేశ్వరరావు, ఏ రామారావు పుసులూరి నాగేశ్వరరావు, మాస్ లైన్ డివిజన్ నాయకులు శోభ, ఆవుల మంగతాయి, కే శ్రీనివాస్, లక్ష్మణ్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల.అజాద్ , పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యోగానందం, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో

క్రికెట్ టోర్నమెంట్

దమ్మపేట ఏప్రిల్ 7 (జనంసాక్షి):
దమ్మపేట మండలం అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, అప్పారావు,దిలీప్ మెమోరియల్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కీ"శే సోయం దిలీప్ తల్లితండ్రులు సులేమాన్,మంగా,కీ"శే గాజుల అప్పారావు కుమారుడు పవన్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నీలో మొదటి మ్యాచ్ ను నాగుపల్లి,మందలపల్లి టీమ్ లకి నిర్వహించారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా అశ్వారావు పేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ తనయుడు శ్రీకాంత్, దమ్మపేట మండల జడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు,ఎంపీపీ సోయం ప్రసాద్, బొల్లికొండ నాగేశ్వరరావు, పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, గోపి శాస్త్రి,రాధాకృష్ణ,వాడే వెంకట్రావ్,కాక వెంకటేశ్వరావు,వాసం శ్రీను, గంగరాజు, రాము, టోర్నమెంట్ నిర్వాహకులు అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు క్రీడాకారులు, క్రీడాభిమానులు,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మోదీనిఓడిద్దాం - దేశాన్నిరక్షిద్దాం!

ఆమ్ఆద్మీపార్టీ సామూహిక సత్యాగ్రహం లో వక్తల ఉద్ఘాటన..

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :
అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోదీని ఓడించి, దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు.ఆదివారం ఆమ్ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్ణాచౌక్ లో జరిగిన సామూహిక సత్యాగ్రహ దీక్షల లో పాల్గొని వివిధ పార్టీల నేతలు మోదీ నిరంకుశ పాలన పై ధ్వజ ముంచెత్తారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రకటన రాగానే కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం , బిజేపి కుట్రపూరిత రాజకీయాలు కు నిదర్శనం అన్నారు.కేజ్రీవాల్ చరిస్మాకు బయపడే లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కు తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి కేజ్రీవాల్ ను అక్రమంగా నిర్బంధం లో ఉంచారన్నారు.దేశానికి అప్రతిష్ట కూడగట్టి మోదీ ఇలాంటి అప్రజాస్వామిక విదానాలు అవలంబిస్తున్నాడని ఈ ఎన్ని కల్లో ఇండియా కూటమి ని ప్రజలు బలపర్చాలని కోరారు.కేజ్రీవాల్ ను వెంటనేవిడుదల చేసి తప్పు సరిదిద్దు కోవాలనిబిజేపిని హెచ్చరించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ ఆమ్ఆద్మీపార్టీ, కేజ్రీవాల్ ప్రతిష్ట ను దెబ్బతీయడానికే కేజ్రీవాల్ పై అక్రమ కేసు మోపారని అన్నారు.కేజ్రీవాల్ రాజకీయ ప్రత్యర్ధిగా రాజీలేని పోరాటం మోదీపై చేయబట్టే ఇండియా కూటమి తరపున స్టార్ క్యాంపెయిన్ చేయకుండా కేజ్రీవాల్ ను నిర్బందించారని విమర్శించారు.స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థల ను తమ అక్రమ వసూళ్లు కు రౌడీ గ్యాంగ్ గా వినియోగించుతున్నతీరు, ఎలెక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరం అయిన సంకేతాలు కనబడుతున్నాయని అన్నారు .ప్రజలు పోరాటం ద్వారా నే నియంతలనుండి రాజ్యాంగం, సంస్థలు,చట్టాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ కేజ్రీవాల్ ను జైలులో పెట్టగలిగే ఆరే కాని ఆయన భావజాలం నుండి తప్పించుకోలేరని అన్నారు.కేజ్రీవాల్ విడుదల అయ్యే వరకు,మోదీనిగద్దెదించేవరకు తమపోరాటం కొనసాగుతోంది అన్నారు.తెలంగాణా జనం సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ విదానాలు అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు సంఘటితమై ప్రజాస్వామ్య రక్షణకై ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి ని బలోపేతం చేసి మోదీ నిరంకుశ పాలన అంతం చేయాలని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని,ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక సత్యాగ్రహం దీక్షల్లో ఆమ్ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు,ప్రదాన కార్యదర్శి గంధం పుల్లయ్య, ఉపాధ్యక్షుడు వసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, కొత్తగూడెం -భద్రాద్రి జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర, నాగేంద్ర బాబు, సంగమేశ్వర ప్రసాద్ తదితరులు ఆప్ దీక్షలలో ప్రసంగించారు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్రశ్రీకాంత్,టిజేయస్ జిల్లా ప్రదానం కార్యదర్శి యస్కే సర్ధార్, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాస్ రావు,కార్మిక నాయకులు మందావెంకటేశ్వర్లు తదితరులు శిబిరం లో పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.బిఆర్యస్ నేత నామ నాగేశ్వరరావు పోన్ ద్వారా నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు.దీక్షలో పాల్గొన్న వాలెంటీర్లు" రఘుపతి రాఘవ రాజారాం,పతిత పావన సీతారాం!సబ్కోసమ్మతి దేబగువాన్,ఈశ్వర్ అల్లాతేరేనాం"అంటూ చప్పట్లతో దీక్ష కొనసాగించారు.

ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :
ఖమ్మం నగరంలో రోజు రోజుకు కొత్త, పాత వాహనాలపైన ఫైనాన్స్ చేస్తున్న కంపెనీల ఆగడాలు మితి మీరిపోతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్లు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లోకల్ ఆటోలలో ప్రయాణం చేయాలంటే కూలి, నాలి చేసుకొని సంపాదించుకున్న 100, 200 రూపాయలు కూడా సరిపోని పరిస్థితుల్లో సాధారణ ప్రజలు ఏదో ఒక చిన్న పాటి మోటార్ సైకిల్ కొనుక్కుని జీవనం కొనసాగించాలని, సెకండ్ హ్యాండ్ వాహనాల షోరూంలను ఆశ్రయిస్తూ ఫైనాన్స్లో వాహనం తీసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో నెలసరి వాయిదాలు (ఈఎంఐలు) సరిగ్గా కట్టడం లేదని కస్టమర్లపైన ఫైనాన్స్ కంపెనీలు దురుసుగా ప్రవర్తించడం, అనేక రీతుల్లో దౌర్జన్యం చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగరంలో పుట్ట గొడుగుల్లా ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయని ఆరోపించారు. అనుమతులు లేనటువంటి ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పొట్ట చేత పట్టుకొని బ్రతుకుదెరువు కోసం ఖమ్మం పట్టణ వచ్చిన వినయ్ అనే ఉత్తర ప్రదేశ్ కార్మికుడు మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని, దీనిని హత్యగా పరిగణించి రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా హత్య నేరం కింద సంబంధిత ఫైనాన్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రికవరీ ఏజెంట్ల పైన కేసు నమోదు చేయాలని, చనిపోయిన వినయ్ కుటుంబానికి 20లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుమతులు లేని ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

తాగునీటి సమస్యలు రాకుండా చుడండి జిల్లా పరిషత్ చైర్మన్

నల్గొండటౌన్, ఏప్రిల్ 06(జనంసాక్షి):
నల్గొండ జిల్లాలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యం విద్యపై పలు శాఖల అధికారులతో సమీక్ష వాడేవేడిగా జరిగింది. వేసవికాలం అధిక ఉష్ణోగ్రతల దృశ్య అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. పట్టణ ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలతో కూడిన అభ్యర్థుల వ్యక్తి గత ప్రచార పోస్టర్లును విడుదల చేయరాదు జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల వ్యక్తి గత తప్పుడు ప్రచారాలతో పోస్టర్లను విడుదల చేయరాదని జిల్లా ఎస్పి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థుల తమ ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్ లు అభ్యర్థుల ముఖం పేర్లు మరియు ప్రింటర్ మరియు పబ్లిషర్ చిరునామాలు లేనివి ముద్రించడం లేదా ప్రచురించటం వంటివి చేయకూడదని అన్నారు.ఎవరైన పై ఉల్లంఘిస్తే అదికమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం సెక్షన్ 188,171జి ఐపీసీ, 127ఏ అఫ్ ది రిప్రెసెంటేషన్ అఫ్ ది పీపుల్ యాక్ట్, 1951 మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన క్రింద ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేయబడతాయి అని అన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

గ్రీవేన్స్ డే కార్యక్రమాన్ని రద్దు

జిల్లా ఎస్పి చందన దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 07(జనంసాక్షి):
ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు అనగా జూన్ 6,2024 వరకు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు ప్రతి సోమవారం వినతులను సమర్పించేందుకు జిల్లా కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకు ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు.ఆదివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచుటకు తీసుకోవాల్సిన చర్యలపై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య నమోదు తగ్గిపోతుందని, రాబోయే కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యే విద్యార్థుల సంఖ్య జీరో స్థాయికి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు ,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.సూర్యాపేట జిల్లాలో 2023- 24 డైస్ గణాంకాల ప్రకారం ఒకటి నుంచి ఐదు తరగతులు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో 23000 కాగా ప్రవేట్ పాఠశాలలో 36వేల మంది విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ఆందోళనకరంగా పడిపోతుందని, ప్రస్తుతం ఉన్న వసతులు, టీచర్లతోనే ఎన్రోల్మెంట్ పెంచుకునే అవకాశాలను ఆలోచించాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి కనీస సంఖ్య ఉన్నప్పుడే విద్యార్థుల్లో అభ్యసన ప్రక్రియ మెరుగ్గా ఉంటుందని, ప్రతి తరగతికి కనీస సంఖ్య 15 ఉండాలని సూచించారు.ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులు ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి తరగతి ఒక గది తరగతికి ఒక టీచర్, ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేయాలనే డిమాండ్ ను ప్రజల నుండి వచ్చే విధంగా చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను అవసరమున్న చోట ఉన్నత పాఠశాలలుగా అప్డేట్ చేయాలి అవసరం లేని వాటిని ప్రాథమిక పాఠశాలలను డీగ్రేడ్ చేయాలని సూచించారు.50 లోపు విద్యార్థులు ఉన్నత పాఠశాలల ఆవాస గ్రామంలో ఆరు నుంచి పది తరగతరులు చదివే పిల్లల సంఖ్య 75కి లోపు ఉండి మూడు కిలోమీటర్ల దూరంలో మరొక ఉన్నత పాఠశాల ఉన్నట్లయితే ఆ పాఠశాలల్ని కొనసాగించాలా లేదా ఆలోచించాలని తెలియజేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెడతామని తెలియచేశారని ,కానీ కొత్త పాఠశాలలు అవసరం లేదని ఉన్నటువంటి పాఠశాలలను హేతుబద్ధీకరణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏ మంగా ,పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, అరుణభారతి, జిల్లా కార్యదర్శులు ఆర్.దామోదర్, బి.పాపిరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, వి.రమేష్, ఎన్.సాంబయ్య, డి.లాలు, ఆర్. శ్రీను, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రిన్సిపాల్ ,ఆఫీస్ బేరర్స్, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ

ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 07 (జనంసాక్షి) :
ఈ రోజు ఖమ్మం పట్టణం లో గల మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి సైదులు కలసి తమ సిబ్బంది తో ఆకస్మికంగా తనిఖీలు చేసి ఆలోపతిక చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు వక్కటే ఆపరేషన్ తీయేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం స్టీరిల్జైషన్ బయట ఉండటం, వ్యాధులు సోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎం టీ పి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుందడం, ఈ ఎస్ ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటి ని గుర్తించి ఆసుపత్రి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించి, ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయం లకు వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ చేశారు. అల్లోపతి క్ చట్టం నిబంధనలు పాటించక ఆసుపత్రి ని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్ లు పాల్గొన్నారు.

తండ్రికి దహన సంస్కారాలు చేసిన ముగ్గురు కూతుళ్లు..

కుమార్తెల ఔదార్యంతో గ్రామస్తుల కన్నీటి హర్షం..

మధిర ఆర్.సి, ఏప్రిల్7(జనంసాక్షి)
మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బొమ్మెన పెద్ద వెంకటేశ్వర్లుకు తన ముగ్గురు కుమార్తెలైన చిలువేరు పూర్ణమ్మ , పొరల లక్ష్మి, తిగుళ్ల జ్యోతి కర్మకాండలను నిర్వహించారు.బొమ్మెన పెద్ద వెంకటేశ్వర్లుకు కొడుకులు లేకపోవడంతో ముగ్గురు కుమార్తెలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో గ్రామంలో ఇలాంటి సంఘటనలు లేనందున ఈ ఘటన చూసి గ్రామస్తులు కంట తడి పెట్టుకున్నారు. గతంలో అక్కడెక్కడ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఆశ్చర్యపడేవారు. తల్లిదండ్రులకు వారసులుగా మగ పిల్లల మాత్రమే కర్మకాండలు నిర్వహించాలనే సిద్ధాంతం ఉండేది. కానీ నేడు మగ పిల్లలు లేని చోట ఆడపిల్లలు వారి తల్లిదండ్రులకు తామే కొరివి పెట్టి కర్మకాండలు నిర్వహిస్తున్నారు. ఇది మారుతున్న సమాజానికి ప్రతీక అని ప్రజలు తమ భావం వ్యక్తం చేస్తున్నారు.

బంగారం భగభగలు

ధరల్లో ఒక్కసారిగా భారీ పెరుగుదలకు కారణమేంటి?

జనంసాక్షి: దేశంలో రోజు రోజుకి పెరుగుతున్న బంగారం ధరలు పసిడి ప్రియులను భయపెట్టేస్తున్నా యి. గత వారం రోజులుగా పరుగులు పెడుతున్న బంగారం ధరలు ఈ రోజు మళ్ళీ తారాజువ్వలా పైకి లేశాయి. నేడు దేశంలో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయనే వివరాలు ఈ కథనంలో చూసేద్దాం.. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఈ రోజు ఒక తులం బంగారం ధరలు రూ. 65500 (22 క్యారెట్స్), రూ.71440 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్న స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు ఈ రోజు రూ. 1200, రూ. 1310 వరకు పెరిగింది. చెన్నైలో ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం

ధరలు 1200 రూపాయలు, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు 1310 రూపాయలు పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ. 65500 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ. 71440 (24 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం ఢిల్లీలో కూడా నేడు బంగారం ధరలు భారీగానే పెరిగాయి. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధరలు 65500 రూపాయలు.. 24 క్యారెట్ల ధర 71440 రూపాయలకు చేరింది. నిన్న కొంత తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు ఈ రోజు ఏకంగా రూ. 1200, రూ. 1310 పెరిగింది. బంగారం ధరలు మాత్రమే కాకుండా..

వెండి ధరలు కూడా..

వెండి ధరలు కూడా అమాంతం పెరుగుతూనే ఉన్నాయి. ఏప్రిల్ 6న వెండి ధర ఒక్కసారిగా రూ. 1800 పెరిగి రూ. 83500 (కేజీ) వద్ద నిలిచింది. రాబోయే రోజుల్లో బంగారం వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



భారత్ భేష్..

- ప్రభుత్వం ప్రజలను నడిపిస్తున్న తీరు అమోఘం
- ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడి ప్రశంసలు

జనంసాక్షి: పేదరిక నిర్మూలన, కోట్లాది మంది ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంలో భారత్ పనితీరు అద్భుతమని ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డేనిస్ ఫ్రాన్సిస్ కొనియాడారు. అందుకోసం డిజిటలైజేషన్‌ను సమర్థంగా వినియోగించుకుంటోందని తెలిపారు. ఫోన్ లాంటి ఒక డివైజ్, డిజిటలైజేషన్ మోడల్‌తోనే ఇది సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఉత్పాదకతను పెంచడం, ఖర్చును తగ్గించడం, ఆర్థిక వ్యవస్థను సమర్థంగా మార్చడంలో డిజిటలీకరణ తోడ్పాటునందిస్తుందని వివరించారు. జనవరి 22-26 మధ్య ఫ్రాన్సిస్ భారత్‌లో పర్యటించారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. జైపుర్, ముంబయిలో పర్యటించారు. పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మేధోసంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశీలించిన అంశాలను ఆధారం చేసుకొని డిజిటలైజేషన్ వినియోగంతో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రశంసించారు

ఫిన్‌ఫ్లూయెన్సర్‌కు సెబీ వాత

రూ.12 కోట్లు చెల్లించాలంటూ నోటీసులు

న్యూఢిల్లీ: ప్రముఖ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ (ఫిన్‌ఫ్లూయెన్సర్) రవీంద్ర బాలుకు సెబీ భారీ షాకిచ్చింది. స్టాక్ మార్కెట్ పేరుతో అక్రమంగా సంపాదించిన మొత్తం రూ.12 కోట్లను తిరిగి చెల్లించాలని ఆదేశించింది ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్‌లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఆ ప్రచారాన్ని నమ్మి పలువురు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి భారీగా నష్టపోతున్నారు. ఇదే అంశంపై మార్కెట్ నియంత్రణ మండలి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ తరుణంలో మార్కెట్ రెగ్యులేటర్ నిబంధనల్ని అతిక్రమించిన సంస్థలు, వ్యక్తులపై సెబీ కొరడా ఝుళిపిస్తోంది. ఈ నేపథ్యంలో రవీంద్ర భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రవీంద్ర బాలుకు సెబీ నోటీసులు అందించింది. రవీంద్రబాలు,తన భార్య శుభాంగి భారతితో కలిసి 2016 నుంచి భారతి షేర్ మార్కెట్ పేరుతో వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు.

సీనియర్లకు 20% మేర వేతన పెంపు

దిల్లీ: సీనియర్ స్థాయి ఉద్యోగులకు ఈ ఏడాది సగటున 20 శాతం మేర వేతన పెంపు ఉండొచ్చని తెలుస్తోంది. దేశ ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉండడంతో.. కంపెనీలు వినూత్నతపై దృష్టి కేంద్రీకరిస్తుండడమే ఇందుకు దోహదం చేయగలదని మైఖేల్ పేజ్ ఇండియా శాలరీ గైడ్ 2024 అంటోంది. బీఎఫ్ ఎస్ఐ, ఇంజినీరింగ్-తయారీ, ఫైనాన్స్-అకౌంటింగ్, ఆరోగ్య సంరక్షణ-లైఫ్‌సైన్సెస్, మానవ వనరులు, లీగల్, టెక్నాలజీ తదితర రంగాలపై సర్వే చేసిన ఈ నివేదిక ప్రకారం..సంప్రదాయ పరిశ్రమల్లోనూ నియామకాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా తయారీ, కార్యకలాపాల్లోని ఉద్యోగులకు అధిక గిరాకీ కనిపిస్తోంది. డేటా అనలిటిక్స్, జనరేటివ్ ఏఐ, మెషీన్ లెర్నింగ్ వంటి రంగాల్లో నైపుణ్యం ఉన్న వృత్తినిపుణులు పెరగాల్సిన అవసరం ఉంది.

కొత్త కాంట్రాక్టుకు అంతా ఒకే..

- 98% పైలెట్లు అంగీకరిస్తూ సంతకాలు చేశారు
- వారం రోజుల్లో ఊపందుకోనున్న కార్యకలాపాలు
- విస్తారా సీఈఓ వినోద్ కన్నన్ వెల్లడి

దిల్లీ: ఈ నెలలో ముఖ్యంగా ఈ వారం చివరకు సంస్థ కార్యకలాపాలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విస్తారా సీఈఓ వినోద్ కన్నన్ వెల్లడించారు. 98 శాతానికి పైగా పైలెట్లు కొత్త కాంట్రాక్టుపై సుముఖంగా ఉన్నారని, ఈ మేరకు వారు సంతకాలు కూడా చేశారని శనివారం ఆయన వెల్లడించారు. గత వారంలో విస్తారా సిబ్బంది అందుబాటులో లేక విమాన సర్వీసుల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఎక్కువ మంది పైలెట్లు కొత్త కాంట్రాక్టుకు వ్యతిరేకంగా సెలవులో వెళ్లడమే ఇందుకు కారణం. గత 3 రోజులుగా పరిస్థితి కొంత మెరుగైందని సీఈఓ తెలిపారు. కొత్త కాంట్రాక్టుపై కొంతమంది పైలెట్లకు ఆందోళనలు, ప్రశ్నలు ఉన్నా యని, వాటిని పరిష్కరిస్తామని స్పష్టత ఇవ్వడంతో వా రంతా సంతకాలు చేశారని పేర్కొన్నారు. దీంతో విమాన సర్వీసులు యథావిధిగా నడుస్తాయని వివరిం చారు. విస్తారాలో సుమారు 1,000 మంది పైలెట్లు పని చేస్తుండగా, 98 శాతానికిపైగా పైలెట్లు కొత్త కాంట్రాక్టుకు ఆమోదం తెలిపారని వెల్లడించారు.

బిగిపోనున్న బోయింగ్ సీఈవో

- భారీ మొత్తంలో రిటైర్మెంట్ చెల్లింపులు
- రూ.366 కోట్లు అందించనున్న కంపెనీ

న్యూఢిల్లీ: బోయింగ్ సీఈవో డేవిడ్ కాల్హౌన్ భారీ మొత్తంలో రిటైర్మెంట్ చెల్లింపులు పొందనున్నారు. ఈ ఏడాది చివరి నాటికి పదవి నుంచి వైదొలగనున్న ఆయన రిటైర్మెంట్ చెల్లింపుల కింద 44 మిలియన్ డాలర్లు (సుమారు రూ.366 కోట్లు) అందుకునే అవకాశం ఉందని రాయిటర్స్ నివేదించింది. డేవిడ్ కాల్హౌన్ 2023 సంవత్సరానికి 33 మిలియన్ డాలర్ల (సుమారు రూ.274 కోట్లు) వేతన పరి హారాన్ని అందుకున్నారు. దాదాపుగా అదంతా స్టాక్ అవార్డ్స్‌లో ఉంది. అయితే జనవరిలో గాల్లో ఉన్న బోయింగ్ విమానం డోర్ ప్యానెల్ ఊడిపడిన ఘటన తర్వాత బోయింగ్ షేర్ ధర తగ్గిపోయింది. దీంతో ఈ సంవత్సరం ఆయన స్టాక్ చెల్లింపు దాదాపు నాలుగింట ఒక వంతు తగ్గుతుంది. ఈ ఘటన తర్వాత 2023 సంవత్సరానికి సీ ఈవో డేవిడ్ కాల్హౌన్ బోనస్‌ను తిరస్కరించినట్లు కంపెనీ తెలిపింది. ఘటనకు సంబంధించి బోయింగ్ దాని తయారీ నాణ్యత, భద్రతపై పలు విచారణలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఈ సంవత్సరం చివరిలో తాను పదవి నుంచి వైదొలు గుతానని కాల్హౌన్ ఈ నెలలో ప్రకటించారు.

బెంగళూరు ట్రక్కులకు భలే గిరాకీ

1000 యూనిట్ల భారీ ఆర్డర్ దక్కించుకున్న స్టార్టప్

ఎలక్ట్రిక్ ట్రక్కులు తయారు చేసే బెంగళూరు ఆధారిత స్టార్టప్ ట్రెసా మోటార్స్ లాజిస్టిక్స్ కంపెనీ భారీ ఆర్డర్ దక్కించుకుంది. జేఎఫ్‌కే ట్రాన్స్‌పోర్టర్స్ నుండి 1,000 ట్రక్కుల కోసం ప్రీ-ఆర్డర్‌ను పొందింది. ఈ కంపెనీ మోడల్ 0.1ని అందిస్తోంది. దీన్ని గతేడాది జూలైలో ఆవిష్కరించింది. ట్రెసా కంపెనీ 18ు-55ు స్థూల వాహన బరువు విభాగంలోనూ ఎలక్ట్రిక్ ట్రక్కులను అభివృద్ధి చేస్తోంది. ట్రెసా ట్రక్కులు ప్రస్తుతం 300 బ్యాటరీ ప్యాక్, 24,000 మోటరును కలిగి ఉన్నాయి. ఇవి 15 నిమిషాల్లో 10 నుంచి 80 శాతం ఛార్జీకి సపోర్ట్ చేస్తాయి. 120 గరిష్ట వేగాన్ని ఇస్తాయి. ఈ ఎలక్ట్రిక్ ట్రక్కులు ఒక్కసారి పూర్తి ఛార్జ్‌తో ఎంత రేంజ్ ఇస్తాయన్నది కంపెనీ వెల్లడించలేదు."మేము ఈ స్థితికి చేరుకోవడానికి చాలా సంవత్సరాలు కష్టపడ్డాం. ఇంకా ఇది ప్రారంభం మాత్రమే. జేఎఫ్‌కే ట్రాన్స్‌పోర్టర్స్ వంటి ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీలు ముందుకు రావడం మరియు మాపై విశ్వాసం ఉంచడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని ట్రెసా మోటర్స్ సీఈవో రోహణ్ శ్రవణ్ పేర్కొన్నారు. ట్రెసా మోటార్స్ అధునాతన ట్రక్కులను తమ ఫ్లీట్‌లో చేర్చడం ద్వారా కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించే తమ లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తున్నామని అన్నారు.

ఆకస్ కూటమిలోకి జపాన్..?

చైనాకు చేదు కబురు..

జనంసాక్షి: దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌ను కట్టడి చేసేందుకు జపాన్ కీలక అడుగు వేయనుందని నివేదికలు వస్తున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా నౌకాదళానికి కీలకమైన అణుశక్తి సబ్‌మెరైన్ల తయారీ ఒప్పందమైన ఆకస్‌ను విస్తరించి దానిలోకి జపాన్‌ను కూడా తీసుకొనే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఫైనాన్షిల్ టైమ్స్ కథనంలో పేర్కొంది. త్వరలోనే దీనిపై చర్చలు మొదలుకానున్నట్లు తెలుస్తోంది. అమెరికానే ఈ దిశగా చర్యలు ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ కూటమి కృత్రిమ మేధ, డ్రోన్లు, డీప్‌స్పేస్ రాడార్ల సాయంతో చైనాపై ఎల్లవేళలా నిఘా ఉంచే అవకాశం ఉందని గతంలో ప్రచారం జరిగింది. ఆకస్ కూటమిలోని రక్షణ మంత్రులు నేడు బేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఒప్పందంలోని పిల్లర్-2ను బలోపేతం చేయడంపై ప్రకటన చేయనున్నారనే ప్రచారం జరుగుతోంది. దీని కింద సభ్యదేశాల్లో క్వాంటమ్‌కంప్యూటింగ్, జలగర్భ, హైపర్‌సోనిక్ టెక్నాలజీ, కృత్రిమ మేధ-సైబర్ సాంకేతికను అభివృద్ధి చేయనున్నారు. ఇక ఈ ఒప్పందంలో మొదటి పిల్లర్ కింద ఆస్ట్రేలియాకు అణుశక్తి సబ్‌మెరైన్లు అందించనున్నారు. ఇక చైనాను కట్టడి చేయాలంటే టోక్యో ఈ కూటమిలోకి రావాలనే బలమైన వాదన ఉంది. అప్పుడే తైవాన్‌పై ఒక వేళ చైనా దాడి చేస్తే కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందని జపాన్ మాజీ ప్రధాని టారో అసో పేర్కొన్నారు.

దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌కు చుక్కెదురు

పోటీగా రంగంలోకి డ్రాగన్ కాంబాట్ పెట్రోల్స్

జనంసాక్షి: దక్షిణ చైనా సముద్రంలో ఆదివారం డ్రాగన్ కాంబాట్ పెట్రోల్స్ నిర్వహించింది. అమెరికా, ఫిలిప్పీన్స్, జపాన్, ఆస్ట్రేలియా సంయుక్త విన్యాసాలు ప్రారంభిం చన రోజే ఈ చర్యకు దిగడం గమనార్హం. చైనా కవ్వింపుల నేపథ్యంలో తమ దళాలు సంయుక్త విన్యాసాలు చేస్తాయని నాలుగు దేశాల డిఫెన్స్ ఛీఫ్‌లు శనివారం ప్రకటించారు. వెంటనే పీఎల్ఏ సదరన్ థియేటర్ కమాండ్ దీనికి స్పందించింది. తమ నౌకా, వైమానిక దళాలు కూడా దక్షిణ చైనా సముద్రంలో కాంబాట్ పెట్రోల్స్ నిర్వహిస్తాయిని ప్రకటించారు. కాకపోతే ఏ విన్యాసాలు చేస్తుందో మాత్రం వెల్లడించలేదు. మరోవైపు జపాన్, ఫిలిప్పీన్స్ దేశాది నేతలతో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భేటీ కావడానికి కొన్ని రోజుల ముందే ఈ పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఫి లిప్పీన్స్‌ను రక్షించడానికి తాము కట్టుబడి ఉన్నామని కొన్నాళ్ల క్రితమే అమెరికా చెప్పిన విషయం తెలిసింది. దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనని ఇప్పటికే డ్రా గన్ ప్రకటించుకొంది. దీనిని ఆ ప్రాంతంలోని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత గురువారం కూడా ఫిలిప్పీన్స్ నౌకతో చైనా కోస్టుగార్డ్ ఘర్షణకు ది గింది. మనీలా దళాలే తమను కవ్విస్తున్నాయని, అక్ర మంగా తమ జలాల్లోకి చొరబడుతున్నాయని చైనా ఆరోపించింది. ఏదీ ఏమైనా ఈ పరిణామంతో చైనాకు

బీఆర్ఎస్‌కు మరో షాక్

ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈయన చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు వచ్చిన ఏకైక ఎమ్మెల్యే కూడా చేజారినట్లు అయింది. దీంతో అక్కడ బీఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయింది. తెల్లం వెంకట్రావు భద్రాచలం ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చేవారు. అప్పుడే ఆయన పార్టీ మారుతారనే సంకేతాలు వచ్చాయి. కానీ వాటన్నింటిని ఆయన కొట్టిపడేశారు. ఆ తర్వాత కూడా గులాబీ పార్టీ భద్రాచలంలో ఏ కార్యక్రమం నిర్వహించిన, నల్గొండ సభకు, మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ఆయన దూరంగా ఉంటూ వస్తుండేవారు. కానీ ఒక్కసారిగా భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశానికి హాజరై కాంగ్రెస్‌లో చేరుతారన్న వాదనలకు బలాన్ని ఇచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అప్పుడు మీడియా ప్రశ్నిస్తే నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడేందుకు సీఎంను కలిశానని చెప్పారు. శనివారం జరిగిన రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగిన జన జాతర భారీ బహిరంగ సమావేశానికి తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఇప్పుడు అధికారికంగా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు. ముఖ్యంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మొదటి నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు అనే మాటలు వినిపించాయి. ఉమ్మడి ఖమ్మం కోట కాంగ్రెస్‌దే : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ స్థానాల్లో ఎనిమిది మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ ఒక్క సీటును గెలుచుకుంది. మరొక సీటును బీఆర్ఎస్ గెలుచుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడ బీఆర్ఎస్ ఖాళీ అయిన ఖమ్మం కోట కాంగ్రెస్‌కు దక్కినట్లు అయింది. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలు ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరావు, పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మధిర నియోజకవర్గం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సత్తుపల్లి మట్టా రాఘమయి, వైరా రాందాస్ నాయక్, అశ్వారావుపేట జారే ఆదినారాయణ, పినపాక పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు కోరం కనకయ్య, కొత్తగూడెం నుంచి ఎన్నికైన ఏకైక సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు. ఇప్పుడు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు

విరాళాల సేకరణలో ట్రంపే టాప్

ఒక్కరోజే రూ.420 కోట్ల విరాళాలు ● మార్చిలో బైడెన్‌కు రూ.750 కోట్లు..

విల్మింగ్టన్: మార్చిలో 90 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.750 కోట్లు) పైగా విరాళాలను సమీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల ప్రచార కమిటీ వెల్లడించింది. దీంతో మార్చితో ముగిసిన త్రైమాసికం నాటికి 192 మిలియన్ డాలర్ల నిధులు తమ చేతిలో ఉన్నట్లు శనివారం వెల్లడించింది. వీటిలో 90 శాతం విరాళాలు 200 డాలర్ల లోపునవేనని తెలిపింది. మార్చి 28న రెడియో సిటీ మ్యూజిక్ హాల్‌లో మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్ క్లింటన్‌తో కలిసి నిర్వహించిన కార్యక్రమంలోనే 26 మిలియన్ డాలర్లకు పైగా నిధులను సమీకరించినట్లు బైడెన్ బృందం వెల్లడించింది. తమకు వస్తున్న విరాళాలతోనే డిజిటల్, టీవీ ప్రకటనలు ఇస్తున్నామని తెలిపింది. కీలక రాష్ట్రాల్లో ఓటర్ల మద్దతు కూడగట్టేందుకూ వీటిని వినియోగిస్తున్నట్లు పేర్కొంది. మార్చి 31 నాటికి తమ వద్ద ఉన్న 192 మిలియన్ డాలర్ల విరాళాలు ఇప్పటి వరకు ఏ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి అందుకోలేదని చెప్పింది. 2023 ఏప్రిల్‌లో బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించినప్పటి నుంచి 16 లక్షల మంది విరాళాలిచ్చినట్లు తెలిపింది. మార్చిలో అధ్యక్షుడి కీలక స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగం తర్వాత 24 గంటల్లో 10 మిలియన్ డాలర్ల నిధులు అందినట్లు పేర్కొంది. విరాళాల సేకరణలో డెమోక్రాటిక్ పార్టీతో రిపబ్లికన్ పార్టీ పోటీపడుతోంది. శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఒక్కరోజే 50.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.420 కోట్లు) సమీకరించినట్లు పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రచారం బృందం ప్రకటించింది. ఒక కార్యక్రమంలో ఇంతమొత్తం సమీకరించడం ఇదే రికార్డని పేర్కొంది. బైడెన్ బృందం రెడియో సిటీ మ్యూజిక్ హాల్ కార్యక్రమంలో సమీకరించిన దానితో పోలిస్తే ఇది రెండింతలు. ఈ కార్యక్రమం కంటే ముందు మార్చిలో 65.6 మిలియన్ డాలర్లు సమీకరించినట్లు ట్రంప్ బృందం ప్రకటించింది. దీంతో త్రైమాసికం ముగిసే నాటికి తమ వద్ద 93.1 మిలియన్ డాలర్ల నిధులు ఉన్నట్లు వెల్లడించింది. ట్రంప్ తన ప్రచారాన్ని ప్రారంభించిన తొలినాళ్లలో విరాళాలిచ్చేందుకు దాతలు ముందుకు రాలేదు. పార్టీ తరఫున అభ్యర్థిత్వం కోసం పోటీ పడిన ఇతరులకు మద్దతునిచ్చేందుకు మొగ్గుచూపారు. శనివారం నాటి కార్యక్రమంలో దాదాపు 100 మంది విరాళాలిచ్చారు. వీరిలో కొంతమంది బిలియనీర్లు ఉన్నట్లు ఆయన బృందం తెలిపింది.

'సింగిల్ వర్డ్' రిజెక్షన్..

- సంస్థ తీరుపై నెట్టింట తీవ్ర విమర్శలు

జనంసాక్షి: ఉద్యోగం కోసం పరీక్షలను, ఇంటర్వ్యూలను ఎదుర్కొన్న అనంతరం సెలక్ట్ అయ్యామా? లేదా?అనేది కంపెనీ నుంచి వచ్చే సమాధానంతో తెలుస్తుంది. కొన్ని సంస్థలు నేరుగా అభ్యర్థికి కాల్ చేసి చెబుతుంటాయి. మరికొన్ని మెయిల్స్ రూపంలో తెలియజేస్తాయి. అలాగే సెలక్ట్ కాకపోతే ఎందుకు చేయలేదనే విషయమూ అందులో ప్రస్తావిస్తుంటారు. కానీ, ఇటీవల ఓ అభ్యర్థికి మాత్రం విభిన్నమైన అనుభవం ఎదురైంది. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నార్త్ కరోలినాకు చెందిన సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. కొన్నాళ్లకు ఉద్యోగానికి ఎంపిక చేయడం లేదని ఒకే ఒక్క పదంతో మెయిల్ చేసింది. ఆ సింగిల్ వర్డ్ మెయిల్ స్క్రీన్ షాట్‌ను సామాజిక మాధ్యమం రెడిట్ వేదికగా పంచుకున్నారు. ఆ మెయిల్‌లో ఎటువంటి మర్యాదపూర్వక పదాలు లేవు. 'డిక్లైన్' అని మాత్రమే రాసి ఉంది. "ఇన్నేళ్లలో ఇటువంటి తిరస్కరణను ఎప్పుడూ చూడలేదు. ఎలా స్పందించాలో కూడా అర్థం కావడం లేదు. ఇది మర్యాదపూర్వకమా? అనాగరికమా?" అంటూ సదరు వ్యక్తి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన నెటిజన్లు సంస్థ తీరుపై విమర్శలు గుప్పించారు. అభ్యర్థి పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో కంపెనీ స్పందించింది. ఈ మేరకు క్షమాపణలు చెబుతూ మెయిల్ చేసింది. "మా ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్ లోపం వల్ల ఈ విధంగా జరిగింది. దీని గురించి మాకు ఇటీవలే తెలిసింది. కొన్ని ఓపెనింగ్‌ల కోసం దరఖాస్తుదారులకు 'డిక్లైన్' అనే ఒకే పదంతో సిస్టమ్ మెయిల్‌ను పంపింది. మా కంపెనీలో దరఖాస్తు చేసుకున్న వారికి మర్యాదపూర్వకంగా స్పందనను తెలియజేస్తాం. ఈ పొరపాటుకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాం. ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా చూసుకుంటాం" అంటూ సంస్థ రాసుకొచ్చింది. కంపెనీ స్పందించిన విషయాన్ని తెలుపుతూ ఆ వ్యక్తి "నేను చేసిన పోస్టుకు సంస్థ స్పందించింది. మీలో (నెటిజన్లను ఉద్దేశించి) కొందరు ఇదే విధంగా మెయిల్‌ను అందుకున్నారని స్క్రీన్‌షాట్‌లు పంపారు. ఈ విషయంపై మీలో ఒకరు కంపెనీని సంప్రదించి ఉంటారు. కాబట్టి అందరికీ ధన్యవాదాలు. స్పందించినందుకు సంస్థకు కృతజ్ఞతలు" అని తెలిపారు.



ఇసుక క్వారీ అనుమతి రద్దు చేయాలంటూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 07(జనంసాక్షి) : మండలంలోని గట్టపల్లి మానేరు వాగు నుండి తీస్తున్న ఇసుక క్వారీ అనుమతి వెంటనే రద్దు చేయాలంటూ డిమాండ్ చేస్తూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ దన్నాయాక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళన కార్యక్రమం రెండవ రోజుకు చేరింది ఆదివారం గ్రామానికి చెందిన పలువురు మద్దతు తెలుపుతూ రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా దన్ నాయక్ దామోదర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం గట్టపల్లి మానేరు వాగు ఇసుక క్వారీకి ఇచ్చిన అనుమతులను పున పరిశీలించి వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. సాగునీరు తాగునీరుకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం వెంటనే ప్రజల అభిప్రాయాలను గౌరవించి రద్దు పరచాలన్నారు. గత ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ ఇచ్చిన అనుమతులతో రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాపారులు వచ్చే దుమ్ము ధూళితో వ్యాపారం నడవక నరక యాత్ర అనుభవిస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు కూడా వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితులలో గట్టేపల్లి మానేరు వాగు నుండి ఇసుక రీచ్ వ్యాపారులు ఇసుక తీసుకుపోరాదని హెచ్చరించారు. కదంబ పూర్ మాజీ సర్పంచ్ న్యాయవాది కోడం అజయ్ రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్లి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కోడి కనకయ్య, రాజమౌళి, తో పాటు గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.

ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

సుల్తానాబాద్,ఏప్రిల్ 07,(జనంసాక్షి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాస్త్రినగర్ లో బోడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గత శుక్రవారం నుండి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ ఎండాకాలంను దృష్టిలో పెట్టుకుని బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మా ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసానన్నారు. భక్తులు, గ్రామస్థులు సదయ్య గౌడ్ కు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు సబ్యులు వేగోళం ఓం చందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్,బుసారపు సంపత్, ముక్కెర్ల సురేందర్, విజ్జగిరీ కొమురయ్య,బండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బహుదూరపు బాటసారికి అన్నం అందించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్..

సుల్తానాబాద్,ఏప్రిల్ 07 (జనంసాక్షి) : ప్రతిరోజు సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మతిస్థిమితం లేక ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తన గమ్యస్థానం ఏదో తెలియక తిరుగుతూ రోడ్డు పక్కన సేద తీర్చుకుంటున్న ఒక అభాగ్యుడ్ని చూసి నయువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ తనకు అన్నం నీటిని అందించడం జరిగినది . ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి అభాగ్యులు ఎక్కడ కనిపించినా మీ వంతుగా ఒక్కరికైనా అన్నదానం చేయండి అని అన్నారు. ఎన్ని దానాలు చేసిన రాని పుణ్యం కేవలం ఒక అన్నదానంతోటే వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ , సభ్యులు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలలో అకాడ చేసిన గాజుల రాజమల్లు

సుల్తానాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) : ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాజుల రాజమల్లు అకాడ చేసి కొబ్బరి కాయను తలపై పగలగొట్టి తమ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమిరి శట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, 07(జనం సాక్షి) రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీ లు సంప్రదాయబద్ధంగా సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ప్రకాష్ రావు , అన్నయ్య గౌడ్, మహేందర్, అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, ప న్న ల రామన్న, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, ముస్లిం మైనార్టీ నాయకులు మోబిన్, సలీం, పుచ్చు, గోరే, మతిన్, హైదర్, నన్ను, నదీమ్, తో పాటు కలీం, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి : ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్..

గోదావరిఖని, ఏప్రిల్ 7, (జనంసాక్షి) : టీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఓసిపి ఫైవ్‌లో కార్మికులను కలిశాడు. కార్మికునిగా సింగరేణిలో 26 ఏళ్లు పనిచేశానని..కేసీఆర్ పార్లమెంట్ అభ్యర్థిగా గొప్ప అవకాశం కల్పించారని పెద్దపెల్లి పార్లమెంట్ చరిత్రలో ఒక సింగరేణి కార్మికునికి ఎంపీ టికెట్ కేటాయించడం ఇదే మొదటిసారని కొప్పుల ఈశ్వర్ అన్నారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటులో గొంతు విప్పి సమస్యలు పరిష్కారం చేసే అవకాశం కల్పించాలని, కారు గుర్తుకు ఓటు వేసి కార్మికున్ని ఎంపీని చేయాలని, పదవి లేక ముందే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశానని, నిరాహార దీక్షలు చేశానని, ఐదవ వేజ్ బోర్డు కోసం నిరాహార దీక్ష చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు.సెవెన్ ఎల్‌పిలో జరిగిన ప్రమాదంలో కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఎక్కువగా ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రశ్నిస్తే జైలుకు పంపారని, కార్మికుల కోసం పోరాటం చేశానని, కార్మికుల నిర్దేశించి మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో ఒక ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని ఓసిపి కార్మికులను కోరారు.మాజీ శాసనసభ్యులు కోరుగంటి చందర్, కార్మిక నాయకులు మిరియాల రాజిరెడ్డి, నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్, పర్లపెల్లి రవి, నారదాసు మారుతి పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం..

- మేయర్ బంగి అనిల్‌కుమార్.. మనాలి రాజ్‌ఠాగూర్..

గోదావరిఖని, ఏప్రిల్ 7, (జనంసాక్షి) : 47వ డివిజన్ అడ్డగుంటపల్లి పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్‌ఠాకూర్.రామగుండం కార్పొరేషన్‌లోని 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలోని గ్రామ దేవతలైన పోచమ్మ ఆలయ పున:నిర్మాణం పనులను శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి రాజ్‌ఠాగూర్, మేయర్ బంగి అనిల్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామ దేవతల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మనాలి రాజ్‌ఠాగూర్, పోచమ్మ అమ్మవారి బోనాల్లో పాల్గొని ప్రజలతో మమేకమై అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం గ్రామదేవతలైన పోచమ్మ తల్లి వారికి మొక్కులు చెల్లించుకుని, రామగుండం నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రామగుండం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్లడానికి ఆశీర్వాదాలు అందజేయాలని అమ్మవారిని కోరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్లతో పాటు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు,మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొంపెల్లి రామయ్య రచించిన నా గమనం పుస్తకావిష్కరణ

ఖమ్మం అర్సి, ఏప్రిల్ 7, (జనంసాక్షి) : ఈ రోజు సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ పల్లెగూడెం లో వికాస వేదిక సాహిత్య సంస్థ నిర్వహించిన శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరము ఉగాది సంబరాలలో భాగంగా సంస్థ అధ్యక్షులు సాధనల వెంకట స్వామి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మన్నెగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కవి రచయిత విశ్లేషకుడు అయిన కొంపెల్లి రామయ్య రచించిన "నా గమనం" కవితా సంపుటిని డాక్టర్ ఎస్ పి వి కిషోర్ బాబుచే ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మువ్వ శ్రీనివాసరావు, రామడుగు నరసింహాచార్యులు, జీ లెనిన్ శ్రీనివాస్ , బుక్క సత్యనారాయణ, ఎం శేషగిరిరావు ,నామవరపు కాంతేశ్వరరావు ,వురిమల్ల సునంద, కే నర్సయ్య ,రాచమల్ల ఉపేందర్ , ఆంగోతు జయ వాసు, ఎండి జహీరుద్దీన్, గాజుల భారతి శ్రీనివాస్, యడవల్లి శైలజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి రామయ్య మాట్లాడుతూ సమాజ హితాన్ని కోరే సాహిత్యం ఎల్లవేళలా ప్రజలలో బ్రతికి ఉంటుందని, తను రాసినటువంటి మొదటి పుస్తకం గుండె చప్పుడులో సమాజం లో జరుగుతున్నటువంటి అన్యాయాలను, అక్రమాలను దోపిడీ వ్యవస్థ లను విమర్శిస్తూ రాయడం జరిగిందని ,ఈరోజు ఆవిష్కరణ జరిగిన నా గమనం పుస్తకంలో సమాజంలో మానసికంగా ఆందోళన చెందుతున్న సమాజానికి మానసిక ధైర్యాన్ని ఇచ్చే విధంగా, నైతిక విలువలను పాటించే విధంగా, మనుషుల మనస్తత్వాలు ,వారి ప్రవర్తన వారు అనుసరించే విధానం ,తన పుస్తకంలో ఉన్నాయని క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు , వికాస వేదిక సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వం నిబంధనలను పాటించని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలి

అధిక రేట్లకు పుస్తకాల విక్రయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ..

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 7(జనంసాక్షి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒంటిపూట స్కూల్ నడపకుండా రెండు పూట స్కూలు నడుపుతున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అధిక రేట్లకు పుస్తకాలు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అధిక భారం వేస్తున్న యాజమాన్యాలపై కూడా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో మంచినీళ్లు, మజ్జిక, మరియు ఫస్ట్ ఎయిడ్ బాక్సో అందుబాటులో ఉంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం 3 టౌన్ ప్రజా సంఘాల ఆఫీసులో మద్దాల ప్రభాకర్ అధ్యక్షుడు జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఈ ఎండాకాలంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఒక్క పూట స్కూల్ నడపకుండా రెండవ పూట కూడా స్కూల్ నడుపుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో చలగాట మాడుతున్న ప్రవేట్ కార్పొరేట్ స్కూల్స్ యాజ మాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన సందర్భంగా అధికారంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోపక్క అక్కడ మీకు పూర్తికాక ముందే సిలబస్ పూర్తయింది అన్న పేరుతోనే తర్వాత తరగతులకు పిల్లలు తీసుకెళ్తాం అని చెబుతూ వెంటనే బుక్స్ కొనాలి అని చెప్పేసి అధిక రేట్లు పెట్టి స్కూల్స్ లో బుక్స్ విక్రయిస్తు న్నారని, దీనివలన విద్యార్థులు తల్లిదండ్రులు పుస్తకాలు కొనలేక ఇబ్బంది పడుతున్నారని, బైక్ మార్కెట్ రేట్ కంటే డబల్ త్రిబుల్ రైడ్లతో పుస్తకాల విక్రయిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని ఆయన సందర్భంగా ఆవేద న వ్యక్తం చేశారు. విద్యా లయాలను అంగడి దుకాణాలుగా మారుస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన సందర్భంగా అది కారులను డిమాండ్ చేశారు.ఈ వేసవికాలంలో కనీసం మౌలిక అవసరాలు ఏర్పాటు చేయకుండా స్కూల్ నడుపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మంచినీళ్లు విద్యార్థులకు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో అందుబాటులో ఉంచి చికిత్స చేయించే విధంగా ఉండాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవేట్ కార్పొరేటర్ సెమీ కార్పొరేట్ స్కూల్స్ లో ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులకు పాఠశాల నిర్వహిస్తున్నారని , ఇది కచ్చితంగా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పద్ధతేరు అని సందర్భంగా హెచ్చరించారు. ఎండా కాలంలో ఏదైనా జరగకూడని సంఘటనలు జరిగితే విద్యార్థులు, తల్లిదండ్రులు, అందరూ బాధపడాల్సి వస్తుందని, అప్పుడు అధికారులు ప్రభుత్వాలు హడావుడి చేయడం కాదని అందుకే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన పేర్కొన్న విషయాల పట్ల అధికారులు ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే జిల్లా వ్యాప్తంగా ఇతర విద్యార్థి సంఘాలు కలుపుకొని సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, కొంగర నవీన్, దిండు మంగపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల్ల సుధాకర్, రావులపాటి నాగరాజు, ఎర్ర నగేష్, షేక్ నాగుల్ పాషా, గడ్డం విజయ్, రాజేష్, యశ్వంత్, సాయి, నాగరాజు, రమణ, రహిమాన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

28 , 29 వ డివిజన్ల ఉమ్మడి మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం అర్సి,ఎప్రిల్7(జనంసాక్షి): స్థానిక ప్రకాష్ నగర్ నందు ఎన్నో సంవత్సరాల ఆనవాయితీగా వస్తున్న మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకన్న ఖమ్మం నగర సీనియర్ మాదిగ సంఘం సభ్యులు కొల్లి విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన కులం గా మూడో స్థానంలో ఉన్నటువంటి మాదిగ లు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న సంఘం విషయం వచ్చిన తరుణంలో అందరూ ఒకటే మాట మీద నిలబడుతూ సంఘం కట్టుబాటుకి పనిచేస్తూ ఏకతాటి మీదకు రావటం చాలా హర్షించదగ్గ విషయం అని కొనియాడారు . రాబోయే రోజుల్లో ఈ కమిటీ ద్వారా స్థానిక మాదిగ కుటుంబాలలో జరుగుతున్న ఇబ్బందులు , సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంఘం అభివృద్ధి కొరకు కుటుంబాల అవసరాలు తీర్చుట కొరకు కమిటీ అంతా అనుక్షణం అందుబాటులో ఉండాలని తెలియపరిచారు . నూతన కమిటీ అధ్యక్షులుగా మానుకొండ ఉపేందర్ , ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి పల్లెల శ్రీను , జాయింట్ సెక్రెటరీగా మాతంగి అనిల్ కుమార్ , కోశాధికారిగా మేకల శ్రీనివాస్ , సంఘం గౌరవ అధ్యక్షులుగా కొల్లి విద్యాసాగర్ రావు , సంఘం గౌరవ సలహాదారులుగా గుండెపోగు చిరంజీవి , కొల్లి యేసు కమిటీ సభ్యులుగా కొల్లి ఉమా మహేష్ , కొండ్రు చైతన్య , చిర్రా వెంకన్న , వడ్లమూడి సందీప్ , ఏపూరి కృష్ణ , కిన్నెర రాము , గుద్దేటి మధు , పోలే పోగు శ్యాము , నారాపొంగు అశోక్ తదితరులతో కూడిన కమిటీని డివిజన్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది . నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మానకొండ ఉపేందర్ మాట్లాడుతూ నా మీద ఉంచిన నమ్మకాన్ని వ్యర్థపరచకుండా సంఘం కట్టుబాటులకు కొనసాగుతూ అన్ని విధాల ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ మాదిగ సంఘాన్ని అగ్ర భాగాన ఉంచుతాను అని తెలియపరిచారు . అలాగే స్థానిక సమస్యలు ఎటువంటి ఉన్న నా వంతుగా నేను మరియు నాతో కమిటీ సభ్యులందరూ తప్పకుండా పాల్గొని అక్కడ సమస్యలు పరిష్కరించి . ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ అయినటువంటి మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు పాటుపడతామని తెలియపరిచారు.

యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్ నందు తేదీ 09.04.2024 మంగళవారం రోజున ఉదయం 9 గంటలనుండి కార్యక్రమాలు మొదలవుతాయని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేని రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ లు ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సంధ్భంగా పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేనీ రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించే ఉగాది పురస్కరాల్లో భాగంగా నేడు ప్రెస్ మీట్ ద్వారా మాట్లాడిన విషయం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలో ఉన్న యాదవులలో ఆరు రంగాలలో పలు సేవా, విశిష్టత గాని ఇతర సంఘానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టిన వారిని సెలక్షన్ కమిటీ ద్వారా గుర్తించి ఉగాది రోజున ఉగాది అవార్డుతో సత్కరించబడుతుంది. అని తెలియజేశారు,యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఏర్పడినప్పటి నుండి ఈ ఉగాది వరకు ప్రతి సంవత్సరం పెద్దపల్లి జిల్లా పరిధిలోని యాదవుల కోసం కష్టపడుతున్న వారిని సెలెక్ట్ కమిటీ ద్వారా నిర్ణయించిన వారికి ఉగాది పురస్కార అవార్డు ఇచ్చి సత్కరించబడుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఇప్పుడు ఉగాది రోజున ఉగాది పురస్కారాలు ఉన్నందునందుగాను కమిటీ సభ్యులకు జిల్లాలోని యాదవులు వివిధ రంగాల నుండి 70 అప్లికేషన్లు వచ్చినవి అందులో నుండి సెలెక్ట్ కమిటీ ద్వారా ఆరుగురిని గుర్తించి వారికి ఉగాది రోజున అవార్డు ఇచ్చి సత్కరించడం జరుగుతుంది. అని తెలియజేశారు, జిల్లాలో ఉన్న యాదవ యాదవ కుల బంధువులు పెద్ద ఎత్తున విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, ముత్తారం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, మంద భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

దినార్తులకు అమృత కలశాల పంపిణీ

మైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 07 (జనంసాక్షి) : సదాశయ ఫౌండేషన్, సత్యసాయి భక్తుల అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం దినార్తులకు (నిరుపేదలకు) 16 వస్తువులతో కూడినటువంటి నిత్యావసర వస్తువులు 12 మంది నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించి మూడు మాసాలు అవుతుందని, ప్రతినెలా మొదటి ఆదివారం 12మంది నిరుపేదలకు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదశయ ఫౌండేషన్ గౌరవ సలహా దారులు నూక రమేష్, సత్య సాయి భక్తులు ఆనంతుల రాజు, రాజ మహేందర్ రెడ్డి, సీతారాం, నర్సింహ చారీ, హర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో నూరని మసీదులో..

గోదావరిఖని, ఏప్రిల్ 7, (జనంసాక్షి) : గాంధీనగర్ నూరని మసీద్‌లో 41వ డివిజన్ అధ్యక్షులు ఫజల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.ఫజల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉన్న పార్టీ అని..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలలో మహిళలకు బస్సు, గ్యాస్, గృహజ్యోతి, 10లక్షల ఆరోగ్యశ్రీ,ఇంద్రమ్మ ఇల్లు పథకాలు అమలు చేసిందని చెప్పారు. ఇక ముందు కూడా మరిన్ని పథకాలు అమల్లోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు, అభినందనలు

మధిర ఆర్సి,ఎప్రిల్7(జనంసాక్షి) ఒక మారుమూల ప్రాంతం సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం నర్సింహా పురం గ్రామం నుండి బనిగండ్లపాడు వివేకానంద పబ్లిక్ స్కూల్ లో పదో తరగతి వరకు చదువుకుని 10 లో 10/10 సాధించి డాక్టర్ విద్య చదవాలని పట్టుదలతో ఇంటర్ మీడియట్ లో బైపీసీ గ్రూప్ తీసుకుని ఇంటర్ తో పాటు (నీట్)లో కోచింగ్ తీసుకుని మొదటి ప్రయత్నం లోనే ఆల్ ఇండియా లెవెల్ లో 20 వేల ర్యాంకు స్టేట్ లెవల్ లో మంచి ర్యాంకు సాధించి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ 2018 లో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించి నిన్నటితో ఎంబీబీఎస్ తో పాటు (ఇంటర్ను షిప్) జూనియర్ డాకర్ గా తన వైద్య విద్యను పూర్తి చేసి గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్న సందర్భంలో తాను సాధించిన ఈ గొప్ప జర్నీ కాలాన్ని నిన్న (కన్న తల్లి తండ్రి) గా తాను డాక్టరేట్ పట్టా తీసుకున్న సందర్భంలో ప్రత్యక్షంగా చూసి మాకు మేమే ఎంతో గర్వంగా ఫీల్ అయ్యాము.మా కుమారుడు ఈ స్థాయికి ఎదగడం కోసం కుటుంబ సభ్యులు గా మాతో పాటు తనకు విద్య నేర్పిన వివేకానంద పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి వారి సహచర ఉపద్యాయనీ ఉపాధ్యాయులకు తన తోటి విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ శీలం వంశీ నరేందర్ రెడ్డి తరపున శీలం జయలక్ష్మి వెంకట్రామిరెడ్డి అను మేము కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.తన తదుపరి గోల్ వచ్చే జూన్ లో జరిగే పీజీ ఎంట్రన్స్ లో కూడా మంచి స్కోర్ చేసి ప్రీ సీట్ సాధించి మంచి డాక్టర్ కావాలని గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల మెరుగైన వైద్యసేవలు అందించాలన్న కోరికని తెలిపారు.

సొంత ఇలాకాలో మెరిసిన ముంబై

ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు ఊచకోత కోశారు. ఢిల్లీ బౌలర్లను ఊతికారేస్తూ బ్యాటింగ్ పిచ్‌పై పరుగుల వరద పారించారు.

పోరాడి ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్

- మూడు ఓటముల తర్వాత ముంబయికి తొలి గెలుపు
- ఢిల్లీ క్యాపిటల్స్ పై 29 పరుగుల తేడాతో విజయం
- 235 పరుగుల లక్ష్యఛేదనలో 205 పరుగులు చేసిన ఢిల్లీ

235 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 22 పరుగులకే కీలకమైన డేవిడ్ వార్నర్(10) వికెట్ కోల్పోయింది. వార్నర్‌ను షెపార్డ్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత అభిషేక్ పోరేల్‌తో మరో ఓపెనర్ పృథ్వీ షా చెలరేగాడు. వీరిద్దరు కలిసి రెండో వికెట్‌కు 49 బంతుల్లో 88 పరుగులు జోడించారు. దీంతో జట్టు స్కోర్ 100 పరుగులు దాటింది. ఈ క్రమంలో పృథ్వీ షా తన ఐపీఎల్ కెరీర్‌లో 14వ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ భాగస్వామ్యాన్ని 12వ ఓవర్లో జస్ప్రీత్ బుమ్రా విడదీశాడు. 8 ఫోర్లు, 3 సిక్సులతో 40 బంతుల్లో 66 పరుగులు చేసిన షాను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ కాసేపటికే మరోసారి చెలరేగిన బుమ్రా 5 ఫోర్లతో 31 బంతుల్లో 41 పరుగులు చేసిన అభిషేక్ పోరెల్‌ను కూడా ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్(1)ను సింగిల్ డిజిట్‌కే గెరాల్డ్ కోయెట్జీ ఔట్ చేశాడు. దీంతో 16 ఓవర్లలో 153 పరుగులకు ఢిల్లీ 4 వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ గెలవాలంటే చివరి 4 ఓవర్లలో ఏకంగా 82 పరుగులు అవసరమయ్యాయి. ఇలాంటి సమయంలో వరుసగా ఫోర్లు, సిక్సులతో విరుచుకుపడిన స్టబ్స్ 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో స్టబ్స్‌కు ఇది రెండో హాఫ్ సెంచరీ. ఆకాష్ మద్వాల్ వేసిన 17వ ఓవర్లో 19 పరుగులు రాగా.. బుమ్రా వేసిన 18వ ఓవర్లో 8 పరుగులే వచ్చాయి. కానీ స్టబ్స్ మాత్రం పట్టు వదలకుండా పోరాడాడు. షెపార్డ్ వేసిన 19వ ఓవర్లో స్టబ్స్ 3 సిక్సులు బాదడానికి తోడు 3 సింగిల్స్ కూడా రావడంతో ఆ ఓవర్లో 21 పరుగులొచ్చాయి. గెరాల్డ్ కోయెట్జీ వేసిన చివరి ఓవర్లో 34 పరుగులు అవసరం అయ్యాయి. కానీ ఆ ఓవర్లో స్టబ్స్‌కు ఒక బంతి కూడా ఆడే అవకాశం రాలేదు. 4 పరుగులే ఇచ్చిన కోయెట్జీ 3 వికెట్లు తీశాడు. ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులే చేయగల్గింది. దీంతో 29 పరుగుల తేడాతో ముంబై గెలిచింది. ముంబై బౌలర్లలో గెరాల్డ్ కోయెట్జీ 4, బుమ్రా 2, షెపార్డ్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ మంచి ఆరంభాన్నిచ్చారు. ధాటిగా బ్యాటిం గ్ చేసిన వీరిద్దరు తొలి వికెట్‌కు 7 ఓవర్లలోనే 80 పరుగులు జోడించారు. ముఖ్యం గా పవర్‌ప్లేలో రోహిత్ శర్మ చెలరేగాడు. ఇషాంత్ శర్మ వేసిన రెండో ఓవర్లో రెండు ఫోర్లు బాదిన రోహిత్.. రిచర్డ్సన్ వేసిన నాలుగో ఓవర్లో వరుసగా 2 సిక్సులు బాదాడు. అక్షర్ పటేల్ వేసిన ఐదో ఓవర్లో ఓ సిక్సు, ఫోర్ కొట్టాడు. లలిత్ యాదవ్ వేసిన ఆరో ఓవర్లో 3 ఫోర్లు బాదా డు. దీంతో పవర్‌ప్లేలోనే ముంబై జట్టు 75 పరుగులు చేసింది. అయితే 7వ ఓవర్లో ఈ భాగస్వామ్యాన్ని స్పిన్నర్ అక్షర్ పటేల్ విడదీశాడు. హాఫ్ సెంచరీ కి ఒక పరుగు దూరంలో ఉన్న రోహిత్ శర్మను క్లీన్ బౌల్డ్ చేయ డంతో 80 పరుగుల వద్ద ముంబై మొదటి వికెట్ కోల్పోయింది. 27 బంతులు ఎదుర్కొ న్న రోహిత్ శర్మ 6 ఫోర్లు, 3 సిక్సులతో 49 పరుగులు చేశాడు. అనంతరం టిమ్ డేవిడ్‌తో కలిసి కెప్టెన్ హార్దిక్ పాండ్యా ముంబై స్కోర్‌ను 180 పరుగులు దాటించాడు. ఈ క్రమంలో వీరిద్దరు కలిసి ఐదో వికెట్‌కు 31 బంతుల్లోనే 60 పరుగులు జోడించా రు. మరోసారి చెలరేగిన నోర్జే ఈ భాగస్వామ్యాన్ని 18వ ఓవర్లో విడదీశాడు. 3 ఫోర్లు, ఓ సిక్సుతో 33 బంతుల్లో 39 పరుగులు చేసిన హార్దిక్‌ను ఔట్ చేశాడు. ఇషాంత్ వర్మ వేసిన 19వ ఓవర్లో టిమ్ డేవిడ్ ఓ ఫోర్, ఓ సిక్సు, షెపార్డ్ ఓ ఫోర్ బాదడానికి తోడు మరో 3 పరుగులు రావడంతో 19 పరుగులు వచ్చాయి. దీంతో ముంబై స్కోర్ 200 దాటింది. ఇక నోర్జే వేసిన చివరి ఓవర్లో షెపర్డ్ రెచ్చి పోయాడు. ఏకంగా 4 సిక్సులు, 2 ఫోర్లు బాదడంతో ఆ ఓవర్లో 32 పరుగులు వచ్చాయి. మొత్తంగా నిర్ణీత 20 ఓవర్లలో ముంబై ఇండియన్స్ జట్టు 4 వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది. డేవిడ్, షెపార్డ్ విధ్వంసంతో చివరి 5 ఓవర్లలో ముంబై 96 పరుగులు చేసింది. వీరిద్దరు చివరి 13 బంతుల్లోనే 53 పరుగులు జోడించారు. 3 ఫోర్లు, 4 సిక్సులతో 10 బంతుల్లోనే 39 పరుగులు చేసిన షెపార్డ్, 2 ఫోర్లు, 4 సిక్సులతో 21 బంతుల్లో 45 పరుగులు చేసిన టిమ్ డేవిడ్ నాటౌట్ గా నిలిచారు. ఢిల్లీ బౌలర్ నోర్జే రెండు వికెట్లు తీసినప్పటికీ ఏకంగా 62 పరుగులు సమర్పించుకున్నాడు. అక్షర్ పటేల్ కూడా 2 వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీశాడు.

సూర్యకుమార్ యాదవ్ ఔట్

ముంబై ఇండియన్స్‌కు షాకుల మీద షాకు తగిలింది. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఔటైన కాసేపటికే.. సూర్యకుమార్ యాదవ్ వికెట్‌ను కూడా ముంబై కోల్పోయింది. 7.3 ఓవర్‌లో నోర్టజే బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అంతకుముందు దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన రోహిత్ శర్మ సెంచరీని మిస్ చేసుకున్నాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో 49 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. 8 ఓవర్లకు రెండు వికెట్ల నష్టానికి ముంబై 84 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో ఇషాన్ ఇషన్ (26), హార్దిక్ పాండ్యా (4) ఉన్నారు.

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ బోణీ చేసింది. హ్యాట్రిక్ ఓటముల తర్వాత తమ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చిన ముంబై.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఈ సీజన్‌లో తొలి విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో అదరగొట్టారు. రోహిత్ శర్మ(49), టిమ్ డేవిడ్ (45), ఇషాన్ కిషన్(42), రొమారియో షెపర్డ్(39), హార్దిక్ పాండ్యా (39) అదరగొట్టడంతో మొదట బ్యాటింగ్‌లో ముంబై ఇండియన్స్ 234/5 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం భారీ లక్ష్య చేధనలో ఢిల్లీ క్యాపిటల్స్ కూడా బాగానే పోరాడింది. ట్రిస్టన్ స్టబ్స్(71), పృథ్వీ షా(66) హాఫ్ సెంచరీలతో పోరాడిన ఫలితం లేకపోయింది. 3 ఫోర్లు, 7 సిక్సులతో 25 బంతుల్లోనే అజేయంగా 71 పరుగులు చేసిన స్టబ్స్ చివరలో ఆశలు రేపిన విజయాన్ని అందుకోలేకపోయింది. కీలక సమయంలో వికెట్లు తీసిన ముంబై బౌలర్లు ఢిల్లీని కట్టడి చేశారు. ముంబై బౌలర్లలో గెరాల్డ్ కోయెట్జీ (4/34), జస్ప్రీత్ బుమ్రా (2/22) చెలరేగారు. మొత్తంగా పరుగుల వరద పారిన ఈ మ్యాచ్ లో ఢిల్లీ ఓడిపోయింది.

నేను బాధపడ్డ సందర్భాలు ఆ రెండే.. :కార్తిక్

ఐపీఎల్ 17వ సీజన్‌తో టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ మళ్లీ ఫినిషర్‌గా అవతరామెత్తాడు. అనుభవజ్ఞుడైన కార్తిక్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు లోయర్ ఆర్డర్‌లో కొండంత అండగా నిలుస్తున్నాడు. తాజాగా అతడు తన కెరీర్‌కు గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఓటమి అనంతరం కార్తిక్ యూట్యూబ్ షో కుట్టి స్టోరీస్‌లో స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్‌తో మాట్లాడాడు. తన కెరీర్‌లో పశ్చాత్తాపానికి గురైన సందర్భాలు రెండే రెండు ఉన్నాయని చెప్పాడు. 'నా సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో బాధపడ్డ సందర్భాలు ఆ రెండే. ఒకటి ముంబై ఇండియన్స్ నన్ను అట్టిపెట్టుకోలేదు. నా కెరీర్‌కు ఎంతో మేలు చేసిన ముంబై ఫ్రాంచైజీ అలా వదిలేస్తుందని ఊహించలేదు. ఇక రెండోది ఏంటంటే.. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడాలని ఉంది. కానీ, ఇప్పటివరకూ ఆ కల నెరవేరలేదు' అని కార్తిక్ వెల్లడించాడు. అంతేకాదు ఆర్సీబీ అభిమానులు ఎంతో విధేయత గలవారని కార్తిక్ చెప్పాడు. 'ఐపీఎల్‌లో బెంగళూరు ఫ్యాన్స్ చాలా విధేయులు. వాళ్లు మేము ఒక కుటుంబం. ఆనందంలో, బాధలోనూ వాళ్లు ఎప్పుడూ వెన్నంటే ఉంటారు. ఏమీ జరిగినా సరే వాళ్లు సపోర్టు చేయడం మాత్రం ఆపేయరు. నేను బ్యాటింగ్‌కు వెళ్తుంటే కార్తిక్.. కార్తిక్ అంటూ గట్టిగా అరుస్తూ నాలో ఉత్సాహం నింపుతారు' అని కార్తిక్ చెప్పుకొచ్చాడు. పదిహేడో సీజన్‌లోనూ ఆర్సీబీ చెత్త ఆటతో నిరాశపరుస్తోంది. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో కంగుతిన్న ఆర్సీబీ ఆర్వాత సొంత గడ్డపై విజయభేరి మోగించింది. పంజాబ్ కింగ్స్‌పై దినేశ్ కార్తిక్ 28 నాటౌట్‌తో జట్టును గెలిపించాడు. దాంతో, ఇక జట్టు రాత మారినట్టే అనుకున్నారంతా. కానీ, షరా మామూలే అన్నట్టు విరాట్ కోహ్లీపైనే అతిగా ఆధారపడుతూ .. బౌలింగ్‌లో వికెట్లు తీసే మొనగాడు లేక హ్యాట్రిక్ ఓటములు మూటగట్టుకుంది. వేలంలో కోట్లు పలికిన మ్యాక్స్‌వెల్.. ట్రేండింగ్ పద్ధతిలో ముంబై నుంచి ఆర్సీబీకి మారిన కామెరూన్ గ్రీన్‌లు ఒక్క మ్యాచ్‌లోనూ తమదైన ఆట చూపించలేదు. బౌలింగ్‌లో సిరాజ్ తేలిపోతుండగా.. స్పిన్నర్ మయాంక్ దగర్ ధారాళంగా పరుగులు సమర్పించుకుంటున్నాడు. నాలుగు ఓటములతో ఆర్సీబీ ప్లేఆఫ్స్ రేసులో వెనకబడింది.

రోహిత్ శర్మ ఖాతాలో రికార్డు..

ముంబై: ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బ్యాటర్ రోహిత్ శర్మ చెలరేగాడు. ఆరంభం నుంచి ధాటిగా బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ 6 ఫోర్లు. 3 సిక్సులతో 27 బంతుల్లోనే 49 పరుగులు చేశాడు. అయితే హాఫ్ సెంచరీకి ఒక పరుగు దూరంలో అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే ఈ మ్యాచ్‌లో చేసిన రన్స్ ద్వారా ఐపీఎల్ చరిత్రలో ఢిల్లీ క్యాపిటల్స్‌పై రోహిత్ శర్మ 1,000 పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో రోహిత్ శర్మ 1,000 పరుగులు చేసిన రెండో ప్రత్యర్థి ఢిల్లీ క్యాపిటల్స్ కావడం గమనార్హం. గతంలో కోల్‌కతానైట్ రైడర్స్‌పై కూడా రోహిత్ 1,000 పరుగులు చేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో రెండు వేర్వేరు జట్లపై 1,000 పరుగుల చొప్పున చేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ శర్మ రికార్డు నెలకొల్పాడు. రోహిత్ శర్మ కంటే ముందు డేవిడ్ వార్నర్, విరాట్ కోహ్లీ ఈ ఘనత సాధించారు. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌పై, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 1,000 పరుగుల చొప్పున చేయగా.. విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నైసూపర్ కింగ్స్‌పై 1,000 పరుగుల చొప్పున చేశాడు.

ఘనంగా శ్రీజ ఇంటర్నేషవల్ స్కూల్ వార్షికోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :
ఖమ్మం నగరం బోనకల్ రోడ్ లో నెలకొల్పిన శ్రీజ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ వేడుకల లో బాగంగా అకాడమిక్ , సాంస్కృతిక కార్యక్రమాల లో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో లో విద్యార్థులు సందడి చేశారు.మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సవంత్సరం అంకితభావం తో సేవలు అందించిన ఉపాధ్యాయులను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.. ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు మొబైల్ ఫోన్ అతిగా వాడడం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ ప్రదర్శించిన స్కిట్ సభికులను ఆలోచింప చేసింది. ఈ వార్షికోత్సవ వేడుకలు ప్రతీ ఏటా నిర్వహిస్తామని, తమకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని శ్రీజ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం తెలిపింది.

కార్యకర్తలకు కొండంత అండగా ఎంపీ వద్దిరాజు

- బీఆర్ఎస్ బలంగా ఉంది,కేసులకు భయపడొద్దు,మేం కొండంత అండగా ఉంటాం
- బీఆర్ఎస్ అభ్యర్థి నామను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకుందాం:ఎంపీ రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 7 (జనంసాక్షి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి పార్టీ మీటింగుకు ముఖ్య అతిథిగా హాజరు అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ బలమైన రాజకీయ పార్టీ అని, అధైర్యపడవద్దని తాము కొండంత అండగా ఉంటామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు కార్యకర్తల కు భరోసానిచ్చారు.అధికార పార్టీ నాయకులు పెట్టే కేసులకు భయపడ వద్దని, తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుదామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఆదివారం జరిగిన ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,మనమందరం కూడా మళ్లీ మళ్లీ కలుసుకుందామని, మరింత కష్టపడి పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గతంలో కన్నా కూడా అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకుందామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రముఖులు పూలదాసు కృష్ణమూర్తి,బానోతు నీల్లా,భూక్యా కళావతి,ఎలంకి సత్యనారాయణ,లకావత్ గిరిబాబు,చావా వెంకట రామారావు తదితరులు హాజరై ప్రసంగించారు.

ముఖ్యమంత్రి కాదతను... ఓ సారా వ్యాపారి: పవన్ కల్యాణ్

అనకాపల్లి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :
జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇవాళ అనకాపల్లిలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, అనకాపల్లి అంటే ఒకప్పుడు బెల్లం గుర్తుకువచ్చేదని, కానీ ఇప్పుడు కోడిగుడ్డు గుర్తుకువస్తోందని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇవాళ జనసేన పార్టీ నిజంగా త్యాగం చేసిందని, ప్రజలందరి అభిమానం తమకే లభించాలని ప్రతి పార్టీకి ఓ స్వార్థం ఉంటుందని, అయితే జనసేన ఆ పరిస్థితిని అధిగమించి రాష్ట్రం బాగుండాలని సీట్ల సర్దుబాటుకు ముందుకు వచ్చానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.
ఒక్క తప్పు కూడా జరగకూడదన్న ఉద్దేశంతో మూడు పార్టీలు కలిశాయని వివరించారు. రాజకీయ పార్టీని నడపడం అంటే సులభమేమీ కాదని అన్నారు. తన ఒక్కడి ప్రయోజనాల కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజల భవిష్యత్తు బాగుండాలనే తాను పార్టీ పెట్టానని వివరించారు. అనకాపల్లి స్థానం జనసేనదే అయినప్పటికీ, బీజేపీ అధిష్ఠానం అభ్యర్థన మేరకు సీఎం రమేశ్ అభ్యర్థిత్వాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నామని తెలిపారు.
"అమ్మ ఒడి పథకం పెట్టినప్పుడు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని మాటిచ్చారు. రెండో సంవత్సరం వచ్చేసరికి రూ.1000 తగ్గించి రూ.14 వేలు చేశారు. మరో సంవత్సరం తిరిగే సరికి ఇంకో రూ.1000 తగ్గించి రూ.13 వేలు చేశారు. 2021-22లో మొత్తానికి అమ్మఒడి ఇవ్వకుండా ఎగ్గొట్టారు.

గుంతలు పూడ్చలేరు కానీ, 3 రాజధానులు కడతారంట

- మేం ఇవ్వబోయే పెన్షన్లు ఈ నెల నుంచే ప్రారంభం అయినట్టు భావించండి
- కృష్ణా జిల్లా పామర్రులో చంద్రబాబు ప్రజాగళం సభ
- జూన్‌లో అధికారంలోకి వస్తాం : చంద్రబాబు
- రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, ఈ నెల నుంచే వర్తింపజేస్తామని వెల్లడి
- జులైలో బకాయిలతో కలిపి పెన్షన్లు ఇస్తామని హామీ

కృష్ణా, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పామర్రులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... జగన్ 27 పథకాలు రద్దు చేసి సంక్షేమం అంటున్నారు... రోడ్ల మీద గుంతలు పూడ్చలేరు కానీ, 3 రాజధానులు కడతారంట... మేం అధికారంలోకి వస్తే రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. మేం ఇవ్వబోయే పెన్షన్లు ఈ నెల నుంచే ప్రారంభం అయినట్టు భావించండి. మేం జూన్ లో అధికారంలోకి వస్తే... జులైలో మూడు నెలల బకాయిలతో కలిపి పెన్షన్ అందిస్తాం... పెన్షన్ల విషయంలో శవరాజకీయాలు చేసిన వ్యక్తుల ఈ వైసీపీ నేతలు... అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ గడ్డకు ఓ మహత్యం ఉందని, సాహితీ, సాంస్కృతిక, సినీ, రాజకీయ ప్రముఖులు ఇక్కడే పుట్టారని చంద్రబాబు వివరించారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఈ గడ్డపైనే పుట్టారు.... పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ కృషి చేశారని వివరించారు. త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య ఈ గడ్డపైనే పుట్టారు, మహా గాయకుడు ఘంటసాల ఈ గడ్డపైనే పుట్టారు, మల్లాది రామకృష్ణశాస్త్రి ఈ గడ్డపైనే పుట్టారు, వేటూరి సుందరరామ్మూర్తి ఈ గడ్డపైనే పుట్టారు, నార్ల వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు ఇక్కడే పుట్టారు... జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ ఇక్కడే పుట్టారని వివరించారు.
అలాంటి తులసిమొక్కలు పుట్టిన గడ్డపై ఇప్పుడు గంజాయి మొక్కలు వచ్చాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అధికారం అంటే బూతులు... ఎవడెక్కువ బూతులు తిడితే వాడికి మంత్రి పదవి... ఎవడు దాడులు చేస్తే వాడికి ప్రమోషన్లు ఇచ్చే దారుణమైన పరిస్థితి వచ్చిందని విమర్శించారు.
"ఈ పామర్రు నుంచి ప్రమాణం చేస్తున్నా... పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలన్నది నా ఆశయం. అదే ఎన్టీఆర్ గారి సందేశం. మీ ఆశీస్సులతో అది సాధిస్తా. హైదరాబాద్ కు ఒక అవుటర్ రింగ్ రోడ్డు, ఒక నాలెడ్జ్ ఎకానమీ, ఒక ఐటీ... ఇవన్నీ తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ. ఇవాళ కనీసం ఒక చిన్న పాచి పని కోసం, మట్టి పని కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏంటి ఈ ఖర్మ? ఎవరు కారణం?
అదే ఈ ఐదేళ్లు నేను సీఎంగా ఉండుంటే హైదరాబాద్ కు దీటుగా దేశంలోనే నెంబర్ వన్ రాజధానిగా అమరావతి ఏర్పడేది. అమరావతి అభివృద్ధి చెంది ఉంటే 10 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి ఉండేది. ప్రభుత్వం అంటే ప్రజలు... ఆ ఆస్తి ప్రజలకే చెందేది. లక్షల కోట్ల ఆదాయ వనరులు మనకు సమకూరేవి. ఆ డబ్బుతో పెన్షన్లు ఇచ్చేవాళ్లం, మనకు ఏం కావాలో వాటికి ఆ నిధులు ఉపయోగించుకుని, మన బిడ్డల భవిష్యత్తు తీర్చిదిద్దుకునేవాళ్లం. అమరావతి రాజధానిగా ఉండుంటే కృష్ణా జిల్లాలో భూములకు విలువ వచ్చేది. ఈ ముఖ్యమంత్రి దుర్మార్గుడు వచ్చి తీరని ద్రోహం చేశాడు.
ప్రతిసారి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటాడు... మేం తీసుకువచ్చిన అనేక పథకాలు రద్దు చేశాడు. ఎంత అహంకారి అంటే... ఎస్సీలకు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుపెడితే, అంబేద్కర్ పేరు తీసేసి జగన్ తన పేరు పెట్టుకున్నాడు. జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ కంటే గొప్పవాడా? ఒక్క ఎస్సీ విద్యార్థికైనా విదేశీ విద్య పథకం అందించాడా? జగన్ ఒక దళిత ద్రోహి. మళ్లీ దళితులను ఆదుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందే.
జగన్ కు డబ్బులు కావాలి... నాకు మంచి నేతలు కావాలి. ఈ జిల్లాలో దేవినేని ఉమ వంటి మంచి నేతలు ఉన్నారు. టికెట్ రాకపోయినా పార్టీ విజయం కోసం కృషి చేస్తున్నారు. ఎప్పుడూ టీడీపీనే నమ్ముకునే ఉన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి ఏ విధంగానైనా న్యాయం చేస్తాం. వైసీపీలో అరాచకాలు చూసి ఆ పార్టీలోని నేతలు టీడీపీలోకి వస్తున్నారు" అని చంద్రబాబు వివరించారు.

చంద్రబాబుకు ఓటేస్తే నేను తెచ్చిన పథకాలన్నీ ఆపేస్తాడు

- ప్రకాశం జిల్లా కొనకనమిట్లలో మేమంతా సిద్ధం సభ హాజరైన సీఎం జగన్
- చంద్రబాబు ఆలోచనలు ఎప్పటికీ పాతాళంలోనే ఉంటాయని విమర్శలు

కృష్ణా, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : ఏపీ సీఎం జగన్ ఈ సాయత్రం ప్రకాశం జిల్లా కొనకనమిట్లలో మేమంతా సిద్ధం సభకు హాజర య్యారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో విపక్షనేత చంద్రబాబు పై తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోతుంది. మీ బిడ్డ తెచ్చిన పథకాలన్నీ చంద్రబాబు ఆపేస్తాడు అని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆలోచనలు ఎప్పటికీ పాతాళం లోనే ఉంటాయని. వెన్నుపోట్లు, కుట్రలు, మోసాలు, అబద్ధాలే చంద్రబాబు మార్కు రాజకీయం అని సీఎం జగన్ విమర్శించారు. ఇంటింటికీ అందుకున్న సంక్షేమాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని, ఇప్పుడు పెన్షన్లు అందకుండా చేయడమే అందుకు నిదర్శనమని అన్నారు. నిమ్మగడ్డ రమేశ్ తో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి అవ్వాతాతల పెన్షన్లను అడ్డుకున్నది చంద్రబాబే అని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి వ్యక్తిని శాడిస్టు అనక ఇంకేం అనాలి? వైసీపీ ప్రభుత్వంలో తన కుటుంబానికి మేలు జరిగిందని చెప్పిన గీతాంజలి ని వేధించి చంపారు. మండిపోతున్న ఎండల్లో అవ్వాతాతలను పెన్షన్ కోసం నిలబెట్టి వాళ్ల ప్రాణాలు బలిదీసుకుంటున్నాడు. పేదలను బలిదీసుకుంటున్న చంద్రబాబు శాడిస్ట్ కాక ఇంకేంటి? చంద్రబాబు అంటే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా? 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకుంటాడు... ఏంచేశాడో ప్రజలకు తెలుసు. ఈ ఐదేళ్లలో మీ బిడ్డ పాలన ఎలా ఉందో మీరు చూశారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్లతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌లు, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడులు, ఆసుపత్రులకు కొత్త రూపు, పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం చదువు, ఆరోగ్య శ్రీ పరిధి రూ.25 లక్షలకు పెంపు, అవ్వాతాతలకు రూ.3 వేల పెన్షన్, అక్కచెల్లెమ్మలకు రూ.2.70 లక్షల కోట్ల నగదు బదిలీ... ఇవన్నీ మీ బిడ్డ పాలనలో జరిగినవే. ప్రజలకు మేలు చేయడం కోసం మనకు అధికారం కావాలనుకు న్నాం. చంద్రబాబు దోచుకోవడం కోసం అధికారం కావాలంటు న్నాడు. 2014లోనూ ఈ ముగ్గురు కూలిసి కూటమిగా వచ్చారు. ఆనాడు అనేక హామీలతో ఇంటింటికీ తిరిగారు. ఆ హామీలు ఏమయ్యాయని అడుగుతున్నా. పొదుపు సంఘాల రుణమాఫీ అన్నారు, నిరుద్యోగులకు రూ.2 వేల భృతి అన్నారు... నెరవేర్చారా అని అడుగుతున్నా. చంద్రబాబు చరిత్ర గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు పేదల భవిష్యత్ ను కాలరాసేందుకు మూడు పార్టీల కూటమి అంటూ వస్తున్నారు. ఇవి జగన్ కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జెండాలు జతకట్టి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో సమావేశమయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులకు బాధ్యతల కేటయింపు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కేసిఆర్, హరీష్ రావులవి శుద్ధ అబద్ధాలు

- పంటల నష్టంపై పదింతలు సంఖ్య పెంచి అబద్ధాలు చెప్పడం శ్రేయస్కరం కాదు
- ప్రణాళికతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తును అందిస్తాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : భారత రాష్ట్ర సమితి అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి హరీష్ రావు పంటల నష్టంపై శుద్ధ అబద్ధాలు మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. వర్షాకాలంలో మహారాష్ట్ర, కర్ణాటక సహా తెలంగాణలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవకపోవడం వల్ల నదుల్లో నీళ్లు పారడం లేదని, బావులు, బోర్లు రీఛార్జ్ కాలేకపోయాయని, దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల ఎకరాలు వరకు పంటలు ఎండిపోతే బి ఆర్ ఎస్ నాయకులు కేసీఆర్, హరీష్ రావును దాన్ని పదింతలు సంఖ్య పెంచి 20 లక్షల ఎకరాలు ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పడం శుద్ధ అబద్ధమని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పొలాలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్న భరోసా రైతుల్లో ఉందని అన్నారు. కానీ రాజకీయ నిరుద్యోగులైన కేసీఆర్, హరీష్ రావులు అనవసరంగా నానా హైరానా పడుతున్నారని, ఇది ఎందుకో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్, హరీష్ రావు వర్షాభావ పరిస్థితులను ఎందుకు అర్థం చేసుకోవడం లేదని చిన్నారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా కార్యాచరణలను రూపొందించి రాష్ట్రానికి మంచి భవిష్యత్తును ఇస్తామని చిన్నారెడ్డి వెల్లడించారు. అందుకోసం గ్రామస్థాయిలో విద్యా వైద్యం విద్యుత్ సరఫరా పాల ఉత్పత్తులు వ్యవసాయం నీటి సరఫరా ఫ్లోరీకర్ కల్చర్ స్కిల్ డెవలప్మెంట్ వంటి పలు అంశాలపై సమగ్ర మధ్యాహ్నం అధ్యయనం చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి ప్రకటించారు. ఈ అధ్యయనాన్ని విశ్లేషించి ఆ తర్వాత మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో వీటిని అమలు చేసేందుకు కృషి చేస్తామని చిన్నారెడ్డి తెలిపారు. కృపాకర్ రెడ్డి వంటి సమర్థవంతమైన నాయకత్వం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యోగులు మనస్ఫూర్తిగా విధులు నిర్వహిస్తున్నారని తద్వారా వారి సేవలు ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడుతుందని చిన్నా రెడ్డి అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, మాజీ ఐఏఎస్ అధికారి చిత్తరంజన్ బిశ్వాస్, వ్యవసాయ శాఖ ఉద్యోగులు అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు వైద్యనాథ్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధంగా పాలించే వారినే పార్లమెంటుకు ఎన్నుకోండి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : రాజ్యాంగబద్ధంగా పాలించే వారినే పార్లమెంట్‌కు ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రజలను కోరారు. 10 సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన వారు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ పాలన కొనసాగించారని, ఈ పాలనతో దేశ ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించారని గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వంతో మెలిగే భారత ప్రజలను చీల్చివేస్తున్నారని, దేశ ప్రధానిగా ఉన్న వ్యక్తియే అత్యధిక అబద్ధాలకోరుగా మారిపోయారని తెలిపారు. దేశ ప్రధానులుగా భారత రత్న జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు చూశామని, నేటి ప్రధానిలాగా దేశ ప్రజల మధ్య అగాధాలు, వైశమ్యాలను సృష్టించిన వారెవరు లేరని తెలిపారు. మరొక మారు తనే ప్రధానిగా ఉండుటకు లోక్ సభలో 400 సీట్లు కావాలంటున్నారని, ఈ సంఖ్య వెనుక ఉన్న రహస్యం, రాజ్యాంగాన్ని మార్చడానికి చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రధాని నాయకత్వంలో గత 10 సంవత్సరాలుగా దేశంలో ప్రభుత్వం కొనసాగుతుందని, 2014 ఏప్రిల్, మే నెలలో జరిగిన ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టించి, భర్తీ చేస్తామని తెలిపారని, విదేశీ బ్యాంకులలో ఉన్న నల్ల డబ్బు తెచ్చి ప్రతి పౌరుని అకౌంటులో 15 లక్షల చొప్పున వేస్తామన్నారని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన యున్నకుటుంబాల ఆదాయాలు పెంచుతామన్నారని, 'బేటీ బచావో – బేటీ పడావో' 'సబ్కా సాత్–సబ్కా వికాస్ "అన్నారని, కానీ, నూతన విద్యా విధానము 2020 ద్వారా ప్రభుత్వ విద్యారంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రైవేటు విద్యా సంస్థలను పెంచి పోషిస్తున్నారని దుయ్యబట్టారు. ఆధిపత్య ధోరణి పెరిగిపోయిం దన్నారు. మోడీ గ్యారంటీలు ఏవి కూడా అమలు చేయటం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కూడా 'మోడీ గ్యారంటీ' అనే నినాదాన్ని మోగిస్తున్నారని, ఏ గ్యారంటీని అమలు చేసే పరిస్థితి లేదని తెలిపారు. ఈ పది సంవత్సరాలలో పై స్థాయిలో ఉన్న 10% ప్రజల ఆదాయాలు మాత్రమే పెరుగుతున్నాయని, 90% ప్రజల ఆదాయాలు తగ్గిపోతున్నాయని, మోడి ప్రభుత్వం పైవర్గంలోని 10 శాతం ప్రజల కొరకు పని చేసినట్లు స్పష్టమైందని, రాజ్యాంగాన్ని రక్షించే వారిని, రాజ్యాంగ లక్ష్యాలను కాపాడే రాజకీయ పార్టీ అభ్యర్థులను ఎంపిలుగా ఎన్నుకోవాలని ఓటర్లకు కోరారు.

బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఆర్ జైలుకెల్లడం ఖాయం
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మేడ్చల్‌లో బీఆర్ఎస్ ఖాళీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అని, ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ కార్పోరేషన్లు, మండలాల నుండి భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయె నావలాంటిదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఆర్ జైలు కేల్లడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, సీఎం హమీ ఇచ్చారు. మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 12 మంది కార్పోరేటర్లు, ఫీర్జాదిగూడ నగర బీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి ఐదుగురు కార్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, భూక్య సుమన్, సీసా వెంకటేష్ గౌడ్, మోదుగు శేఖర్ రెడ్డి, చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరి రాములు గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నుండి ముగ్గురు కౌన్సిలర్లు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కీసర ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ కాంగ్రెస్‌లో చేరారు. గులాబీ పార్టీలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్నమొన్నటి వరకు కారు పార్టీలో చురుకుగా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి బై బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో గులాబీ నేత మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన కార్పొరేట్ రాజకీయాలకు చెక్ పెట్టె దిశగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వేసిన రాజకీయ మార్పు పాచికలకు నియోజకవర్గములోని మండలాల వారిగా ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు కీసర మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ తన అనుచర బృందంతో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. కాంగ్రెస్ పార్టీలో కీసర ఎంపీపీ చేరికలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాత్ర కీలకమైనదని చెపుకోవచ్చు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఈ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే కరువు.. కరెంట్ కోతలు..!

- కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చారు.. ఎంపీగాను ఆశీర్వదించండి
- 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు మేలు చేస్తా
- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డి

సిద్దిపేట,ఏప్రిల్ 7 (జనంసాక్షి) : 9 ఏళ్లుగా పోని కరెంట్ , నేడు కాంగ్రేస్ రాగానే ఎందుకు పోతుందని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ప్రశ్నిం చారు. ఆదివారం నంగునూర్ మండలంలోని సిద్దన్నపేటలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ రావడంతో నే కరెంట్ పోతుందని, కరువు వొచ్చిందని, కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే తను రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు. నేను గతంలో ఎడ్లు ఇస్తానని, బండ్లు ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తామని, పించిన్ ఇస్తామని మోసం చేసి ఎమ్మెల్యే గా ఎన్నికై..మోసం చేయలేదన్నారు.. అలాగే మొన్న ఎన్నికల్లో చిత్తుగా ఒడిపోలేదని రఘునందన్ రావును ఉద్దేశించి మాట్లాడారు. 'నేను కలెక్టర్ గా ఉన్నప్పుడు బాబు అనే యువకుడు నా బంగ్లాలో పనిచేసేవాడు..5 ఏళ్ళు నాతో ఉంటూ ప్రేమగా మెదిలేవాడు.. నేను కలెక్టర్‌గా రాజీనామా చేసిన తర్వాత గత ఏడాది మార్చి 2న బాబు కు రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు బాబు ఆరోగ్యం కోసం రూ.58 లక్షలు ఖర్చు చేశామని.. బాబు బాగు అయిన తర్వాత వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకున్నా' నని గుర్తు చేశారు. తనకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు.నేను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏళ్ళు నా పేరు నిలిచి ఉండాలన్నదే నా ధ్యేయం అన్నారు. మాది రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కుటుంబమని, 30 మంది ఒక్క చోటనే ఉంటామని, ఒక్క దగ్గరే తింటామని తెలిపారు. ఎంపీ గానే కాకుండా..నా ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో 100 కోట్ల తో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు.

సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : హైదరాబాద్ హుస్సేనీ ఆలం పీఎస్ పరిధి లోని పికెటింగ్ పాయింట్ వద్ద దారుణం జరిగింది. టీఎస్ఎస్ఎస్పీ కానిస్టేబుల్ పాలేశ్వర్ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం షిఫ్ట్ మారే సమయంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న పోలీసు ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నం

పెంచికల్ పేట్, ఏప్రిల్ 07(జనం సాక్షి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని ప్రభుత్వ భూమి తమదే అని కొంతమంది వ్యక్తులు కంచే వేసి కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని ఎల్కపల్లి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం సంబంధిత భూమి చుట్టూ కంచె వేయగా పంచాయతీ కార్యదర్శి గా కబ్జాను అడ్డుకునే ప్రయత్నంలో తన విధులకు ఆటంకం కలిగించారని అన్నారు ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ కు అదేవిధంగా ఎంపీవో, ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్టు కార్యదర్శి తెలిపారు.

జీవన శైలే ఆరోగ్యానికి కీలకం

- ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ గురు బండ్ల సుధాకర్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : మానవుని జీవిత లక్ష్య సాధనలో ఆనందకర జీవన శైలియే ఆరోగ్యానికి కీలకమని యోగ ధ్యానం 'రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ ఆరోగ్య సాధనాలని ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ యోగా గురు బండ్ల సుధాకర్ గౌడ్ అన్నారు. అత్తాపూర్ లక్ష్మీనగర్‌లోని జీహెచ్ఎంసీ పార్క్‌లో అత్తాపూర్ ఏబీసీ లాఫింగ్ క్లబ్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'సంపూర్ణ ఆరోగ్యం– స్వచ్ఛంద సంస్థల పాత్ర' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. దీనికి బండ్ల సుధాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మనిషి ఇంటికే పరిమితం కాకుండా పార్కుల్లో' మైదానాల్లోకి వెళ్లి నడక 'నవ్వు ' యోగా 'ధ్యానం నిత్య కార్యచరణతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడంలో సారథులుగా ఎదుగాలని పిలుపునిచ్చారు. ఏబీసీ లాఫింగ్ క్లబ్ కన్వీనర్, రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టీఎస్ఈఆర్ఎల్ ఎస్వీఎస్ సుధాకర్‌రావు మాట్లాడుతూ మానవులు ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయని, మానవుడు ప్రకృతికి దగ్గరగా జీవిస్తూ పబ్లిక్ పార్కుల్లో ఉదయం నడక, వ్యాయామం, యోగ సమాజం కార్యాచరణ కావాలన్నారు. కో కన్వీనర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంస్థల్లో జీవన శైలి' ఆరోగ్య సంరక్షణ 'ఆరోగ్య సూత్రాల మీధ పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలి.పిల్లలకు వృద్ధులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ ఆరోగ్య అక్షరాస్యత' ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన ఆరోగ్య సంరక్షణ పరివ్యాప్తికి కుటుంబమే కేంద్రం కావాలన్నారు. చికిత్స కన్న నివారణే మేలు అనేది నినాదం కాకుండ విధానం కావాలన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ యువత సెల్ ఫోన్ కు అడిక్ట్ కాకుండ ఆరోగ్య సంరక్షణకై ఎక్సర్సైజ్ ' జిమ్మ రన్నింగ్ మౌంటేనీరింగ్ లాంటి సాహస క్రీడల్లో పాల్గొని పోటీ తత్వాన్ని పెంచుకొని మనోధైర్యంతో విజయాలు సాధించి ఉజ్జ్వల భవిష్యత్ తో ఉత్తమ పౌరులుగా ఎదుగాలని అన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తేవాలని 'వైద్య ఆరోగ్య రంగానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, పట్టణాలలో' నగరాలలో జి'హెచ్'ఎం'సి పార్కుల్లో యోగ 'ధ్యానం ' నడకకు ప్రత్యేక ట్రాక్స్ 'పబ్లిక్ జిమ్మ సౌకర్యాలు కల్పించాలని తీర్మానిస్తూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం క్లబ్ యోగా సెంటర్ సభ్యులు జి.గోపాల్‌రెడ్డి, ఎ నర్సింహారావు, నరసింహ, బి.శ్రీనివాస్ ' శ్రీనివాస్ ' విజయ్ కుమార్' నాగేందర్ బాబు 'ఎస్ వి' యన్' రంగారావు ' చిన్న ' చంద్రారెడ్డి ' బోజిరెడ్డి 'పాండు' రాము 'రామ్ మోహన్ రావు' రాజమన్నార్ ' వసుమతి సాయి సీతా"అనురాధ ' విజయ శ్రీ ' రేఖ సునిత అరుణ ప్రేమలత 'అమృత మౌక్తిక 'సమంత 'సోని తదితరులు పాల్గొన్నారు.

ఎరిక్ సోల్హైమ్‌కు మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : అడవులు, వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తెలంగాణ అటవీశాఖ చేపడుతున్న చర్యలను గుర్తించి, ప్రశంసించినందుకుగాను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రముఖ పర్యావరణవేత్త ఎరిక్ సోల్హైమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అటవీ శాఖ మరింత ఉత్తేజంతో పనిచేసేందుకు వారి మాటలు స్ఫూర్తినిస్తాయని మంత్రి అన్నారు. అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణకు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న చర్యలను ప్రశంసిస్తూ ఎరిక్ సోల్హైమ్ ఆదివారం ఎక్స్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశారు. అటవీ సిబ్బందికి అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవటం, మంటలను ఆర్పడం అత్యంత కష్టతరమైనదే కాకుండా సవాలుతో కూడుకున్నదని ఆయన అన్నారు. అడవుల్లో విస్తరిస్తున్న మంటలను ఆర్పుతున్న సిబ్బందిని హరిత సైనికులు (గ్రీన్ సోల్జర్స్) గా ఎరిక్ సోల్హైమ్ అభివర్ణించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు వ్యాపించకుండా వీరు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నందునే అడవులు, వన్యప్రాణులకు రక్షణ లభిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఎరిక్ అభినందనలు తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105